



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







## పోలవరానికి మరో ముందడుగు

- రూ.840.41 కోట్లతో 45.09 కి.మీ. ఎన్‌హెచ్ అభివృద్ధి
- కేంద్ర ఆమోదిత ప్రాజెక్టుపై చంద్రబాబు ధన్యవాదాలు

5




## ఏపీలో సుజ్లాన్ కొత్త అధ్యాయం

- రూ.10.5వేల కోట్ల పెట్టుబడులు.. 1325ఎండబ్ల్యు పవన్ విద్యుత్ ప్రాజెక్టులు
- అనంత ప్రగతిపై సీఎం చంద్రబాబు హర్షం

## అఖండ గోదారిని ఆరాధించేలా

# పుష్కరాలు

- భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు, పవిత్రతకు పెద్దపీట
- 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేస్తారని అంచనా
- భక్తులకు సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు
- 181 కొత్త ఘాట్ల నిర్మాణంతో సహా 440 ఘాట్ల అభివృద్ధి
- మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 పనులు
- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

2

*ప్రకృతి ఆరాధన- ఆధ్యాత్మిక చింతన మమేకం చేస్తూ గోదావరి పుష్కరాలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఎక్కడా పవిత్రత దెబ్బతినకుండా, భక్తులకు సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజులపాటు పుష్కరాలు అత్యంత వైభవంగా జరపాలని, ఆ మహత్కార్యంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.*



పుష్కరాల పనులపై అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు



5

ఏపీ లోకాయుక్తగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు.



రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న సెక్రటేరీయేట్, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఇంటీరియర్ డిజైన్లను సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ప్రముఖ ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ ప్రతినిధుల బృందం ఇంటీరియర్ డిజైన్లను ప్రజెంట్ చేసింది. దీనిపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. సమీక్షలో మంత్రి నారాయణ, పట్టణాభివృద్ధి శాఖ, సీఆర్డీఏల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## 'స్థానిక' ఎన్నికల్లో విజయమే లక్ష్యం

10

# పవన విద్యుత్‌లో టాప్ గేర్

## సుజ్లాన్ రాకతో ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ పెరిగింది

- పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్‌కు ప్రపంచఖ్యాతి
- 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యం
- ఏపీ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీలో 22 క్లస్టర్ల అభివృద్ధి
- ఏపీ-సుజ్లాన్ భాగస్వామ్యంతో 12వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- అనంత అంటే కియా, ఫైటర్ జెట్లు, సుజ్లాన్
- సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన

7




## లైఫ్‌లాంగ్ గుర్తుపెట్టుకుంటా

8

*బళ్లారి తెలుగు ప్రజలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతా వాగ్దానం. బళ్లారి మండలం కుడితినిలో మంత్రి లోకేష్‌కు స్థానిక తెలుగు ప్రజానీకం, యువత, టీడీపీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కారించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. తెలుగు ప్రజల అభిమానానికి మురిసిపోయిన లోకేష్.. భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు.*



## వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు





### 30ఏళ్ల క్రితం నేను తీసుకున్న సంకల్పం నెరవేరింది: చంద్రబాబు

2

- చంద్రబాబు 30 ఏళ్ల పంతం... మార్కాపురం కరవు అంతం
- అవాంతరాలు... అడ్డంకులు.. సవాళ్లు... సమస్యలు దాటుకుని కృష్ణమ్మ పరుగులు
- చరిత్రలో నిలిచిపోనున్న చంద్రబాబు భగీరథ ప్రయత్నం
- వెలిగొండ సాకారంతో ఇక కరవుపై గెలుపు
- కరవును చూసిన తరాలకు... కృష్ణమ్మను చూపుతున్న సీబీఎన్
- 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు... 23 లక్షల మందికి తాగునీరు
- 2026 ఆగస్టు 31వ తేదీన ఫేజ్-1 ప్రారంభంతో కొత్త చరిత్రకు శ్రీకారం

3

చైతన్యరథం

# అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

- భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు, పవిత్రతకు పెద్దపీట
- 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేస్తారని అంచనా
- 181 కొత్త ఘాట్ల నిర్మాణంతో సహా 440 ఘాట్ల అభివృద్ధి
- మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 పనులు
- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): ప్రకృతి ఆరాధన-ఆధ్యాత్మిక చింతన మమేకం చేస్తూ గోదావరి పుష్కరాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడా పవిత్రత దెబ్బతినకుండా, భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ 26నుంచి జూలై 7 వరకు 12 రోజులపాటు పుష్కరాలు అత్యంత వైభవంగా జరపాలని చెప్పారు. పుష్కరాలు కేవలం ప్రభుత్వం నిర్వహించడమే కాదని, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. పుష్కరాల్లో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనులకు సంబంధించి పురోగతిపై సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్షించారు. పుష్కరాలకు ఇంకా 10 నెలల సమయమే ఉన్నందున త్వరితగతిన అన్ని పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇప్పటికే రూ.899 కోట్లు ఆర్థిక శాఖ కేటాయింపులు జరిగాయని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో పట్టణాభివృద్ధి, ఆర్ అండ్ బీ, జల వనరులు, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి అత్యధిక పనులు ఉన్నాయి. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 1,869, పశ్చిమ గోదావరి జిల్లాలో 625, కోనసీమ జిల్లాలో 1,501, ఏలూరు జిల్లాలో 426, కాకినాడ జిల్లాలో 321, పోలవరం జిల్లాలో 190 పనులు చేపడుతున్నారు. అయితే ఈ పనుల పూర్తికి అవసరమైన నిధుల సమీకరణపై అధికారులు దృష్టి పెట్టాలని, కేంద్ర సాయం కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

## 2027 పుష్కరాలకు భారీగా భక్తులు

2015 మహా పుష్కరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.86 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేయగా. 2027లో 8 నుంచి 10 కోట్ల మంది గోదావరి పుష్కరాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నట్టు అధికారులు వివరించారు. రోజుకు సుమారు కోటి మంది పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉందన్నారు. రద్దీని తట్టుకునేలా మొత్తం 440 ఘాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. వీటిలో ప్రస్తుతం ఉన్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 181 కొత్త ఘాట్లను నిర్మిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 82 ఘాట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 40 ఘాట్లు, కోనసీమ జిల్లాలో 175 ఘాట్లు, ఏలూరు జిల్లాలో 44 ఘాట్లు, కాకినాడ జిల్లాలో 88 ఘాట్లు, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.

## టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి

గోదావరి పరివాహక ప్రాంతంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయని... పిఠాపురంలో శక్తి పీఠం సహా పంచారామాల్లో 4 క్షేత్రాలు, ఇంకా ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది వంటి ప్రధాన ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించేందుకు వీలుగా హోం స్టేలను ప్రోత్సహించాలని సూచించారు. కొత్తగా హోటళ్ల నిర్మాణం చేపట్టేవారికి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలన్నారు. సమీక్షలో ఇంకా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాజమహేంద్రవరంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలి. దేశ విదేశాల్లో ప్రముఖులు అందరికీ గోదావరి పుష్కరాలకు ఆహ్వానం అందించాలి. రాష్ట్ర విశిష్టత తెలిసేలా, ప్రతిష్ట పెరిగేలా చేసేందుకు ఇదొక అవకాశంగా భావించాలి. కూచిపూడి ఈవెంట్ వంటివి భారీ తరహాలో నిర్వహించేలా దేవా దాయ-పర్యాటక శాఖలు ప్రణాళికలు రూపొందించాలి. పుష్కర ఘాట్లను కలిపే రహదారుల నిర్మాణం సహా, పుష్కరాలు జరిగే 6 జిల్లాల్లో ఏ రోడ్లపైనా గుంతలు కనిపించకూడదు. పోలవరం ప్రాజెక్టును సందర్శించేలా రహదారుల నిర్మాణం జరగాల్సి ఉంది. బ్రిడ్జిల సామర్థ్యాన్ని పరిశీలించి, దానికి అనుగుణంగా మరమ్మతులు చేయాలి. గోదావరిలో చుక్క కూడా మురుగు నీరు కలవకుండా చూడాలి. అధికారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలి. హేవ్‌లాక్ బ్రిడ్జి, సమీపంలో దీవుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.' అని నిర్దేశించారు.

## రద్దీ నిర్వహణకు ఏఐ వినియోగం

ఈసారి పుష్కరాల్లో భద్రత, రద్దీ నిర్వహణకు ఏఐ ఆధారిత క్రౌడ్ అనలిటిక్స్, సీసీటీవీ ఎంట్రీ-ఎగ్జిట్ మానిటరింగ్, డ్రోన్ సర్వైలెన్స్, క్యూఆర్ ఆధారిత వాహన గుర్తింపు, డీసెంట్రలైజ్డ్ డిప్లాయ్‌మెంట్ సిస్టమ్ వంటి సాంకేతికత వినియోగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. వైద్యసేవల పరంగానూ ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అంబులెన్స్‌లు, ఫస్ట్ ఎయిడ్, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. 30 ఫీల్డ్ ఆస్పత్రులను తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసి, వాటికి అనుబంధంగా ల్యాబ్‌లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## మోడల్ పుష్కర పంచాయతీగా ముని కూడలి

గోదావరి నదీ పరివాహక జిల్లాల్లోని 260 గ్రామ పంచాయతీలలో 50 గ్రామ పంచాయతీలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేయ తలపెట్టారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని ముని కూడలిని పైలట్ మోడల్ పుష్కర పంచాయతీగా ఎంపిక చేశారు. కొవ్వూరు-పోలవరం మీదుగా పట్టిసీమ రోడ్డు, సీతానగరం నుంచి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వరకు దీ రోడ్డు, అలాగే అవెన్యూ ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్... సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ నుంచి కొవ్వూరు వరకు రోడ్లు అభివృద్ధి చేయనున్నారు. రాజమహేంద్రవరం-పోలవరం మధ్య జాతీయ రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పుష్కరాలు కాలుష్య రహితంగా చేసేందుకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులు వినియోగించనున్నారు. అలాగే 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. నదిలో భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. 2,697 రెస్క్యూ బోట్లు సిద్ధం చేయడంతో పాటు, 8,955 శిక్షణ పొందిన ఈతగాళ్లను పుష్కరాల సమయంలో నియమించనున్నారు.

## అఖండ గోదావరికి పుష్కర ఏర్పాట్లు

గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రపంచస్థాయి మౌలిక వసతులు, రవాణా, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, భద్రత, వసతి, సాంకేతిక పరిజ్ఞానంతో సమగ్ర ఏర్పాట్లను అద్భుతంగా చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు అనేక ఉప నదులు, వాగులు, ఏరులు కలుస్తున్నందున 'అఖండ గోదావరి' పేరుతో పుష్కరాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి, వై సత్యకుమార్‌యాదవ్, గోదావరి పుష్కరాల ప్రత్యేకాధికారి, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

## 30ఏళ్ల క్రితం నేను తీసుకున్న

# సంకల్పం నెరవేరింది

### ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, సవాళ్లు, సమస్యలను అధిగమించి భగీరథ ప్రయత్నంతో, గొప్ప సంకల్పంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరువు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "తీవ్ర కరువు ప్రాంతంగా, అత్యంత వెనుకబాటుతనంతో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలు మార్చేందుకు 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నేడు సాకారమైంది.

ఉమ్మడి రాష్ట్రంలో నాడు ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాను. మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టును నా చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాను. 10.7 టీఎంసీ నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయబోతున్నాం. ఈ చారిత్రక ఘట్టానికి ఈనెల 31వ తేదీ మార్కాపురం జిల్లా వేదిక కాబోతోంది. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు... ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరును. అలాగే లక్షలాది మందికి తాగునీటిని అందించి, తరతరాలుగా కరువుతో పోరాడిన ప్రజలకు ఉపశమనం కల్పించడమే మా లక్ష్యం. దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ... వెలుగుల దండ అవుతుంది. వెలిగొండ జల విజయంతో కరువు ప్రాంతంలో కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్నాం. నెర్రెలు బారిన నేలను కృష్ణా జలాలతో తడపబోతున్నాం. 31వ తేదీ నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు... ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడుగుతాయి. ఈ జలంతోనే జీవం-జీవితం... సాగు-బాగు.





పశ్చిమ ప్రకాశం ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి ఆ ఆకాంక్షను నెరవేర్చాం. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా చేసేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తున్నాం. నేషనల్ హైవేలు, పోర్టులతో ఈ ప్రాంతానికి లాజిస్టిక్స్ లోటు లేకుండా చేస్తున్నాం. బెంగుళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తున్నాం. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చి పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం. ప్రజల జీవితాలు మార్చాలి, వెనుకబాటును దూరం చేయాలనే గట్టి పట్టుదలతో శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవుని చెంతకు కృష్ణమ్మను తీసుకువస్తున్నాం. ప్రతి రైతు పొలానికి నీరు... ప్రతి యువకుడికి ఉపాధి... ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం. ప్రతి పౌరుడూ అనే నేను స్ఫూర్తితో పనిచేసి వ్యక్తిగత విజయాలు సాధిస్తూ జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు

- కరవు నేలకు జలప్రదాత చంద్రబాబు
- వెలిగొండ వెలుగులు... కరవు నేలకు కృష్ణమ్మ జలాలు
- దశాబ్దాల కల... చంద్రన్న నిజం చేసిన వేళ
- చంద్రబాబు 30 ఏళ్ల పంతం... మార్కాపురం కరవు అంతం
- అవాంతరాలు... అడ్డంకులు.. సవాళ్లు... సమస్యలు దాటుకుని కృష్ణమ్మ పరుగులు
- చరిత్రలో నిలిచిపోనున్న చంద్రబాబు భగీరథ ప్రయత్నం
- వెలిగొండ సాకారంతో ఇక కరవుపై గెలుపు
- కరువును చూసిన తరాలకు... కృష్ణమ్మను చూపుతున్న సీబీఎన్
- 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు... 23 లక్షల మందికి తాగునీరు
- శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవుని చెంతకు కృష్ణమ్మ
- 2026 ఆగస్టు 31వ తేదీన ఫేజ్-1 ప్రారంభంతో కొత్త చరిత్రకు శ్రీకారం






### తరతరాల వ్యథకు ముగింపు - ఇక వెలిగొండ వెలుగులు ఆరంభం

ఒక బిందెడు నీళ్ల కోసం ఎదురు చూడడం... ఫ్లోరైడ్ సమస్యలతో అనారోగ్యానికి దరిచేరడం... పంట పండుతుందనే ఆశతో విత్తనం వేయడం... పంట పండకపోతే వలస పోవడం... ఇవన్నీ మార్కాపురం జిల్లా ప్రజల కథలు కావు... వాళ్లు అనుభవించిన బాధ.. పడ్డ వ్యథ.

ఎండాకాలాన్ని తలుచుకుంటేనే ఈ నేల ప్రజల గొంతు తడారేది. నీరు లేని నేలలో రైతు భవిష్యత్తు వాడిపోయేది. వర్షం పడితే పంట... పడకపోతే అప్పు. బోరు పనిచేస్తే సాగు... అడుగంటితే వలస. ఇలా తరతరాలుగా కరువుతో పోరాడిన నేలకు వెలిగొండ అనేది ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదు... బతుకు మీద భరోసా.

సీఎం చంద్రబాబు తన భగీరథ ప్రయత్నంతో కరువుతో పోరాడిన నేలకు కృష్ణమ్మను చేర్చారు. ఒకప్పుడు రాయలసీమ ప్రాంతం కంటే తీవ్ర కరువు కష్టాలకు చిరునామాగా నిలిచిన మార్కాపురం ప్రాంతానికి ఇప్పుడు వెలిగొండ జలాలు కొత్త ఆశను తీసుకొస్తున్నాయి.

వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం అంటే అదో కార్యక్రమం కాదు... నీటి కోసం ఎదురుచూసిన తరాల నిరీక్షణకు సమాధానం. బిందెడు నీటి కోసం తిరిగిన తల్లుల కష్టాలకు ఉపశమనం. నీటి కోసం ఎండిన డొక్కలతో ఎదురు చూసే రైతుల్లో కలిగిన నమ్మకం. వలసలు బాధలు తప్పుతున్నాయనే ఊరట. కరువు నేలపై కృష్ణమ్మ అడుగుపెడితే రైతు ఇంటికి ఆదాయం. గ్రామానికి జీవం. యువతకు ఉపాధి. కుటుంబానికి భరోసా.

ఇప్పటివరకు వర్షం కోసం ఆకాశం వైపు చూసిన కళ్లు... ఇక నీటి కోసం కాలువ వైపు చూడనున్నాయి.. బోరుబావి పని చేస్తుందో లేదోనని ఆందోళన చెందిన రైతు... ఇక ఏ పంట వేయాలా అని ఆలోచించనున్నాడు. ఏ ఊరు వలస వెళ్లాలా అని నగరాల వైపు చూసిన కుటుంబాలు... సొంత ఊరిలోనే ఉపాధి వెతుక్కోనున్నాయి. ఒకప్పుడు పొట్ట చేత పట్టుకున్న కుటుంబాలు... ఇక పంట చేత పట్టుకోనున్నాయి. ఇక ఈ నేల నుంచి వలసలు ఆగనున్నాయి... పంటలు, ఉత్పత్తులు, మార్కెట్లకు వెళ్లనున్నాయి.

ఇది ప్రాజెక్టు కాదు.. ఒక ప్రాంతం పునర్జన్మ. ఏళ్ల తరబడి కరువును చూసిన మార్కాపురం నేలకు వెలిగొండ ఒక కొత్త అధ్యాయం. నీళ్లు ఎక్కడ? అనే ప్రశ్న కాదు... ఏ పంట వేయాలి? అనే ప్రశ్న ఉండాలి. పని కోసం ఎక్కడికి వెళ్లాలి? అనే మాట కాదు... మన ఊరిలోనే ఏ పని చేసుకోవాలి? అనే మాట వినిపించాలి. వాన కోసం ఎదురుచూపు మాత్రమే కాదు... పంటపై భరోసా ఉండాలి.


నీటి కోసం ఎదురుచూసిన ఈ నేల... ఇకపై నీటితో తన బతుకును తానే మార్చుకున్న ప్రాంతంగా గుర్తింపు పొందాలి... విజయాల మోత మోగాలి. వెలిగొండ ఒక సాగునీటి మాత్రమే ప్రాజెక్టు కాదు... ఈ నేలకు కొత్త శ్వాస.



### వెలిగొండ ప్రాజెక్టు వివరాలు - ప్రాజెక్టు నిర్మాణంలో టీడీపీ-కూటమిది కీలక పాత్ర

- వెలిగొండ ప్రాజెక్టుకు శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్ – కొల్లం వాగు ఎగువ భాగం నుంచి నీటిని గ్రావిటీ ద్వారా తరలిస్తారు. మొత్తంగా 53.85 టీఎంసీల నీటిని వెలిగొండ ప్రాజెక్టులో నిల్వ చేసుకోవచ్చు.
- మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 10,200 కోట్లు, మొదటి విడత పూర్తయ్యే నాటికి మొత్తంగా రూ. 7983 కోట్ల విలువైన పనులు జరిగాయి.
- ఇందులో 2014–19, 2024–26 మధ్య కాలంలో దాదాపు సగం పనులను టీడీపీ, కూటమి ప్రభుత్వాలే చేశాయి. 2019–24 మధ్య కాలంలో రూ. 981 కోట్ల పనులను చేపడితే.. వాటిల్లో రూ. 140 కోట్ల బిల్లులు పెండింగులో పెట్టారు.
- అంటే వైసీపీ హయాంలో కేవలం రూ. 841 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి... 2.77 శాతం పనులను మాత్రమే జరిగాయి. ఇక మిగిలిన పనులను ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు పెట్టారు.

(తరువాయి 4లో..)




# వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు

(3వ పేజీ తరువాయి..)

- 2014-19, 2024 తర్వాత అధికారం చేపట్టిన తర్వాత 18.8 కిలో మీటర్ల మేర పొడవున జంట సొరంగాలు వేగంగా తవ్వారు. 21.8 కిలోమీటర్ల మేర ఫీడర్ కాలువల పనులు చేపట్టారు.
- జలాశయ నిర్మాణం కోసం సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల గ్యాప్‌ల వద్ద మూడు కాంక్రీట్ చీమ్ఖీ డ్యామ్‌లు నిర్మించారు. ప్రధాన కాలువలుగా తీగలేరు, గొట్టిపడియ, తూర్పు ప్రధాన కాలువలు ఉన్నాయి.
- మొత్తంగా 4,47,300 ఎకరాల ఆయకట్టుకు లబ్ది చేకూరుతుంది. ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన 30 మండలాల ప్రజల దశ-దిశను ఈ ప్రాజెక్టు మార్చనుంది.
- ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3,36,100 ఎకరాలు, నెల్లూరు జిల్లా పరిధిలో 84,000 ఎకరాలు, కడప జిల్లాలో 27,200 ఎకరాలకు సాగునీరు అందనుంది.
- తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3,70,800 ఎకరాల ఆయకట్టు ఉంది.
- ఈ ప్రాజెక్టు వల్ల మొత్తం 30 మండలాల్లోని 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం... ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 23 లక్షల మందికి తాగునీరు సరఫరా అవుతుంది.
- ఈ ప్రాజెక్టును ప్రారంభించడం ద్వారా 10.70 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు కృష్ణా జలాలను రిలీజ్ చేస్తున్నారు.
- తొలి విడతగా 1.19 లక్షల ఎకరాలకు సాగు నీరు-4 లక్షల మందికి తాగునీరు, రెండో విడతగా 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు-11.25 లక్షల మందికి తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది.
- మొత్తం 35,032 ఎకరాల భూమి అవసరంలో 30,300 ఎకరాలు సేకరణ పూర్తి... 11 ముంపు గ్రామాలకు చెందిన 7,321 ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు గుర్తింపు.

### చంద్రబాబు 30 ఏళ్ల పంతం.. మార్కాపురం కరువు అంతం

- రాష్ట్రంలో అత్యంత కరువు ప్రభావిత ప్రాంతాల్లో పశ్చిమ ప్రకాశం ప్రాంతం ఉంది. పశ్చిమ ప్రకాశంలో సగటు వర్షపాతం 650 మి.మీ. దాటని పరిస్థితులు ఉన్నాయి.
- తీవ్ర వర్షాభావ పరిస్థితులు, భూగర్భజలాలు అడుగంటిపోవడం, పంట నష్టాలు. కనిగిరి, కంభం, పొదిలి ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య... ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. వీటిని అధిగమించేలా ప్రాజెక్టు రూపకల్పన జరిగింది.
- శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్స్ నుంచి పూర్తి గ్రావిటీతో 43.50 టీఎంసీల కృష్ణా జలాలను జంట సొరంగాల ద్వారా తరలించేలా వెలిగొండ ప్రాజెక్టును డిజైన్ చేశారు.
- నదీగర్భంలో కాకుండా గ్రావిటీ ద్వారా నీటిని తెచ్చి నింపే అతి పెద్ద ప్రాజెక్టుల్లో వెలిగొండ ఒకటి. నల్లమలసాగర్‌లో నిల్వ చేసి, 3 ప్రధాన కాల్వల ద్వారా సాగు-తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు.

### వెలిగొండ ప్రయోజనాలు

- దశాబ్దాల కలను సాకారం చేయాలని సీఎం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారు. వెలిగొండను కేవలం వ్యవసాయానికి ఉపయోగపడే ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాకుండా, స్వచ్ఛమైన తాగునీరు అందించే ప్రజారోగ్య ప్రాజెక్టుగా చూడాలి.
- ఈ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశంలో భాగమైన మార్కాపురం ప్రాంతం సహా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం కలుగుతుంది.
- పంటలకు అవసరమైన నీటి కోసం దశాబ్దాల నిరీక్షణకు ఫలితం దక్కింది. ఈ ప్రాజెక్టుతో నీటి భద్రత-ఆర్థిక భవిష్యత్తు కలగనుంది.



సాగునీటి లభ్యతతో పంటలపై అనిశ్చితి తగ్గుతుంది. వైవిధ్య పంటలు వేసుకోవడానికి అనువుగా ఉంటుంది. దిగుబడి మెరుగవుతుంది... తద్వారా రైతు ఆదాయం పెరుగుతుంది.

- భూగర్భజలాల పునరుద్ధరణకు అవకాశం ఏర్పడుతుంది... దీంతో బోర్లపై ఆధారపడటం తగ్గుతుంది. దీని వల్ల విద్యుత్ ఆదా అవుతుంది. గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ ఉపాధి, మార్కెటింగ్, ప్రాసెసింగ్, సేవారంగం విస్తరిస్తాయి.

### వలసలకు అడ్డుకట్ట...

- APIIC, దొనకొండ, వంటి పారిశ్రామిక అవసరాలకు నీరు లభిస్తుంది... దీంతో అభివృద్ధికి బాటలు పడతాయి. వలసలు తగ్గి, గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన జీవనాధారం ఏర్పడుతుంది.
- వెలిగొండ నీరు అందుబాటులోకి వస్తే వ్యవసాయంతో పాటు హార్టికల్చర్, అగ్రో-ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు అవకాశం పెరుగుతుంది.
- వెలిగొండతో పాటు హార్టికల్చర్, అగ్రో ప్రాసెసింగ్ యూనిట్లను రామాయపట్నం పోర్టుతో అనుసంధానం చేయవచ్చు. వెలిగొండ నీరు వస్తే సాగు విస్తీర్ణం పెరుగుతుంది... ఉద్యాన పంటలు వృద్ధి చెందుతాయి. స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

### శంకుస్థాపన చేసింది సీబీఎన్...ప్రారంభిస్తోంది సీబీఎన్

- వెలిగొండకు 1996లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు.
- 1999లో మొదటి దశకు పరిపాలనా అనుమతులిచ్చి నిర్మాణ ప్రక్రియకు పునాది వేశారు.
- ఆర్థిక పరిమితులున్నా 2014-19లో ప్రాధాన్యతా ప్రాజెక్టుగా వెలిగొండ ఉంది.
- 2.8 కిలోమీటర్ల మినహా టన్నెల్-1 పనులను పూర్తి చేశారు.
- 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాగానే సుమారు రూ.140 కోట్ల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ చేసింది. బ్యాలెన్స్ పనులను తక్షణమే మొదలు పెట్టాం..
- TBM సమస్య పరిష్కారానికి సాంకేతిక నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న యంత్రాన్ని తొలగించారు.
- టన్నెల్-II బెంచింగ్‌లో 4,563 మీటర్లు, టన్నెల్ హెడ్ రెగ్యులేటర్లలో 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని, రూ.456 కోట్లతో ఫీడర్ కాల్వ లైనింగ్, రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులు చేపట్టింది.

### అనేక సవాళ్లను సమస్యలను ఎదుర్కొని వెలిగొండ నిర్మాణ పనులు

- మొదటి దశను పూర్తి చేసి నీరు తరలించేలా ప్రాజెక్టును సిద్ధం చేయడానికి ప్రభుత్వం ఎంతో కష్టపడింది.
- సొరంగాల్లో మిగిలిన బెంచింగ్, లైనింగ్ పనులు, టన్నెల్--2లో చిక్కుకున్న బోరింగ్ మిషన్ తొలగింపు, టన్నెల్ హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్, గేట్ల పనులను పూర్తి చేశారు.
- 21.8 కి.మీ. ఫీడర్ కాలువ తవ్వకం, లైనింగ్, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, తీగలేరు, తూర్పు ప్రధాన కాలువ హెడ్ రెగ్యులేటర్ల నిర్మాణం పూర్తి. డైవర్షన్ రోడ్, అనుబంధ హైడ్రాలిక్ నిర్మాణాలను పూర్తి చేశారు.
- భూసేకరణ, 11 గ్రామాల నిర్వాసితుల పరిహారం, 7 R&R కాలనీల మౌలిక వసతులు కల్పించాం.
- ఓవైపు పనులు చేపడుతూ... మరోవైపు ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు జరుపుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం భగీరథుడిలా పని చేసింది.
- 48 రోజుల్లోనే నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని పంపిణీ చేశారు.
- ప్రాజెక్టు పనుల్లో ఏ మాత్రం వేగం తగ్గకుండా టైమ్ లైన్ పెట్టుకుని సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పని చేసింది.
- మొదటి విడత పనులను పూర్తి చేసుకుని ఆగస్టు 31వ తేదీన ప్రాజెక్టును ప్రారంభించడం చరిత్ర.
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... 30 ఏళ్ల తర్వాత ఆయనే ప్రారంభించడం విశేషం.

### వైసీపీ పాపం - వెలిగొండకు శాపం


- 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టింది. ఆ ప్రభుత్వం చేసిన పాపాలు.. ప్రాజెక్టు పాలిట శాపంగా మారాయి.
- వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి టన్నెల్ పనులను కేవలం 1 కిలోమీటర్ మాత్రమే పూర్తి చేసింది.
- రెండో టన్నెల్లో ఇరుక్కుపోయిన బోరింగ్ మిషన్ ను వెలికి తీసేందుకు కనీస చర్యలు తీసుకోలేదు.
- రెండో సొరంగంలో నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లు జరిపి మాన్యువల్ గా పనులు చేశారు.
- ఆ మట్టిని బయటకు తెచ్చేందుకు మొదటి సొరంగానికి ఏడు చోట్ల రంధ్రాలు పెట్టారు. ఆ రంధ్రాల ద్వారా 2వ సొరంగంలోని మట్టిని మొదటి సొరంగం ద్వారా బయటకు తెచ్చారు.
- మొదటి టన్నెల్ కు రంధ్రాలు చేయకుంటే... కొన్ని కీలక పనులను పూర్తి చేయడం ద్వారా 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలలకే టన్నెల్-1 ద్వారా వెలిగొండ ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు వెసులుబాటు కలిగేది.
- ఇక ఫీడర్ కాల్వలో చాలా చోట్ల స్ట్రక్చర్ల నిర్మాణాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారు. అనేక చోట్ల మట్టి కట్టలు కోతకు గురై లైనింగ్ చేపట్టకుండా వదిలేశారు.
- ఫీడర్ కాల్వల లైనింగ్ పనులు చేయలేదు... కొన్ని చోట్ల నిర్మించాల్సిన వంతెన పనులను గాలికి వదిలేశారు.
- ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితుల పరిహారం కోసం జీవో ఇచ్చారు కానీ... నామ్ కే వాస్తేగా కేవలం రూ.18 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిపి చేతులు దులుపుకున్నారు.
- ఇవేవీ చేయకుండానే ఎన్నికలకు నెల రోజుల ముందు వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం అంటూ డ్రామా ఆడారు.
- ఒక్క చుక్క నీరు పారించలేదు. ఒక్క ఎకరం తడవ లేదు. ఎన్నికల కోసం జాతికి అంకితం అంటూ జగన్ రైతులను మోసం చేశారు.

చైతన్యరథం

# పోలవరం అనుసంధానానికి మరో ముందడుగు

- రూ.840.41 కోట్లతో 45.09 కి.మీ. జాతీయ రహదారి అభివృద్ధి
- బుట్టాయిగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ-కొవ్వూరు మార్గాల ఆధునికీకరణ
- కేంద్ర ఆమోదిత ప్రాజెక్టుపై ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పోలవరం ప్రాజెక్టుకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించడంతోపాటు గోదావరి ప్రాంతంలో వ్యవసాయ, వాణిజ్య రవాణాకు మరింత ఊతమిచ్చే కీలక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జాతీయ రహదారి-365బీబీలోని బుట్టాయిగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ-కొవ్వూరు సెక్షన్లను అభివృద్ధి చేసేందుకు రూ. 840.41 కోట్లను మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ పోస్టుకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం చంద్రబాబు రీపోస్ట్ చేశారు. "మొత్తం 45.09 కిలోమీటర్ల మేర ఈ రహదారి అభివృద్ధి పనులు చేపట్టనుండటం సంతోషం. ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసిన కేంద్ర రహదారులు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు. రహదారి ఆధునికీకరణ పూర్తయితే పోలవరం ప్రాజెక్టుకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు గోదావరి జిల్లాల ప్రజలకు ప్రయాణ సమయం, రవాణా వ్యయం తగ్గే అవకాశం ఉంటుంది" అని సీఎం చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.



### రైతులకు మార్కెట్లకు వేగవంతమైన అనుసంధానం

ఈ రహదారి అభివృద్ధి ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రయోజనం చేకూర్చనుంది. పొగాకు, చెరకు, ఆయిల్‌పామ్, ఆక్వా ఉత్పత్తులను మార్కెట్లకు వేగంగా తరలించేందుకు మెరుగైన రహదారి సదుపాయం అందుబాటులోకి రానుంది. ఫలితంగా రైతులు తమ ఉత్పత్తులను సమీప మార్కెట్లతోపాటు ఇతర ప్రాంతాలకు తక్కువ సమయంలో తరలించుకునే అవకాశం కలుగుతుంది. ప్రత్యేకించి గోదావరి ప్రాంతంలో వ్యవసాయం, ఉద్యానవనం, ఆక్వా రంగాలు కీలక ఆర్థిక కార్యకలాపాలుగా ఉన్నాయి. వీటి ఉత్పత్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటం ద్వారా మార్కెట్ అనుసంధానం బలోపేతం కావడంతోపాటు సరఫరా వ్యవస్థ మరింత సమర్థంగా మారనుంది.

### ఏపీ-తెలంగాణ వాణిజ్యానికి బలం

ఈ రహదారి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య వాణిజ్య రాకపోకలను మరింత సులభతరం చేయనుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య సరకు రవాణా, ప్రయాణికుల రాకపోకలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో ప్రాంతీయ వాణిజ్యానికి ఊతం లభించనుంది. అదే సమయంలో 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు కూడా ఈ రహదారి కీలకంగా ఉపయోగపడనుంది. పుష్కరాల సందర్భంగా గోదావరి పరీవాహక ప్రాంతంలో భారీగా పెరిగే రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రహదారి మౌలిక వసతుల అభివృద్ధి ప్రాధాన్యం సంతరించుకుంది.


### మౌలిక వసతులే అభివృద్ధికి బాట

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మౌలిక వసతుల ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో మౌలిక వసతులతో సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రహదారి అనుసంధానం, రైతుల ఉత్పత్తులకు వేగవంతమైన మార్కెట్ చేరువ, ఏపీ-తెలంగాణ వాణిజ్యానికి మెరుగైన కనెక్టివిటీ, గోదావరి పుష్కరాలకు రవాణా సౌకర్యాల బలోపేతం.. ఇలా ఒకే ప్రాజెక్టు అనేక ప్రయోజనాలను అందించనుంది. దీంతో రూ. 840.41 కోట్ల రహదారి అభివృద్ధి పనులు గోదావరి ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కీలక మౌలిక వసతిగా నిలవనున్నాయి.

# ఏపీలో సుజ్లాన్ కొత్త అధ్యాయం

- రూ.10,500 కోట్ల పెట్టుబడులు.. 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులు
- అనంతపురంలో విస్తరించనున్న తయారీ కార్యకలాపాలు.. వేలాది మందికి ఉపాధి

అమరావతి (చైతన్య రథం): ఏపీలో పునరుత్పాదక ఇంధన రంగానికి మరింత ఊతమిచ్చేలా సుజ్లాన్ సంస్థ భారీ పెట్టుబడులతో ముందుకు రావడంపట్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రూ. 10,500 కోట్లతో కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టడంతోపాటు అనంతపురంలో తయారీ కార్యకలాపాలను విస్తరించనున్నట్టు తెలిపారు. సుజ్లాన్ చేపట్టనున్న 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులతో వేలాది మందికి ఉపాధి, జీవనోపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. సుజ్లాన్‌తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. "సంస్థ వ్యవస్థాపకుడు, దివంగత తులసీ తంతితో నాకు ఎన్నో ఏళ్లుగా స్నేహబంధం ఉంది. పునరుత్పాదక ఇంధనానికి ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం పెరగడానికి చాలా కాలంముందే దాని



భవిష్యత్తును తులసీ తంతి గుర్తించారు. ఏపీలో పునరుత్పాదక ఇంధన రంగానికి ఉన్న అవకాశాలపై ఆయనకు ఎంతో విశ్వాసం ఉండేది. రాష్ట్రంలో కార్యకలాపాలను నిర్మించాలన్న ఆయన నిబద్ధతను నేను ఆత్మీయంగా గుర్తు చేసుకుంటున్నా. ఇప్పుడు సుజ్లాన్ రాష్ట్రంలో ప్రారంభిస్తున్న కొత్త అధ్యాయం.. గతంలో ఏర్పడిన ఆ భాగస్వామ్యానికి కొనసాగింపుగా నిలుస్తుంది. 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రంలో స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి సామర్థ్యం పెరగడమే కాకుండా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో పవన విద్యుత్ సామర్థ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం లభించే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు.



### భాగస్వామ్యాలకు పెద్దపీట

రాష్ట్రంలో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న భాగస్వామ్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవిస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను, చేసిన కట్టుబాట్లను నిలబెట్టుకుంటూ పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, సుస్థిరమైన ఇంధన భవిష్యత్తును నిర్మించేందుకు రాష్ట్రం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతపురంలో సుజ్లాన్ తయారీ కార్యకలాపాల విస్తరణతో రాయలసీమలో పునరుత్పాదక ఇంధన పరికరాల తయారీకి కూడా ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది. పవన విద్యుత్ ప్రాజెక్టులు, తయారీ రంగం, అనుబంధ పరిశ్రమలు ఒకే ప్రాంతంలో విస్తరించడం ద్వారా స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుంది.

### 'రాయలసీమ రైజింగ్'కు ఊతం

రాయలసీమను పెట్టుబడులు, పరిశ్రమలు, ఇంధన ఉత్పత్తికి కీలక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు సుజ్లాన్ పెట్టుబడులు మరింత బలం చేకూర్చనున్నాయి. పవన విద్యుత్ సామర్థ్యం అధికంగా ఉన్న ప్రాంతాలను పారిశ్రామిక అభివృద్ధితో అనుసంధానించడం ద్వారా రాయలసీమలో కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టించవచ్చన్న ప్రభుత్వ వ్యూహానికి ఇది అనుగుణంగా ఉంది.

"రాయలసీమ రైజింగ్"తో పాటు "చూజ్ స్పీడ్.. చూజ్ ఏపీ" అనే నినాదంతో రాష్ట్రంలో పెట్టుబడులకు వేగవంతమైన అనుమతులు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో సుజ్లాన్ భారీ పెట్టుబడి ప్రకటనను రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగానికి, ముఖ్యంగా రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి కీలక ముందడుగుగా ప్రభుత్వం భావిస్తోంది.

## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా ఏపీ హైకోర్టు విశ్రాంతన్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం విజయవాడ లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ఏపీ లోకాయుక్తగా ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై జస్టిస్ మల్లిఖార్జునరావుకు అభినందనలు తెలిపారు. లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మల్లిఖార్జునరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లోక్‌భవన్‌లో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు గవర్నర్, ముఖ్యమంత్రి హాజరయ్యారు. కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, న్యాయశాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



చైతన్యరథం




## రాయదుర్గం నియోజకవర్గంలో

# సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

- రూ.10వేల కోట్ల పెట్టుబడి.. 1,325 మెగావాట్ల సామర్థ్యం
- 4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ
- సుజ్లాన్ ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను ప్రారంభించిన విద్య, ఐటీ మంత్రి లోకేష్




రాయదుర్గం (చైతన్య రథం): పవన విద్యుత్ రంగంలో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామం వద్ద సుజ్లాన్ 1,325 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయా పవన విద్యుత్ ప్రాజెక్టులు రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో నెలకొల్పనున్నారు. ఇందులో భాగంగా సుజ్లాన్ ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను మంత్రి ప్రారంభించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముందుగా కణేకల్లు మండలం హులికెరకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు సుజ్లాన్ కంపెనీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సుజ్లాన్ 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపనతోపాటు సుజ్లాన్ ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఏవీని మంత్రి వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించారు. సుజ్లాన్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విండ్ టర్బైన్‌పై సంతకం చేశారు. సుజ్లాన్ సంస్థ ప్రస్తుతం 1,700కు పైగా మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా అవతరించింది. 2030 నాటికి 5 వేల మెగావాట్ల అదనపు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపన లక్ష్యంగా సుజ్లాన్ సంస్థ ప్రణాళికలు రూపొందించి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్ రంజిత్ సిన్హా అభయ్ సిన్హా పర్మార్, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్ కమలాకర బాబు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పాల్గొన్నారు.














# సుజ్లాన్ రాకతో

# ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ పెరిగింది

- పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్‌కు ప్రపంచఖ్యాతి
- 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యం
- ఏపీ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం
- ఏపీ-సుజ్లాన్ భాగస్వామ్యంతో 12వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- అనంతపురం అంటే కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యువబుల్ ఎనర్జీ
- సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన




రాయదుర్గం (చైతన్య రథం): పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీని నంబర్‌వన్‌గా నిలబెట్టడమే మన లక్ష్యమని, సుజ్లాన్ పవన విద్యుత్ ప్రాజెక్ట్ ఏపీ నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర వద్ద సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. "ఈ రోజు అనంతపురం జిల్లాలో మీ అందరి మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యాయానికి నాంది. ఈ రోజు సుజ్లాన్, ఏపీ మధ్య రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న బంధాన్ని పునరుద్ధరించుకునే సందర్భం కూడా. సుజ్లాన్ తొలినాళ్లలోనే ఏపీకి వచ్చి, తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి, బలమైన విండ్ ఎనర్జీ ఎకో సిస్టమ్ నిర్మించింది. సుజ్లాన్ గురించి మాట్లాడేటప్పుడు దివంగత తులసి తంతి గారిని మనం స్మరించుకోవాలి. స్వచ్ఛ ఇంధనం ప్రపంచ ప్రాధాన్యతగా మారకముందే ఆయన పునరుత్పాదక ఇంధనంపై నమ్మకం ఉంచారు. ఆయన ఆలోచన చాలా సింపుల్. భారతదేశ ఆర్థిక స్వావలంబనకు ఇంధన స్వావలంబన అత్యంత అవసరం. ఆ దార్శనికతకు అనంతపురంలోనే బలమైన పునాది పడింది" అన్నారు.

## అనంతలో 1,260 మెగావాట్ల సామర్థ్యం సుజ్లాన్ సొంతం

"2019-24 మధ్య రాష్ట్రంలో పవన విద్యుత్ అభివృద్ధి దాదాపుగా నిలిచిపోయింది. కేవలం 6 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యం మాత్రమే అదనంగా చేరింది. నేడు అనంతపురంలోని సుజ్లాన్ యూనిట్‌కు ఏడాదికి సుమారు 1,260 మెగావాట్ల తయారీ సామర్థ్యం ఉంది. ప్రత్యక్షంగా సుమారు 1,200 మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో 70 శాతానికి పైగా స్థానికులే. ఏపీవ్యాప్తంగా సుజ్లాన్ ఇప్పటికే 2 వేలకు పైగా గ్రీన్ ఉద్యోగాలను సృష్టించింది. పారిశ్రామికీకరణ అంటే ఇలాగే ఉండాలి. ఒక జిల్లాకు పెట్టుబడులు రావాలి. ఆ జిల్లాలో తయారీ రంగం అభివృద్ధి చెందాలి. ఆ జిల్లాలో నైపుణ్యాలు పెరగాలి. యువతకు వారి సొంత జిల్లాల్లోనే ఉద్యోగాలు లభించాలి" అని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## విండ్ ఎనర్జీ రంగంలో మన దేశం సత్తా చాటింది సుజ్లాన్

"భారతదేశ పవన విద్యుత్ రంగాన్ని ప్రపంచ పటంలో నిలిపిన సంస్థల్లో సుజ్లాన్ ఒకటి. పట్టుదల, పునరుద్ధరణ సామర్థ్యంతో సుజ్లాన్ సంస్థ అత్యున్నత విజయాలను చూసింది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ సుజ్లాన్ ఎప్పుడూ కనుమరుగుకాలేదు. ఎందుకంటే నిబద్ధతతో కూడిన ఈ సంస్కృతిని తులసి తంతి గారు ఏర్పరచగా, ప్రస్తుత నాయకత్వం దానిని ముందుకు తీసుకెళ్లింది" అని మంత్రి ఉద్ఘాటించారు.

## రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4వేలకు పైగా ఉద్యోగాల కల్పన

"ఈ రోజు మనం ముందుకు తీసుకెళ్తున్న ప్రాజెక్టులు మొత్తం 1,325 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం. సుమారు రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను తీసుకురానున్నాయి. మనం నిర్మించే ప్రతి మెగావాట్ చివరికి మన యువతకు అవకాశంగా మారాలి. ఏపీలో సుజ్లాన్‌కు ఇప్పటికే సుమారు 1,600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. మరో 2,700 మెగావాట్లు అభివృద్ధి, నిర్మాణ దశలో ఉన్నాయి. అనంతపురం ప్రాంతంలో సుమారు 1,300 మెగావాట్ల కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి" అని మంత్రి లోకేష్ వివరించారు.

## సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి

"ఆంధ్రప్రదేశ్‌కు పవన విద్యుత్ భవిష్యత్ ఇంధన మిశ్రమంలో కీలక భాగం. భారతదేశంలో సూర్యరశ్మి సమృద్ధిగా ఉంది. పగటి సమయంలో సౌర విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ప్రతి సాయంత్రం సూర్యుడు అస్తమిస్తాడు. మన ఆర్థిక వ్యవస్థ మాత్రం ఆగదు. సాయంత్రం 6 గంటలకైనా మన ఇళ్లకు విద్యుత్ అవసరం ఉంటుంది. మన పరిశ్రమలు పనిచేస్తూనే ఉంటాయి. మన ఆసుపత్రులు పనిచేస్తూనే ఉంటాయి. మన డేటా సెంటర్లు ప్రతి క్షణం సమాచారాన్ని ప్రాసెస్ చేస్తూనే ఉంటాయి. అందుకే సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ పర్యావరణ వ్యవస్థల్లో ఒకదాన్ని నిర్మిస్తున్నందున ఇది మరింత కీలకంగా మారుతోంది. మేం 6.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఈ డిజిటల్ మౌలిక వసతులకు అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు సుమారు 25 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన అవకాశాన్ని సృష్టించవచ్చు" అని పేర్కొన్నారు.

## 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం లక్ష్యం

"మా విజన్ కేవలం విద్యుత్‌తో ఆగిపోదు. క్లీన్ ఎనర్జీని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాగా మార్చాలని మేం కోరుకుంటున్నాం. గ్రీన్ డేటా సెంటర్ల ద్వారా ఏఐ ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ అందించాలని కోరుకుంటున్నాం. చివరికి క్లీన్ ఎనర్జీకి సౌది అరేబియాగా ఏపీని తీర్చిదిద్దాలన్నదే మా అంతిమ లక్ష్యం. వివిధ రూపాల్లో స్వచ్ఛ ఇంధనాన్ని ప్రపంచానికి ఎగుమతి చేయగల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి. మనకు పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఉంది. సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. ఓడరేవులు ఉన్నాయి. ఇండస్ట్రియల్ ల్యాండ్ ఉంది. మెరుగైన కనెక్టివిటీ ఉంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయి. ఈ ప్రయోజనాలన్నింటినీ ఒకచోటకు తీసుకురావడానికి అవసరమైన పాలసీ ఎన్విరాన్‌మెంట్‌ను మేం సృష్టిస్తున్నాం. రాష్ట్రస్థాయిలో 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించడంలో సుజ్లాన్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయి" అని మంత్రి లోకేష్ వివరించారు.

## రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం

"పూర్తిస్థాయి ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ నిర్మాణంలో భాగంగా ఎనర్జీ, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, కెమికల్స్, ఫిషరీస్, ఆక్వాకల్చర్, మ్యానుఫ్యాక్చరింగ్‌వంటి అధిక వృద్ధి రంగాల్లో 22 పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు దిశగా ముందుకు వెళుతున్నాం. క్లస్టర్లు ఎందుకంటే.. కంపెనీలు ఒంటరిగా పెట్టుబడులు పెట్టవు. అవి ఎకోసిస్టమ్‌లో పెట్టుబడులు పెడతాయి. అందుకే మా విధానం చాలా సులభం. కేవలం ఒక కంపెనీని తీసుకురావడం కాదు. ఆ కంపెనీ చుట్టూ పూర్తి ఎకోసిస్టమ్‌ను నిర్మించాలి. ఒక కంపెనీ సప్లయర్స్‌ను తీసుకొస్తుంది. సప్లయర్స్ మరిన్ని కంపెనీలను తీసుకొస్తారు. కంపెనీలు ఉద్యోగాలను సృష్టిస్తాయి. ఉద్యోగాలు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తాయి" అన్నారు.

## ఏపీ-సుజ్లాన్ భాగస్వామ్యంతో 12వేలమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

"ఈ భాగస్వామ్యంలో గర్వంగా అనిపించే మరో అంశం నైపుణ్యాభివృద్ధి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సుజ్లాన్ కలిసి 12వేల మంది యువతకు, అందులో 25 శాతం మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా గ్రీన్ ఎనర్జీ ఉద్యోగాల కోసం శిక్షణ అందిస్తున్నాయి. ఉరవకొండ, విజయవాడలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పునరుత్పాదక ఇంధన రంగానికి అవసరమైన ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను సిద్ధం చేస్తున్నాయి. రేపటి కంపెనీలు నైపుణ్యం ఉన్న ప్రాంతాలకే వస్తాయి. ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉండేలా చూడటం మన బాధ్యత. భారతదేశ స్వచ్ఛ ఇంధన భవిష్యత్తు కోసం శిక్షణ పొందుతున్న యువ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల ద్వారా స్వర్గీయ తులసి తంతి వారసత్వం మరోసారి కొనసాగుతోంది" అన్నారు.

## అనంతపురం కొత్త కేరాఫ్ అడ్రస్ ఇదే..

"అనంతపురం జిల్లా అంటే కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యూవబుల్ ఎనర్జీ. ఒకప్పుడు అనంతపురం జిల్లా నుంచి యువత ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు, ఇతర జిల్లాలకు వెళ్లేవారు. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. ఇతర ప్రాంతాల వాళ్లు ఉద్యోగాలు వెతుక్కుంటూ అనంతపురం జిల్లాకు వచ్చే రోజులు వచ్చాయి. ఇదంతా మన ఏపీ బ్రాండ్, విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే సాధ్యమైంది" అని మంత్రి లోకేష్ వివరించారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

"ఒక్క కియా పరిశ్రమ ఎన్ని కుటుంబాల్లో వెలుగు నింపిందో నేను పాదయాత్రలో స్వయంగా చూశాను. అప్పుడే 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలి అనే లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రపంచమంతా తిరిగి కంపెనీలను తీసుకువస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ కూడా మన రాష్ట్రానికి కంపెనీలను తీసుకురావడానికి సహకరిస్తున్నారు. కంపెనీలను తీసుకురావడం మా బాధ్యత. ఆ అవకాశాలను అందిపుచ్చుకోవడం యువత బాధ్యత. మీ పని తీరుబట్టే మరిన్ని కంపెనీలు ఏపీకి వస్తాయి. అందుకే నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. పరిశ్రమలతో నేరుగా అనుసంధానం చేసి, యువతకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించాలని కోరుతున్నాం" అన్నారు.

## మన భవిష్యత్ మనమే నిర్మించుకుందాం

"ప్రభుత్వం, పరిశ్రమలు, యువత కలిసి పనిచేసినప్పుడు ఎంత అద్భుత ఫలితాలు వస్తాయో మనం చూస్తున్నాం. పరిశ్రమలు పెట్టుబడులు, సాంకేతికతను తీసుకువస్తాయి. మన యువత ప్రతిభను, ఆశయాలను తీసుకువస్తారు. మనమంతా కలిసి అభివృద్ధిని సృష్టిస్తాం. ఏపీపై విశ్వాసం ఉంచిన గిరీశ్ తంతి, అజయ్ కపూర్‌కు, మొత్తం సుజ్లాన్ బృందానికి ధన్యవాదాలు. ఈ రోజు మనం కేవలం పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూమిపూజ చేయడం లేదు. ఇంధనం, తయారీ, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా నిర్మించబోయే కొత్త పారిశ్రామిక ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేస్తున్నాం. ఈ రోజు ఇక్కడ ఉన్న ప్రతి పెట్టుబడిదారుడికి, పారిశ్రామికవేత్తలకు ప్రముఖుడికి నా సందేశం ఒక్కటే. మా స్పీడ్, స్టెబిలిటీ, కమిట్‌మెంట్, ఎగ్జిక్యూషన్‌ను నమ్మండి. ఎందుకంటే మీరు ఏపీలో విజయవంతమైతే, ఏపీ కూడా మీతో కలిసి విజయవంతమవుతుంది. భవిష్యత్తు కోసం మనం ఎదురుచూడబోం. స్వచ్ఛ ఇంధనం, కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు, కొత్త నైపుణ్యాలతో భవిష్యత్తును మనమే నిర్మించబోతున్నాం" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# మిమ్మల్ని లైఫ్‌లాంగ్ గుర్తుపెట్టుకుంటా



బళ్ళారి, కర్ణాటక (చైతన్య రథం): బళ్ళారి మండలం కుడితినిలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు స్థానిక తెలుగు ప్రజానీకం, యువత, టీడీపీ అభిమానులు ఘనస్వాగతం పలికారు. స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో భారీ గజమాలతో మంత్రిని సత్కరించి, పెద్దఎత్తున బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "దశాబ్దాల క్రితం ఉపాధి కోసం బళ్ళారికి వచ్చి స్థిరపడినా... మీ హృదయంలో ఆంధ్రప్రదేశ్ స్థానం ఎప్పటికీ పదిలమే. ఇక్కడ ఆర్థికంగా ఎదుగుతున్నప్పటికీ, మీ మనసంతా నిరంతరం మన రాష్ట్ర శ్రేయస్సు పైనే ఉంటుంది. నాడు ఆత్మగౌరవ నినాదంతో, తెలుగుజాతి ఐక్యత, ఉన్నతి కోసం నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం. ఆనాడు ఉత్తరాఖండ్ విపత్తులో చిక్కుకున్న మనవారిని కాపాడేందుకు స్వయంగా చంద్రబాబు రెస్క్యూ బృందంతో వెళ్లారు. 'మీరు తెలుగువారైతే ధైర్యంగా విమానం ఎక్కండి. మిమ్మల్ని సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత నాది' అని భరోసానిచ్చి వారిని కాపాడిన ఘనత ఆయనది. అన్ని రంగాల్లోనూ తెలుగువారు నంబర్-1గా నిలవాలన్నదే మన అందరి లక్ష్యం. బళ్ళారిలో నివసిస్తూ కూడా ఐక్యతతో మెలుగుతూ, ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్న మీ కృషి అభినందనీయం" అని అన్నారు.

### బళ్ళారి గడ్డపై మీ పోరాటం మాకు కొండంత అండనిచ్చింది

"2023 సెప్టెంబర్ 9న ఏ తప్పూ చేయని మన నాయకుడు చంద్రబాబుని అరెస్ట్ చేసినప్పుడు మా కుటుంబం ఎంతో వేదనకు, ఆందోళనకు గురైంది. అలాంటి క్లిష్టమైన సమయంలో మా కుటుంబానికి కొండంత అభయంగా నిలిచింది మీరే. భయానక వాతావరణం నెలకొన్న ఆ రోజుల్లో, ధైర్యంగా బయటకు వచ్చి బళ్ళారి గడ్డపై మీరు చేసిన ధర్నా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరిలో కొత్త స్ఫూర్తిని నింపింది. మీరు అందించిన ఆ ధైర్యాన్ని మేము ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటాం. మిమ్మల్ని జీవితాంతం గుర్తుపెట్టుకుని, మీకు అండగా నిలబడే బాధ్యత నాది. ఆంధ్ర రాష్ట్రానికి రండి, మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. తెలుగువారందరూ ఎక్కడున్నా ఐక్యంగా ఉండాలనేదే మా ఆశయం" అని అన్నారు.

- చంద్రబాబు అరెస్ట్ సమయంలో బళ్ళారి తెలుగువారు చూపిన తెగువ అనన్యసామాన్యం
- ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా వారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం
- దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా దక్షిణ భారతదేశాన్ని నంబర్-1గా నిలబెట్టాలి
- ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువారికి అద్భుతమైన అవకాశాలు.. రాష్ట్రానికి తిరిగి రండి
- బళ్ళారిలోని తెలుగు ప్రజలకు మంత్రి నారా లోకేష్ పిలుపు



### దక్షిణ భారత అభివృద్ధికి కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ కలిసి ముందడుగు వేయాలి

"కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఎప్పటినుంచో అన్నదమ్ముల్లా కలసిమెలసి ఉంటున్నాయి. నాడు కర్ణాటక మాజీ సీఎం ఎస్.ఎం.కృష్ణ, అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీతత్వమే నేడు బెంగళూరు, హైదరాబాద్ నగరాలను అంతర్జాతీయస్థాయిలో నిలబెట్టింది. అదే స్ఫూర్తితో మనం మళ్లీ ముందడుగు వేయాలి. ఇటీవల దక్షిణ భారత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ "దక్షిణ భారతదేశమంతా ఒక్కటై కలిసికట్టుగా అభివృద్ధి సాధించాలి" అని పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా మన రాష్ట్రాల మధ్య విభేధాలను పక్కనబెట్టి, దక్షిణ భారతదేశంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయాలని ఆకాంక్షించారు. చివరి ఎకరా వరకు సాగునీటిని అందిస్తేనే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని నొక్కి చెప్పారు. దీనికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సైతం స్పందిస్తూ, ఉత్తర భారతదేశంలో మాదిరిగానే దక్షిణాన కూడా నదుల అనుసంధానానికి సహకరిస్తామని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలోనే నెంబర్-1గా నిలబెట్టాలంటే మనమందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.

### బళ్ళారి తెలుగు ప్రజల సేవాభావం, ఎన్టీఆర్‌పై అభిమానం అభినందనీయం

"బళ్ళారిలో మీ సొంత నిధులతో 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేసి, ఎంతోమంది పేదల ఆకలి తీర్చడం ప్రశంసనీయం. ఇక్కడి స్థానిక ప్రభుత్వంతో పోరాడి, ఎన్టీఆర్ పేరుమీద 'ఎన్టీఆర్ సర్కిల్' ఏర్పాటుకు జీవో సాధించడం చూస్తుంటే ఆయనపై మీకు ఉన్న అభిమానం, గౌరవం స్పష్టమవుతున్నాయి. తెలుగుజాతి ఆత్మగౌరవానికి, ప్రగతికి ప్రతీక మన నందమూరి తారక రామారావు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా ఆయనకు ఘన నివాళిగా విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటారు. త్వరలోనే ఇక్కడ కూడా ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే మీ సంకల్పానికి నా పూర్తి మద్దతుంటుంది. తెలుగువారు ఎక్కడున్నా వారికి అండగా నిలవడమే మా బాధ్యత. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మీకు ఎంతో ఆప్తుడైన పయ్యావుల కేశవ్ ఆర్థిక మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఆయన మీకు నిరంతరం అందుబాటులో ఉంటారు. మీరు కూడా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నాను. మీ అభివృద్ధికి, సంక్షేమానికి మేము ఎల్లవేళలా అండగా ఉంటాం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, బళ్ళారి టీడీపీ నాయకులు రాము, అనూప్ కుమార్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.









చైతన్యరథం





రాయదుర్గంలో మంత్రి నారా లోకేష్‌కు అపురూప స్వాగతం లభించింది. రాయదుర్గం-బళ్లారి రోడ్‌లో మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సాంప్రదాయ నృత్యాలు, డప్పులతో ఘన స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువనేతను కలిసేందుకు ఉత్సాహం చూపించారు.




























## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# విజయమే మన లక్ష్యం

- కూటమి ఐక్యతను కాపాడండి..
- అనంతపురం అభివృద్ధి నా బాధ్యత..
- కష్టించే కార్యకర్తకు గుర్తింపు, గౌరవం
- మై టీడీపీ యాప్‌లో ఫీడ్‌బ్యాక్‌కు ప్రాధాన్యత
- రాయదుర్గం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్



రాయదుర్గం (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్ మండలం నల్లంపల్లి వద్ద నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### రాయదుర్గం ప్రజలకు ప్రేమ, పౌరుషం, అభిమానం ఎక్కువే

"విజయనగరం రాజుల మూడో రాజధాని రాయదుర్గం. రాయదుర్గం కోటలో ఎంత పౌరుషం ఉందో.. ఇక్కడి ప్రజల్లోనూ అంతే పౌరుషముంది. ఇక్కడ పట్టు చీరలు, జీన్స్ ఎంత ఫేమసో.. మీ ప్రేమ, అభిమానం, స్టైల్ కూడా అంతే ఫేమస్. అవన్నీ ఈరోజు ప్రత్యక్షంగా చూశాను. గత 11 ఎన్నికల్లో టీడీపీ కేవలం నాలుగుసార్లే గెలిచినా.. గెలుపోటములు పట్టించుకోకుండా రాయదుర్గం నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఓబుళాపురం గనుల పేరుతో అడ్డగోలుగా అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పుడు కమిటీ వేసి ప్రజల తరఫున పోరాడింది టీడీపీ. నాడు మనం చేసిన పోరాటానికి ఫలితంగా తాజాగా తీర్పు వచ్చింది. ప్రజల కోసం పోరాడింది.. ప్రజల తరఫున నిలబడింది తెలుగుదేశం పార్టీనే. మీ అందరి కష్టం, శ్రమతో 2024లో కాలవ శ్రీనివాసులుని 43 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నాం. పట్టుదల, క్రమశిక్షణతో నియోజకవర్గానికి నాయకత్వం వహిస్తున్న కాలవ శ్రీనివాసులు.. ఎప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి గురించే మాట్లాడుతుంటారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉంది. ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాయదుర్గం ప్రాంతంపై కూడా ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ.. ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తున్నారు. అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధితోపాటు రాష్ట్రానికి అవసరమైన అంశాలపైనా మాకు విలువైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు" అని తెలిపారు.

### కార్యకర్తలే పార్టీకి బలం

"ఈ రోజు మేము మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా వేదికపై కూర్చున్నామంటే దానికి ప్రధాన కారణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే. అహర్నిశలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ఎన్నో కేసులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా 2019-24 మధ్య కాలంలో దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు ఎదురైనా ఎత్తిన పసుపు జెండాను దించకుండా పార్టీ కోసం పోరాడారు. గొడ్డలి పార్టీ కుట్రలకు, అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం. అందుకే తెలుగుదేశం పార్టీ కార్యకర్తే అధినేత. దేశంలో మరే రాజకీయ పార్టీ కల్పించని విధంగా కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్న పార్టీ టీడీపీ. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటికే రూ.160 కోట్లు ఖర్చు చేశాం. కష్టపడి పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం కల్పించడమే మా లక్ష్యం" అని లోకేష్ స్పష్టం చేశారు.

### మైటీడీపీ యాప్‌లో మీ ఫీడ్ బ్యాక్ ఇవ్వండి.. పరిష్కరిస్తాను

"యువగళం పాదయాత్రలో కార్యకర్తలను కలిసినప్పుడు.. 'పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వండి.. మమ్మల్ని గుర్తించండి' అని చాలామంది కోరారు. అందుకే మైటీడీపీ యాప్‌ను తీసుకొచ్చాం. మీరు పాల్గొనే ప్రతి పార్టీ కార్యక్రమం, మీరు సొంతంగా చేపట్టే ప్రతి కార్యక్రమం పార్టీకి తెలియాలంటే మైటీడీపీ యాప్‌లో ఫీడ్ చేయండి. క్లస్టర్, యూనిట్, బూత్ సమావేశాల్లో మీరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను మేము చదువుతున్నాం. మీరు చెప్పే సమస్యలు, సూచనలు మాకు చేరడం లేదనే అపోహ వద్దు. కొత్త పెన్షన్లు, ఇళ్లు ఇవ్వాలని కార్యకర్తలే ఫీడ్‌బ్యాక్‌లో కోరారు. కొత్త పెన్షన్‌లు ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది. ఇలా మీరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే నేను నిర్ణయాలు తీసుకుంటాను. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు దక్కుతుంది. మీరు మమ్మల్ని వెతుక్కుంటూ రావాల్సిన అవసరం లేదు. మేమే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాం. కోటిమంది సభ్యులతో కూడిన కుటుంబం మనది. సముద్రంలాంటి ఈ కుటుంబంలో సమస్యలు సహజం. మనలో మనమే చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలి. ఎక్కడైనా మీ సమస్య పరిష్కారం కాకపోతే మా దగ్గరకు రండి. మీకు అండగా నేను ఉంటాను. కార్యకర్తల కోసం, పార్టీ కోసం ఎప్పుడూ ముందుండి పనిచేస్తాం" అని హామీ ఇచ్చారు.

### టీడీపీలో కార్యకర్తే అధినేత

"ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ నియోజకవర్గానికి వెళ్లినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అనంతరం కార్యకర్తలను కలవడానికే ప్రాధాన్యత ఇస్తారు. ప్రతి కార్యకర్తతో మాట్లాడి, ఫొటో దిగి, సమస్యలను తెలుసుకున్న తర్వాతే అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు. కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఇచ్చే విలువకు ఇదే నిదర్శనం. 2025 మహానాడులో ప్రవేశపెట్టుకున్న ఆరు శాసనాల్లో "కార్యకర్తే అధినేత" అనేది అత్యంత ముఖ్యమైనది. టీడీపీలో కార్యకర్తే అధినేత. అందుకే మహానాడు, అసెంబ్లీ, మండలి సహా పార్టీకి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో కార్యకర్తలు ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి వేదికను పంచుకుంటున్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తకు గుర్తింపు, గౌరవం కల్పించడం టీడీపీ బాధ్యత. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. పార్టీ కోసం ప్రాణాలు వదిలిన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు చట్టాన్ని సవరించి బిల్లు తీసుకొచ్చాం. వైసీపీ ఎమ్మెల్సీలు అడ్డుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరకు బిల్లును చట్టంగా చేసి చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాం. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పించిన కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన గౌరవానికి ఇదే నిదర్శనం" అని లోకేష్ పేర్కొన్నారు.

### అనంత అభివృద్ధి నా బాధ్యత

"ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట. మా కుటుంబాన్ని ఆశీర్వదించి గెలిపించిన ప్రజలు అనంతపురం జిల్లా ప్రజలు. నాడు ఎన్టీఆర్‌ని గెలిపించి అసెంబ్లీకి పంపించిన గొప్ప నేల ఇది. మా హరిమామను శాసనసభకు, పార్లమెంట్‌కు, మా ముద్దుల మామ బాలకృష్ణను మూడుసార్లు అసెంబ్లీకి పంపించిన ఘనత అనంతపురం ప్రజలది. ఈ అభిమానాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటాం. అహర్నిశలు మీ కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. అందుకే అనంతపురం జిల్లాకు ప్రత్యేక సంస్థలు, పరిశ్రమలు తీసుకొచ్చి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఇప్పటికే సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ప్రతిష్టాత్మకమైన ఫైటర్ జెట్ తయారీ సంస్థ కూడా అనంతపురం ప్రాంతానికి సొంతమైంది. ఏ రంగంలో అయినా ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. అదే పోటీతత్వం ఎమ్మెల్యేల మధ్య కూడా ఉండాలి. ఉరవకొండలో తయారయ్యే విండ్‌మిల్‌పై "మేడ్ ఇన్ ఉరవకొండ" అని మంత్రి కేశవ్ పెట్టుకుంటున్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గాలకు కంపెనీలు తీసుకురావాలి. తమ నియోజకవర్గానికి పేరు రావాలని పోటీతత్వంతో పనిచేయాలి" అని లోకేష్ కోరారు.

### రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

"రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్నాం. దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నాం. తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, చేనేత సేవ, మత్స్యకార సేవ, ఆటోవాలా సేవ వంటి కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఆర్థిక సహాయం అందిస్తున్నాం. పెన్షన్ల కోసం ఏటా రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తొలి సంతకం డీఎస్సీ ఫైల్‌పైనే చేశారు. వెంటనే దాన్ని కార్యాచరణలోకి తీసుకొచ్చి 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. ఎన్ని కేసులు వేసి అడ్డుకోవాలని చూసినా నియామకాలు పూర్తి చేశాం. కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశాం. 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. పరిశ్రమలను ఆకర్షిస్తూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నేడు పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. ఈ అభివృద్ధికి బ్రాండ్ చంద్రబాబు.

- (మిగతా వివరాలు 11లో)




## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# విజయమే మన లక్ష్యం

*(10వ పేజీ తరువాయి)*

గొడ్డలి పార్టీలో గొడ్డలి బ్యాచ్, ఫ్యాక్షనిస్టులు, దొంగలుంటారు కాబట్టే వారి ఆలోచనలు కూడా అలాగే ఉంటాయి. కానీ చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం చుట్టూనే ఉంటుంది. ఆ మార్పును మనమంతా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం" అన్నారు.

### గొడ్డలి పార్టీవి అన్నీ డ్రామాలే

"నేడు మనం గొడ్డలి పార్టీతో రాజకీయంగా పోరాడుతున్నాం. వారిలో వారే హత్యలు చేసుకుని.. ఆ నిందను మనపై వేసే నైజం వారిది. సొంత బాబాయిని హత్య చేసిన ఘటనలో ప్రొడక్షన్, డైరెక్షన్, ఫైనాన్స్ మొత్తం వాళ్లదే. 2019లో గొడ్డలి పార్టీకి చెందిన దొంగ పత్రికలో "నారాసుర రక్త చరిత్ర" అంటూ ఫొటో ప్రచురించి చంద్రబాబుపై నిందలు వేశారు. ఆ ప్రచారాన్ని చూసి బాబాయి కుటుంబ సభ్యులతోపాటు ప్రజలు కూడా నమ్మారు. కానీ ఇప్పుడు ఒక్కొక్కటిగా వాస్తవాలు బయటకు వస్తున్నాయి. తాజాగా వారి ఎంపీ ఇంట్లోనే నోట్ల కట్టలు బయటపడటం దీనికి మరో ఉదాహరణ. కోడి కత్తి డ్రామా.. గులకరాయి డ్రామా. గులకరాయి వ్యవహారమైతే మరో హైలైట్. టెన్నిస్ బాల్ కంటే వేగంగా తిరిగిన ఆ రాయి.. జగన్‌కు తగిలి కింద పడాల్సింది పోయి పక్కనే ఉన్న ఓ నటుడికి తగిలిందట. మరీ విచిత్రంగా ఆ నటుడు ఒకరోజు ఒకవైపు, మరోరోజు మరోవైపు కట్టుకట్టుకుని కనిపించాడు. 2019-24 మధ్య గొడ్డలి పార్టీ హయాంలో కల్తీ మద్యం కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో జరిగిన లిక్కర్ స్కామ్‌పై ప్రస్తుతం ఈడీ విచారణ కొనసాగుతోంది. పూర్తి ఆధారాలతో గొడ్డలి పార్టీ మాజీ మంత్రిని ఈడీ అరెస్ట్ చేస్తే.. దానిపై కూడా మనల్ని తప్పుబడుతున్నారు. ఈడీ కేంద్ర దర్యాప్తు సంస్థ.. మనం చెబితే అరెస్టు చేసే జేబు సంస్థ కాదు. గొడ్డలి పార్టీ నుంచి భవిష్యత్‌లో ఇంకా ఎన్ని డ్రామాలు చూడాల్సి వస్తుందో!" అని ఎద్దేవా చేశారు.

### పులివెందుల ప్రజల కోసమైనా జగన్ అసెంబ్లీకి రావాలి

"జగన్ ప్రెస్‌మీట్ పెడితే మనందరికీ పండగే. చంద్రబాబు ప్రెస్‌మీట్‌లో ఆయన చెప్పే విషయం ఏమీ తెలియని వారికి కూడా సులభంగా అర్థమయ్యేలా ఉంటుంది. కానీ మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీ, ఏపీపీఎస్సీకి తేడా తెలియదు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ రెండూ ఒకటేనంటారు. జగన్‌రెడ్డికి మరోసారి సవాల్ చేస్తున్నా. టైమ్, డేట్, లొకేషన్ నువ్వే ఫిక్స్ చేయి. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. అసెంబ్లీలోనూ ఎన్ని రోజులైనా చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. నా సవాల్‌ను స్వీకరించి ఎందుకు రావడం లేదు? ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా, ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదనే వాస్తవం బయటపడుతుందనే భయమా? ప్రెస్‌మీట్లు ఎందుకు.. అసెంబ్లీకి రా! పులివెందుల ప్రజలు నిన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారి సమస్యలను అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించడం లేదు? రెండేళ్లలో జగన్ అసెంబ్లీకి వచ్చింది ఒక్కసారి మాత్రమే. అది కూడా ప్రమాణ స్వీకారానికి వచ్చి వెళ్లిపోయారు. జగన్‌లా నేను కంచుకోటలో గెలిచిన వ్యక్తిని కాదు. 1988 తర్వాత టీడీపీ ఎప్పుడూ గెలవని మంగళగిరిలో తొలిసారి ఓడినా వెనక్కి తగ్గకుండా పోరాడి విజయం సాధించాను. కుప్పంలో పోటీ చేయమని చెప్పినా మంగళగిరిలోనే నిలబడి 91 వేల మెజార్టీతో గెలిచి ఆ విజయాన్ని చంద్రబాబుకి గిఫ్ట్‌గా ఇచ్చాను. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటున్నాను. నీకు కూడా చిత్తశుద్ధి ఉంటే.. పులివెందుల ప్రజల కోసమైనా అసెంబ్లీకి రా..!" అని సవాల్ విసిరారు.

### కూటమి ఐక్యతను కాపాడండి..

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే మన లక్ష్యం

"కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి కూటమిలో విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. జనసేన, బీజేపీ పేరుతో టీడీపీని తిడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలి. వాళ్ల ప్రచారాన్ని నమ్మి ఆవేశపడకుండా కూటమి ఐక్యతను కాపాడాలి. మనమంతా ఐక్యంగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి కూటమి బలాన్ని మరింత పెంచాలి" అని పిలుపునిచ్చారు.

### కణేకల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేసే బాధ్యత నాది

"మీ అభిమానానికి నేను ధన్యుడిని. యువగళం పాదయాత్రలో కణేకల్‌కు రాలేకపోయిన లోటు నేడు తీరిపోయింది. మీరు ఇచ్చిన ఘన స్వాగతం, చూపించిన ప్రేమ, అభిమానం ఎప్పటికీ మరిచిపోలేను. పట్టణ అధ్యక్షుడి ఆత్మీయ పలకరింపు నా గుండెను హత్తుకుంది. వీలైతే మీ ఇంటికి భోజనానికి వస్తాను. గతంలో కణేకల్‌కు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు పూర్తిస్థాయిలో జరగడం లేదు. కానీ కణేకల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేసే బాధ్యత నాది. నిధులు సమకూర్చే బాధ్యత మంత్రి కేశవ్‌ది. రెండేళ్లలో అడ్మిషన్లు పూర్తిస్థాయికి తీసుకెళ్లే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేది" అని అన్నారు. కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి, అనంతపురం పార్లమెంట్ ప్రెసిడెంట్ పూల నాగరాజు, అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్ చౌదరి, నియోజకవర్గ పరిశీలకులు బి గురప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


















బళ్లారిలోని జిందాల్ విజయ్‌నగర్ ఎయిర్ పోర్ట్‌లో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న కర్ణాటక మంత్రి నాగేంద్ర, ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూర రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉమర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు.



బళ్లారి మండలం కుడితినిలో మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన స్థానిక తెలుగు ప్రజానీకం, యువత, టీడీపీ అభిమానులు. స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు భారీ గజమాలతో సత్కారం. పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరిపిన యువత.

చైతన్యరథం



## కరవు నేలకు కృష్ణమ్మ పరుగులు

- మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర
- వెలిగొండ జలకళకు శ్రీకారం
- సాగు, తాగునీటికి శాశ్వత భరోసా
- ఆగస్టు 31న వెలిగొండ తొలిదశ ప్రారంభం
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 15.25 లక్షలమందికి తాగునీరు

కౌంట్ డౌన్ 6

# నల్లమల కొండల్లో ఇంజినీరింగ్ అద్భుతం!

- 18.8 కిలోమీటర్ల సొరంగ సాహసం..
- టైగర్ రిజర్వ్ గుండా సాగిన సొరంగాలు
- అమెరికా, జర్మనీ యంత్రాలతో అద్భుతం

*18.8 కిలోమీటర్ల జంట సొరంగాలు.. టైగర్ రిజర్వ్ మధ్యలో వన్యప్రాణులకు ఇబ్బంది లేని నిర్మాణం.. అమెరికా, జర్మనీనుంచి తెప్పించిన టీబీఎం యంత్రాలు.. వెలిగొండ ఇంజినీరింగ్ సాహసగాథ ఇది. వెలిగొండ కౌంట్‌డౌన్ సిరీస్‌లో మూడో కథనం కూడా. ప్రాజెక్టుకు అత్యంత గర్వకారణమైన అంశం -నల్లమల కొండల మధ్య సొరంగాల నిర్మాణమే. వెలిగొండ ప్రాజెక్టు ప్రత్యేకత దాని నీటి తరలింపు వ్యవస్థలోనే ఉంది. శ్రీశైలం జలాశయం ఎగువ ప్రాంతంలోని కొల్లం వాగు సమీపం నుంచి కృష్ణా నది వరద జలాలను మళ్లించి, నల్లమల కొండల గుండా సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు తరలించే విధంగా ప్రాజెక్టును రూపొందించారు. ఈ కొండలను దాటే మార్గం మరొకటి లేకపోవడంతో, సొరంగాల నిర్మాణం అనివార్యమైంది. ప్రాజెక్టు రూపకల్పనలో సుమారు 43.5 టీఎంసీ కృష్ణా వరద జలాలను వినియోగించాలన్నది లక్ష్యం.*

శ్రీశైలం జలాశయం నుంచి వచ్చే కృష్ణా జలాలను సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు తరలించాల్సి ఉంది. ఇందుకోసం రెండు సొరంగాలను నిర్మించాల్సి వచ్చింది. వీటి మొత్తం పొడవు సుమారు 18.8 కిలోమీటర్లు. ఇంత పొడవైన సొరంగాలను కొండల గర్భంలో తవ్వడం, దేశంలోని అత్యంత క్లిష్టమైన నీటిపారుదల నిర్మాణాల్లో వెలిగొండను ఒకటిగా నిలిపింది. సాధారణ రహదారి లేదా రైలు సొరంగాలతో పోలిస్తే, నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా లోపలి నిర్మాణం, లైనింగ్, వాలు (గ్రేడియంట్) కచ్చితత్వం చాలా కీలకం. ఇది సాధారణ సొరంగం తవ్వకంకంటే ఎన్నో రెట్లు జటిలమైన పని. సొరంగాల నిర్మాణం జరిగిన ప్రాంతం నాగార్జునసాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వు పరిధిలోకి వస్తుంది. ఇక్కడ నివసించే వన్యప్రాణుల జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్మాణం సాగడం ఈ ప్రాజెక్టులో అత్యంత విశేషమైన అంశం. కొండల పైభాగంలో కాకుండా, లోతైన సొరంగాల ద్వారా నీటిని తరలించే డిజైన్‌ను ఎంచుకోవడం వెనుక ఉన్న ప్రధాన కారణం కూడా ఇదే. అటవీ ఉపరితలంపై ఎలాంటి పెద్ద తవ్వకాలు, రహదారుల నిర్మాణం చేయకుండా, భూగర్భంలోనే మొత్తం పనులు నిర్వహించడం ద్వారా టైగర్ రిజర్వ్ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ఇంజినీర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు.

ఇంత భారీ, సవాలుతో కూడిన సొరంగాల తవ్వకానికి సంప్రదాయ పద్ధతులు సరిపోవు. అందుకే సొరంగ నిర్మాణం కోసం అమెరికా, జర్మనీ దేశాలనుంచి అత్యాధునిక టన్నెల్ బోరింగ్ మిషన్లను (టీబీఎం) దిగుమతి చేసుకున్నారు. ఈ భారీ యంత్రాలు రాతి పొరలను కోసుకుంటూ, అదే సమయంలో సొరంగం లోపలి గోడలకు లైనింగ్ వేస్తూ ముందుకు సాగుతాయి. కొండల్లోని రాతి నిర్మాణంలో వైవిధ్యం, భూగర్భ జలాల ఊటలు వంటి అనూహ్య పరిస్థితులను ఎదుర్కొంటూ ఈ యంత్రాలు మీటర్ల చొప్పున ముందుకు కదిలాయి.

### చిక్కుకుపోయిన టీబీఎం.. చివరకు విజయవంతమైన వెలికితీత

ప్రాజెక్టు తుది దశలో అతిపెద్ద సాంకేతిక సవాలు ఎదురైంది. సొరంగంలో 12వ కిలోమీటర్ వద్ద మెత్తని రాతి పొరల్లో సుమారు 1,900 మెట్రిక్ టన్నుల బరువున్న ఒక టీబీఎం యంత్రం చిక్కుకుపోయింది. యంత్రం నిలిచిపోయిన ప్రదేశంలో 61 మీటర్లు, ఆ తర్వాత 15.250 నుంచి 15.550 కిలోమీటరు వరకు మరో 300 మీటర్లు -మొత్తం 361 మీటర్ల మేర భూమి పొర బలహీనంగా, మెత్తగా ఉన్నట్టు గుర్తించారు. దీనిపై హైదరాబాద్‌కు చెందిన జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణులు పరిశీలించి, ఆ ప్రాంతాన్ని పటిష్టం చేసేందుకు ఇనుప రిబ్స్ ఉపయోగించాలని సూచించారు. ఈ సవాలును అధిగమించేందుకు జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగారు. సుమారు నాలుగు గంటల పాటు రాత్రంతా సొరంగంలోనే ఉండి యంత్రం వెలికితీత పనులను స్వయంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం టీబీఎం యంత్రాన్ని తొలగించే ప్రయత్నమే చేయలేదని, ఆ యంత్రాన్ని బయటకు తీయకపోతే సొరంగం నుంచి చుక్క నీరు కూడా రాదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. చివరకు నిరంతర శ్రమతో యంత్రాన్ని పూర్తిగా వెలికితీసి, బలహీన ప్రాంతాన్ని పటిష్టం చేసి, లైనింగ్ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఇలాంటి కీలక సాంకేతిక సవాళ్లను అధిగమిస్తూనే బృందాలు నిర్మాణాన్ని తుది దశకు చేర్చాయి.

### లైనింగ్, అనుబంధ నిర్మాణాలు

సొరంగాలు తవ్వడం మాత్రమే సరిపోదు. నీటి ప్రవాహాన్ని సజావుగా నిర్వహించేందుకు లోపలి గోడలకు పటిష్టమైన లైనింగ్ వేయాల్సి ఉంటుంది. మొదటి సొరంగం పూర్తి కాగా, రెండో సొరంగం తవ్వకం, లైనింగ్ పనులు కూడా చివరి దశకు చేరాయి. వీటికి తోడు హెడ్ రెగ్యులేటర్లు, అప్రోచ్ చానల్, ఫీడర్ కెనాల్ వంటి అనుబంధ నిర్మాణాలు కూడా సొరంగాల నుంచి నీటిని నల్లమలసాగర్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

### సీఎం చంద్రబాబు తపన

ఈ ఇంజినీరింగ్ సాహసగాథ వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత చొరవ, పట్టుదల స్పష్టంగా కనిపిస్తాయి. 1995లో ముఖ్యమంత్రిగా ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు రైతులు తనను సాగు, తాగునీరు ఇవ్వాలని కోరిన జ్ఞాపకాలను ఆయన పలు సందర్భాల్లో గుర్తు చేసుకున్నారు. “1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి.. 2026లో ప్రారంభిస్తున్నాను” అని ఆయన స్వయంగా పేర్కొనడం, ఈ ప్రాజెక్టుతో ఆయనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని తెలియజేస్తుంది. తొలి దశ పూర్తి చేసి ప్రారంభించేలా గత రెండేళ్లలోనే రూ.2,250 కోట్లు ఖర్చు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 50 శాతం వర్షపాతలోటు నమోదై, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు ఆశించిన నీరు చేరనప్పటికీ, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెలిగొండను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగినట్టు ఆయన స్పష్టం చేశారు. సొరంగం పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉండి సమీక్షించడం, అవసరమైతే రాత్రంతా సొరంగంలోనే ఉండి పనులను పర్యవేక్షించడం వంటివి ప్రభుత్వ యంత్రాంగం చూపిన నిబద్ధతకు నిదర్శనం.

### ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి సాహసాలు మరెన్నో

భారీ నీటి తరలింపు కోసం సొరంగాలు నిర్మించడం ప్రపంచవ్యాప్తంగా అరుదైన విషయమేమీ కాదు. అయితే ప్రతి ప్రాజెక్టుకూ దానికంటూ ప్రత్యేకమైన సవాళ్లుంటాయి. అమెరికాలో న్యూయార్క్ నగరానికి తాగునీరు అందించే డెలావేర్ ఆక్విడక్ట్ 137 కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే అతి పొడవైన నిరంతర సొరంగంగా నిలిచింది. ఇది 1937లో మొదలై పూర్తి కావడానికి 16 ఏళ్లు పట్టింది.

ఫిన్లండ్‌లోని పైజానె వాటర్ టన్నెల్ 120 కిలోమీటర్ల పొడవుతో హెల్సింకి నగర ప్రజలకు తాగునీరు అందిస్తుండగా, దీని నిర్మాణానికి పదేళ్లు పట్టింది. దక్షిణాఫ్రికా, లెసోతో దేశాల మధ్య నిర్మించిన లెసోతో హైలాండ్స్ వాటర్ ప్రాజెక్టు కూడా పర్వత ప్రాంతాల గుండా 32 కిలోమీటర్ల సొరంగం ద్వారా నీటిని తరలిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి దశాబ్దాల సమయం పట్టింది. చైనాలోని దహువోఫాంగ్ వాటర్ టన్నెల్ (85 కిలోమీటర్లు) పారిశ్రామిక అవసరాల కోసం నీటిని తరలించేందుకు నిర్మించారు. వీటితో పోలిస్తే వెలిగొండ సొరంగాల పొడవు తక్కువే అయినప్పటికీ, టైగర్ రిజర్వ్‌లాంటి అత్యంత సున్నితమైన వన్యప్రాణి ఆవాస ప్రాంతం గుండా, పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా నిర్మించడం అనేది ప్రపంచంలోని ఈ తరహా ప్రాజెక్టుల్లో వెలిగొండను ప్రత్యేకంగా నిలబెడుతుంది.

### వెలిగొండ సాహసం.. దేశానికే ఆదర్శం

అటవీ, వన్యప్రాణి ప్రాంతాల గుండా భారీ నీటిపారుదల మౌలిక సదుపాయాలను నిర్మించాల్సి వచ్చినప్పుడు, పర్యావరణాన్ని కాపాడుతూనే అభివృద్ధిని సాధించవచ్చని వెలిగొండ ప్రాజెక్టు నిరూపించింది. టైగర్ రిజర్వ్ మధ్య నుంచి 18.8 కిలోమీటర్ల సొరంగాలను, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి చేయడం అనేది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఒక ఇంజినీరింగ్, పర్యావరణ నమూనాగా నిలవనుంది. మూడు దశాబ్దాల పాటు సాగిన ఈ భూగర్భ యుద్ధం ఇప్పుడు తుది దశకు చేరింది. సొరంగాల గుండా త్వరలో కృష్ణమ్మ జలాలు స్వేచ్ఛగా ప్రవహించనున్నాయి.

***(రేపటి కథనంలో: సొరంగాల నుంచి వచ్చే జలాలు ఎక్కడ నిల్వ అవుతాయి? సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల గ్రామాల వద్ద నిర్మించిన నల్లమలసాగర్ రిజర్వాయర్ కథ.)***

# బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రన్న

- రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కల్పించిన చంద్రబాబు
- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లను పరిరక్షిస్తాం
- ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీలపై అంతులేని దమనకాండ
- జగన్ నేరాలకు బలిపశువులుగా బీసీ నేతలు
- చట్టప్రకారం చర్యలు తీసుకుంటే కక్ష సాధింపులంటూ పెడబొబ్బలు
- జగన్ పాలనలో టీడీపీ బీసీ నేతలకు తీవ్ర వేధింపులు, తప్పుడు కేసులు, జైళ్లు
- బీసీలపై కక్ష సాధిస్తున్నారని మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదు
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీకి ఉన్న చరిత్ర మరే రాజకీయ పార్టీకి లేదని స్పష్టం చేశారు. బీసీలపై కక్ష సాధింపు జరుగుతోందంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమన్నారు. అవినీతి, అక్రమాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తు సంస్థలు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే వాటిని బీసీలపై కక్షగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై, ముఖ్యంగా బలహీన వర్గాలకు సంబంధించిన అంశాలపై మాట్లాడేందుకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా తనకు బాధ్యత ఉందని భావించి ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### అధికారాన్ని అడ్డం పెట్టుకొని అవినీతి

సమాజానికి, ప్రజలకు హాని కలిగించే వ్యక్తిని క్రిమినల్‌గా పరిగణిస్తామని, అలాంటి వ్యక్తి రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వ్యవహరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలే నిదర్శనమన్నారు. 2004 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. తప్పులు చేసే వ్యక్తి తన తప్పులకు ఇతరులను బలిపశువులను చేసేలా వ్యవహరిస్తాడన్నారు. అలాంటి రాజకీయ సంస్కృతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే ప్రతినిధిగా ఉన్నారని విమర్శించారు. 2004లో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారనే కేసులను జగన్ రెడ్డి ఎదుర్కొంటున్నారన్నారు. ఆ అవినీతి వ్యవహారాల్లో ఐఏఎస్ అధికారులను, మంచి పేరున్న పారిశ్రామికవేత్తలను, సామాన్యులను కూడా బలి చేశారని ఆరోపించారు. పలువురిని జైలుకు పంపిన గతాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఆ తర్వాత ప్రజలకు మాయమాటలు చెప్పి, ఆచరణలో పెట్టలేని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి 2019లో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలోని ప్రకృతి వనరులను దోపిడీ చేశారని ఆరోపించారు. అధికారాన్ని ఉపయోగించుకోవడమే కాకుండా అమాయకులైన బలహీన వర్గాల మెడమీద కత్తి పెట్టి పాలన సాగించారని అన్నారు. అప్పట్లో జరిగిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా ఇప్పుడు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు.

### కక్ష సాధింపు ఎవరిది?

వైసీపీకి చెందిన బలహీన వర్గాల నాయకులు గత రెండు రోజులుగా గొంతు చించుకొని చంద్రబాబు నాయుడు, నారా లోకేష్.. బీసీలపై కక్ష కట్టారని మాట్లాడుతున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. తప్పులు చేసి, అవినీతి, అక్రమాలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కొని జైలుకు వెళుతుంటే దానిని బలహీన వర్గాలపై కక్షగా చిత్రీకరించడం సరికాదన్నారు. 2019–24 మధ్య బలహీన వర్గాలపై దమనకాండ జరిగిందని ఆరోపించారు. వైసీపీ నాయకులు బీసీల గురించి మాట్లాడే ముందు అప్పట్లో తమ ప్రభుత్వం బీసీ నాయకుల పట్ల ఎలా వ్యవహరించిందో గుర్తు చేసుకోవాలని సూచించారు.

### నాపై రెండుసార్లు కేసులు పెట్టి జైలుకు పంపారు

తనను రెండుసార్లు జైలుకు పంపించారని అచ్చెన్నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో బలమైన గొంతుకగా ఉన్న తనను కేసులు పెట్టి జైలుకు పంపిస్తే భయపడి ఇక ఎవరూ బయటకు వచ్చి మాట్లాడరనే ఉద్దేశంతోనే తనను వేధించారన్నారు. తనపై 80 రోజుల పాటు కేసు నడిపినా, తాను ఒక్క పైసా తీసుకున్నట్లు ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారన్నారు. ఆధారాలు లేకపోవడంతో ఆ కేసులన్నీ కొట్టివేశారని తెలిపారు. తాను చేసిన తప్పేమిటో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ధర్మాన ప్రసాద్‌కు సూటి ప్రశ్న

ధర్మాన ప్రసాద్ అప్పట్లో రెవెన్యూ మంత్రిగా ఉన్నారని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తాను తన గ్రామంలో, ఇంట్లో, కార్యాలయంలో ఉన్నానని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన వద్దకు వచ్చిన వారితో మీలో మీరు కూర్చొని రాజీ చేసుకొని ఏకగ్రీవం చేసుకోండి అని మాత్రమే చెప్పానని అన్నారు. తాను ఎవరినీ ప్రలోభపెట్టలేదని, ఎవరినీ బెదిరించలేదని,



ఎవరినీ బాధపెట్టలేదని స్పష్టం చేశారు. తాను చెప్పిన మాటలకు సంబంధించిన రికార్డు కూడా బయటకు వచ్చిందని, ఆ రికార్డులోనూ తనపై ఆరోపణలకు ఆధారం లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ అప్పటి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్ ఆదేశాలతో తనపై హత్యాయత్నం కేసు పెట్టి శ్రీకాకుళం జైలుకు పంపించారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ధర్మాన ప్రసాద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### బీసీ నాయకులపై కేసులు పెట్టలేదా?

కొల్లు రవీంద్రకు ఒక ఫోన్‌కాల్ వచ్చిందనే కారణంతో ఆయనపై హత్య కేసు పెట్టి జైలుకు పంపారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. యనమల రామకృష్ణుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, అయ్యన్నపాత్రుడిపై అత్యాచారం కేసు పెట్టారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో బలహీన వర్గాల నాయకులు ఏ విధంగా బలయ్యారో వైసీపీ నాయకులు గుర్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు తమ కుటుంబాలకు సంబంధించిన వ్యవహారాల్లో దర్యాప్తు జరుగుతుంటే దానిని కక్ష సాధింపులుగా చెప్పడం సరికాదన్నారు.

### కారుమూరి అరెస్టుతో సంబంధం లేదు

వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును ప్రస్తావించిన అచ్చెన్నాయుడు, ఆయన్ను అరెస్టు చేసింది రాష్ట్ర ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు చేసి చర్యలు తీసుకుందని తెలిపారు. కారుమూరి కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నిధులు చేరినట్లు దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ఈడీ విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే దానిని బలహీన వర్గాలపై కక్షగా ఎలా చెబుతారని ప్రశ్నించారు. మాజీ మంత్రి జోగి రమేష్‌పై మద్యం వ్యవహారాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తు జరిగి అరెస్టు చేసినా దానిని కూడా చంద్రబాబు, లోకేష్‌కు ఆపాదించడం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రయత్నమని విమర్శించారు.

వైసీపీ నాయకులు తమ కుటుంబ వ్యవహారాల్లో తలెత్తిన సమస్యలను చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు ఆపాదిస్తూ విమర్శలు చేయడాన్ని అచ్చెన్నాయుడు తీవ్రంగా తప్పుబట్టారు. చంద్రబాబు, లోకేష్ తమ రాజకీయ ప్రత్యర్థుల కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే సంస్కృతి కలిగిన వారు కాదన్నారు.

### బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు..

స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినా, దేశంలోనూ రాష్ట్రంలోనూ అనేక రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా బలహీన వర్గాలను ఓటు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభ్యున్నతిపై వాస్తవంగా ఆలోచించి కార్యక్రమాలు అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత బలహీన వర్గాలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అవకాశాలు పెరిగాయని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీని సొంత పార్టీగా భావిస్తున్నాయన్నారు.

### బీసీల సంక్షేమానికి ప్రాధాన్యం

బలహీన వర్గాల రిజర్వేషన్లు, అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం, స్వయం ఉపాధి వంటి అంశాల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయని అచ్చెన్నాయుడు తెలిపారు. 2014–19 మధ్య బలహీన వర్గాల సంక్షేమానికి స్వర్ణయుగం లాంటి కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. బీసీలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 2014లో తాను బీసీ మంత్రిగా ఉన్న సమయంలో ప్రతి నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల చొప్పున 175 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. బీసీల సంప్రదాయ కులవృత్తులను ప్రోత్సహించేందుకు ఆదరణ పథకం కింద పనిముట్లు అందించామని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రభుత్వం మారిన తర్వాత లబ్ధిదారులకు అందించాల్సిన పరికరాలను గోదాముల్లోనే ఉంచి తుప్పు పట్టించారని ఆరోపించారు.

### నాడు 54 బీసీ కార్పొరేషన్లకు నిధులు నిల్?

వైసీపీ ప్రభుత్వం 54 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని ప్రకటించిందని, అయితే వాటికి నిధులు ఇచ్చారా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఒక్కో కార్పొరేషన్‌కు ఒక్క పైసా అయినా కేటాయించారా, కనీసం కూర్చోవడానికి కుర్చీలు అయినా ఇచ్చారా అని నిలదీశారు. బీసీలకు మంత్రులు, ఉపముఖ్యమంత్రులు ఉన్నారని చెప్పినా వారికి స్వేచ్ఛ ఉందా, మాట్లాడే అవకాశం ఉందా..అని ప్రశ్నించారు.

వైసీపీ పాలనలో రాష్ట్రంలోని కీలక ప్రాంతాలను కొంతమంది వ్యక్తులకు అప్పగించి బీసీలకు స్వేచ్ఛ లేకుండా చేశారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఉత్తరాంధ్ర, గుంటూరు–కృష్ణా, ప్రకాశం నుంచి నెల్లూరు ప్రాంతాలు, రాయలసీమ వంటి ప్రాంతాల్లో

(తరువాయి 15లో..)



చైతన్యరథం

# జూడాల స్టైపెండ్‌పై జగన్‌ది అప్పుడో మాట..ఇప్పుడో మాట

- **అధికారంలో ఉన్నప్పుడు 15 శాతం పెంపు పూర్తిగా అనుచితమన్న జగన్ రెడ్డి**
- **ఆ మేరకు నవంబరు, 2022లో వైసీపీ ప్రభుత్వం మెమో జారీ**
- **తమిళనాడు, కేరళ తరహాలో 3 నుంచి 4 శాతం పెంచడం సబబు అని స్పష్టం చేసిన జగన్**
- **నేడు సమ్మె చేస్తున్న జూడాలపట్ల మొసలికన్నీరు**
- **జగన్ పై మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు వెర్రివాళ్లు.. తానేం చెప్పినా నమ్ముతారనే ధోరణి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిలో అంతకంతకూ పెరిగిపోతోందని ... జూనియర్ డాక్టర్ల(జూడాల) సమ్మెపై జగన్ రెడ్డి తాజా వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. జూడాల స్టైపెండ్ పెంపుపై జగన్ రెడ్డి ఆలోచనలకు అద్దంపడుతూ అప్పటి ప్రభుత్వం 2022 నవంబరులో జారీచేసిన మెమో గురించి మంత్రి గుర్తు చేశారు. అప్పట్లో వైకాపా ప్రభుత్వం జారీ చేసిన అధికారిక మెమోలో స్టైపెండ్ పెంపు విషయంలో జూడాల డిమాండ్ అనుచితమని, 15 శాతం పెంపునకు భిన్నంగా ఏడాదికి 3 నుంచి 4 శాతం పెంచడం సబబు అని స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని మరిచిపోయి నేడు జూడాలపై జగన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని మంగళవారంనాడు ఒక ప్రకటనలో మంత్రి దుయ్యబట్టారు. జూడాల సమ్మె, వైద్య సేవలకు సంబంధించిన కొన్ని ఇతర అంశాలపై సోషల్ మీడియాలో తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలను సోదాహరణంగా మంత్రి తిప్పికొట్టారు.

**జగన్ మెమోలో ఏముంది?**

జూడాల స్టైపెండ్ పెంపు విషయంలో జగన్ అంతరంగాన్ని అప్పటి ప్రభుత్వం 28.11.2022న జారీ చేసిన మెమోలో స్పష్టంగా ఆవిష్కరించింది. మెమోలో పేర్కొన్న ప్రకారం..

21/10/2022న ప్రభుత్వం జారీచేసిన జీఓ నెంబరు 827 ద్వారా జూడాల స్టైపెండ్‌ను 1/1/2022 నుంచి 15 శాతం పెంచడం జరిగింది. 17.12.2009న జారీచేసిన జీఓ 287లో జూడాల స్టైపెండ్‌ను 15 శాతం పెంచాలని అప్పటి ప్రభుత్వం పేర్కొన్నా.. ఆ పెంపు కేవలం ఆరేళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇకముందు 15 శాతం స్టైపెండ్ పెంపును నిలుపుదలచేసి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా స్టైపెండ్ పెంపును పరిశీలించాలి. 15 శాతం స్టైపెండ్ పెంపు అనేది అత్యుత్తమైన ప్రజారోగ్య సేవలు అందిస్తున్న తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని స్టైపెండ్ కంటే చాలా ఎక్కువ. ఈ రెండు రాష్ట్రాలు ఏడాదికి 3 శాతం లేదా 4 శాతం మేర మాత్రమే జూడాల స్టైపెండ్ పెంచాలని నిర్ణయించి, అమలు చేస్తున్నాయి. ఈ మొత్తాదులో పెంపు కానీ లేక భారత ప్రభుత్వం నిర్ణయించే వార్షిక డీఏ ఆధారంగా కానీ జూడాల స్టైపెండ్ పెంపునకు ప్రమాణంగా తీసుకోవాలి.. ఇది నాటి జగన్ ప్రభుత్వం మెమోలో పేర్కొన్న విషయం.

**కాదనగలవా జగన్?**

స్టైపెండ్ పెంపు విషయంలో జూడాల డిమాండ్ పూర్తిగా అనుచితమంటూ నవంబరు, 2022లో తన ప్రభుత్వమే రూపొందించిన మెమో.నెంబరు.1834189/సి1/2022ని కాదనగలవా అని మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్‌రెడ్డికి సవాల్ విసిరారు. స్టైపెండ్ పెంపు విషయంలో తన ఆలోచనను అప్పట్లో ప్రభుత్వ మెమో ద్వారా స్పష్టంచేసిన జగన్ రెడ్డి, ఆ వాస్తవాన్ని విస్మరించి ప్రస్తుత జూడాల సమ్మె విషయమై ప్రజలను తప్పుదోవ పట్టించడానికి దిగజారారని.. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఇది తగదని మంత్రి విమర్శించారు. జూడాల డిమాండ్ పట్ల జగన్ రెడ్డి నిజమైన సానుభూతి ఉంటే 2022లో తన దృక్పథాన్ని స్పష్టం చేస్తూ మెమో రూపొందించడంపై మొదట జూడాలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ రాజకీయ దిగజారుడుతనం రాష్ట్ర ప్రజలపట్ల జగన్ రెడ్డికి ఏ మాత్రం గౌరవంలేదని వెల్లడిస్తోందని మంత్రి అన్నారు.

**కూటమి ప్రభుత్వం సానుకూల వైఖరి**

ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించే జూడాలపట్ల కూటమి ప్రభుత్వానికి సానుకూల వైఖరి ఉందని.. వారికి పక్క రాష్ట్రాలతో పోల్చి గౌరవ ప్రదమైన స్టైపెండును చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టంచేశారు. ఆ మేరకు ఇంటర్న్‌లు, పీజీలు, ఇతర జూడాలకు రాష్ట్రంలో చెల్లిస్తోన్న స్టైపెండును పక్క రాష్ట్రాలతో పోల్చి తగుమేరకు స్టైపెండును పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. దరిమిలా.. ఇంటర్న్‌ల స్టైపెండులో 10% పెంపు, ఇతరుల స్టైపెండును 3% పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ-వాస్తవాలు**

కూటమి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో అమలు చేస్తోన్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం నిర్వీర్యమైపోతోందని నిరంతరం అబద్ధాలు వల్లెవేస్తోన్న జగన్ రెడ్డిని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఆక్షేపిస్తూ వాస్తవాలు వెల్లడించారు. జగన్ ఐదేళ్లపాలనలో సగటున ఏడాదికి 8,20,577 మంది మాత్రమే లబ్ధిపొందగా.. కూటమి ప్రభుత్వ హయాంలో ఇది 74% పెరిగి వార్షిక లబ్ధిదారుల సంఖ్య 14,27,488 కి పెరిగిందని మంత్రి వెల్లడించారు. జగన్ హయాంలో నగదు రహిత ఉచిత వైద్య సేవల కోసం సగటున సంవత్సరానికి రూ.2,316 కోట్లు నమోదు కాగా.. కూటమి ప్రభుత్వ పాలనలో 64% పెరిగి, రూ.3,804 కోట్లకు చేరిందని ఆయన తెలిపారు వాస్తవ చెల్లింపుల విషయంలో జగన్ ప్రభుత్వం సగటున సంవత్సరానికి రూ.1,987 కోట్లు నిధులు మాత్రమే విడుదల చేయగా ఇది కూటమి ప్రభుత్వ పాలనలో 60% పెరిగి, రూ.3,168 కోట్లకు పెరిగిందని మంత్రి వివరించారు. ఈ వాస్తవాలకు భిన్నంగా.. జగన్ నిత్య అసత్యాలు ప్రజల విచక్షణ పట్ల ఆయనకు ఏ మాత్రం గౌరవం లేదని వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

**ఇతర అంశాలు-వాస్తవాలు**

నాడు-నేడు పథకం కింద వైద్య రంగం రూపురేఖలు మార్చివేశానని జగన్‌రెడ్డి నిత్యం అసత్యాలు పలుకుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. 17 నూతన వైద్య కళాశాలల నిర్మాణాలకు రూ.8,480 కోట్ల ఖర్చును మంజూరు చేయగా అందులో జగన్ కేవలం 17% మాత్రమే ఖర్చుచేశారన్నారు. అదేవిధంగా అప్పటికే సేవలు అందిస్తున్న 11 పాత వైద్య కళాశాలల అభివృద్ధి కోసం రూ.3,370 కోట్ల ఖర్చును ఆమోదించి, కేంద్ర ప్రభుత్వం పీజీ సీట్ల పథకాన్ని ప్రారంభించేంత వరకు జగన్ ఒక రూపాయి కూడా ఖర్చుచేయలేదని, కేంద్ర ప్రభుత్వం పథకం కింద ఈ మొత్తంలో రాష్ట్ర వాటాగా జగన్ ప్రభుత్వం కేవలం రూ.73 కోట్లు మాత్రమే విడుదల చేసిందని మంత్రి వెల్లడించారు.

**వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నాం**

ఐదేళ్ల జగన్ పాలనలో రాజకీయ జోక్యం, అరాచకాలు, అక్రమాలు, క్రమశిక్షణ, బాధ్యతారాహిత్యంతో అస్తవ్యస్తమైన ప్రజారోగ్య వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిన పెడుతోందని.. ఈ దిశగా సాగుతోన్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి సత్యకుమార్ తెలిపారు. జూడాల విషయంలో కూటమి ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని జగన్ చేసిన వ్యాఖ్యను మంత్రి ఖండించారు. జూడాల స్టైపెండు పెంపు డిమాండ్ ను అనుచితమంటూ తన ప్రభుత్వ మెమోలో పేర్కొన్న మాజీ సీఎం జగన్ రెడ్డి చెంపలేసుకుని, ప్రజలకు, జూడాలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి సత్యకుమార్ డిమాండ్ చేశారు.

# బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రన్న

**(14వ పేజీ తరువాయి..)**

ఆధిపత్య వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. బీసీలు కనీసం చిన్న పని కూడా స్వేచ్ఛగా చేసుకోలేని పరిస్థితిని గత ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇప్పుడు అదే నాయకులు బీసీల హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

**ఎన్టీఆర్‌తోనే బీసీ రిజర్వేషన్లకు శ్రీకారం**

స్వాతంత్ర్యం అనంతరం 1982 వరకు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు లేవని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 1984లో నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. 1985లో మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత మండల అధ్యక్షులు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీల్లో బీసీలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం లభించిందని అన్నారు. బీసీలకు ఈ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.

**34 శాతానికి పెంచిన చంద్రబాబు**

1994-95లో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణలు చేసిన తర్వాత 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని అచ్చెన్నాయుడు తెలిపారు. అప్పటివరకు ఉన్న 20 శాతం రిజర్వేషన్లు బీసీల జనాభాకు సరిపోవని భావించి వాటిని 34 శాతానికి పెంచారని పేర్కొన్నారు. 1995, 2001, 2009, 2013 సంవత్సరాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు 34 శాతం రిజర్వేషన్లతోనే జరిగాయని తెలిపారు. ఆ తర్వాత కూడా బీసీ రిజర్వేషన్లు కొనసాగాయని గుర్తు చేశారు.

**24 శాతానికి ఎందుకు తగ్గించారు?**

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించారో ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. 1994-95లో ఏర్పడిన చట్టం ప్రకారం 34 శాతం రిజర్వేషన్లు కొనసాగుతున్నప్పుడు, దానిని సవరించకుండా కేవలం జీవో ద్వారా రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారని ఆరోపించారు. దీని వల్ల బీసీలకు సుమారు 16 వేల రాజకీయ పదవులు దూరమయ్యాయని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసిన తర్వాత కనీసం సుప్రీంకోర్టుకు వెళ్లే ప్రయత్నం కూడా అప్పటి ప్రభుత్వం చేయలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. బీసీల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, ఆ విషయంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు.

**పాత చట్టం ప్రకారమే రిజర్వేషన్ల కోసం జీఓ**

ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా ఎలాంటి రిజర్వేషన్ల చట్టాన్ని తీసుకురాలేదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 1994-95లో ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం రద్దు కాలేదని, అందులో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని తెలిపారు. ఆ చట్టం అమల్లోనే ఉన్నందున దాని ప్రకారమే ప్రభుత్వం జీవో జారీ చేసి ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. బీసీలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల్లో వారికి రాజకీయ అధికారాన్ని అందించాలన్న ప్రయత్నాలను కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు, మైనారిటీలకు ఉన్న హక్కులు యథాతథంగా కొనసాగుతాయని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిచేసి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోందని, దీనికి ఎవరూ అడ్డంకులు సృష్టించవద్దని కోరారు.

బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో కేసులు వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టులో న్యాయపోరాటం చేస్తోందని అచ్చెన్నాయుడు తెలిపారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీలు తెలివైనవారని, వాస్తవాలను అర్థం చేసుకున్నారని, తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ ప్రభుత్వాలు బీసీల కోసం చేస్తున్న ప్రయత్నాలను గుర్తిస్తున్నారని తెలిపారు.

**రెడ్‌బుక్‌పై విమర్శలకు సమాధానం**

నారా లోకేష్ ప్రస్తావిస్తున్న రెడ్‌బుక్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలను అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే దానిని కక్షగా ఎందుకు భావిస్తున్నారని ప్రశ్నించారు.

తాను బహిరంగంగానే మాట్లాడుతున్నానని, తన మాటల్లో తప్పు ఉంటే వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు సవాల్ చేశారు. తాను కూడా వారి సమాధానానికి తిరిగి సమాధానం ఇస్తానని అన్నారు. ప్రజలు అమాయకులు కాదని, వాస్తవాలను అర్థం చేసుకునే స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు.

**బీసీల పునాదులపైనే టీడీపీ ఆవిర్భావం :**

తెలుగుదేశం పార్టీ పుట్టుకే బలహీన వర్గాల పునాదులపై జరిగిందని అచ్చెన్నాయుడు అన్నారు. బీసీలకు అవకాశం వచ్చిన ప్రతిసారీ న్యాయం చేయడమే ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ విధానమని పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం కూడా బీసీలకు నష్టం జరగకుండా, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. పరిపాలనలో బీసీలకు భాగస్వామ్యం, స్వేచ్ఛ, నిర్ణయాధికారం కల్పిస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో మాదిరిగా బీసీలను కేవలం పదవులకు పరిమితం చేసి, నిర్ణయాధికారం లేకుండా చేసే పరిస్థితి తమ ప్రభుత్వంలో ఉండదని స్పష్టం చేశారు.

బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో చంద్రబాబు నాయుడు ముందుంటారని అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన బీసీల రాజకీయ సాధికారత ప్రయాణాన్ని చంద్రబాబు మరింత ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.

# చంద్రబాబు రాయలసీమ ముద్దుబిడ్డ

- ఆయన హయాంలోనే సీమకు పూర్వ వైభవం
- ఐదేళ్ల పాలనలో సీమకు జగన్ తీరని ద్రోహం
- నేడు గొడ్డలి పార్టీ నేతల మొసలి కన్నీరు
- కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధి బాధ్యత తీసుకుంటాం
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

మంత్రాలయం (చైతన్యరథం): శ్రీ కృష్ణదేవరాయల కాలంలో రతనాలసీమగా వెలుగొందిన రాయలసీమకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు, నాడు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుడితే, నేడు చంద్రబాబు నాయుడు కొనసాగించి పూర్తి చేస్తున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. మంగళవారం కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో మంత్రుల అవుట్ రీచ్ కార్యక్రమంలో మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న రాయలసీమకు సాగునీరు, తాగునీరు ఇవ్వడం ద్వారా అభివృద్ధి చేస్తే సస్యశ్యామలమవుతుందని అన్న ఎన్టీఆర్ యోచించారన్నారు. అందులో భాగంగానే హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, గోరకల్లు, గండికోట వంటి రిజర్వాయర్లకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే, నేడు చంద్రబాబు నాయుడు వాటిని పూర్తి చేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు న్యాయం చేసిన ముఖ్యమంత్రుల్లో నాడు అన్న ఎన్టీఆర్ అయితే నేడు చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు.

### సీమకు జగన్ చేసింది సున్నా

కాగా వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు రాయలసీమ గురించి మొసలి కన్నీరు కారుస్తూ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ వద్ద ధర్నా చేయడం దారుణమన్నారు. 2019 ఎన్నికల్లో రాయలసీమలో మొత్తం 52 సీట్లకు గాను, 49 సీట్లు వైసీపీని గెలిపిస్తే, ఈ రాయలసీమకు ఆ గొడ్డలి పార్టీ ఏం చేసిందని నిలదీశారు. 2014-19 తెదేపా హయాంలో రాయలసీమలోని నీటిపారుదల ప్రాజెక్టులకు మొత్తం 12 వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు రామానాయుడు చెప్పారు. కాగా గొడ్డలి పార్టీ ఐదేళ్ల హయాంలో కేవలం రెండు వేల కోట్లు ఖర్చుపెట్టినట్లు విమర్శించారు. రాయలసీమ గురించి గానీ, రాయలసీమ సాగునీరు గురించి గానీ, తాగునీరు గురించి గానీ మాట్లాడే నైతిక అర్హత గొడ్డలి పార్టీకి ఉందా అని రామానాయుడు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఈ రెండేళ్లలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు మొత్తం 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే అందులో 50శాతం రాయలసీమలోని 4 జిల్లాలకు కేటాయించినట్లు ఆయన చెప్పారు. అలాగే రాయలసీమ ప్రాంతానికి శ్రీశైలం, తుంగభద్ర గుండెకాయ లాంటివని మంత్రి అన్నారు. ఈ రెండు రిజర్వాయర్లలో నీరు ఉంటేనే రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు పనిచేస్తాయని చెప్పారు. అలాంటి శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని సీడబ్ల్యూసీ హెచ్చరించినా లపుడు అధికారంలో ఉన్న గొడ్డలి పార్టీ నేత జగన్మోహన్ రెడ్డికి చీమకుట్టినట్లయినా లేదని, పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి



ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు కి 203 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేసినట్లు చెప్పారు.

అలాగే రాయలసీమకు ఎంతో కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టు వైపు జగన్మోహన్ రెడ్డి కన్నెత్తి చూడలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 19 వ నెంబరు గేటు కొట్టుకుపోతే, కర్ణాటక ప్రభుత్వం సైతం చేతులెత్తేసింది అన్నారు. అటువంటి క్లిష్ట తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ నుంచి కన్నమ నాయుడు ని పంపించి ఆ గేటుని సరి చేయడం ద్వారా మొత్తం తుంగభద్ర పరివాహక ప్రాంతంలోని పంటలను కాపాడిన చరిత్ర మన ప్రభుత్వానిదే అన్నారు. అంతటితో వదిలేయకుండా తుంగభద్ర డ్యాం శాశ్వత పటిష్టానికి మొత్తం 33 గేట్లను మార్చి ఇటీవల ముగ్గురు ముఖ్యమంత్రులతో ప్రారంభోత్సవం జరుపుకున్న సంగతి అందరికీ తెలుసని రామానాయుడు చెప్పారు.

### జగన్ ధ్యాసంతా దోపిడీపైనే

కడప జిల్లాకు .. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు నీరు ఇవ్వాలంటే గోరకల్లు రిజర్వాయర్‌ను పటిష్టం చేయాలి. అలాంటి గోరకల్లు రిజర్వాయర్ కి నిధులు కేటాయించలేని చేతకాని పార్టీ గొడ్డలి పార్టీ అని .. ఆ పార్టీ రాయలసీమకు అవసరమా అని రామానాయుడు ప్రశ్నించారు. గోరకల్లు రిజర్వాయర్ కు రూ.60కోట్లు నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. రాయలసీమకు అత్యంత ప్రతిష్టాకరమైన.. హంద్రీనీవా సుజల స్రవంతి చిత్తూరు, అనంతపూర్, కర్నూలు జిల్లాలకు ప్రాణప్రదమని .. దానిని పూర్తి చేసి కుప్పం వరకు నీరిచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని రామానాయుడు చెప్పారు. వైకాపా గొడ్డలి పార్టీ హంద్రీనీవాకు సంబంధించి తట్టెడు మట్టి తీయకపోగా కరెంట్ బిల్లులు సైతం ఎగ్గొట్టి పోయిందన్నారు. ఎంతసేపు ఎక్కడ ఏ వనరులు ఉన్నాయి.. వాటిని ఎలా లూటీ చేద్దాము అనే ఆలోచనలు తప్ప రాయలసీమ మేలు కోసం చేసిన పని ఏదీ లేదన్నారు. రాయలసీమ ముద్దుబిడ్డ ఎవరంటే ఆ గౌరవం కేవలం చంద్రబాబు నాయుడుకి మాత్రమే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏం చేసింది అనే విషయాన్ని మనం చెప్పడం కాదు.. వైకాపాకు చెందిన ఆ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఆ పార్టీ సమావేశంలోనే చెప్పిన దాన్ని బట్టి రాయలసీమ ప్రజలందరూ అర్థం చేసుకున్నారన్నారు. మన పార్టీ ఏ ముఖం పెట్టుకుని ప్రజలు దగ్గరికి వెళ్లాలని ఆయన సొంత పార్టీని నిలదీసిన రోజు గొడ్డలి పార్టీ నేతలందరూ బిత్తరపోయారన్నారు.

అలాగే కరువు పీడిత ఫ్లోరైడ్ బాధిత ఉమ్మడి ప్రకాశం జిల్లా కు సంబంధించి వెలిగొండ ప్రాజెక్టు మూడు దశాబ్దాల కల. గతంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్ట్‌ను ఈ నెల 31 మనం ఆయన చేతుల మీదుగానే ప్రారంభించుకోబోతున్నాం. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఇరిగేషన్ రంగానికి ఎంతో ప్రాధాన్యతనిస్తోందని రామానాయుడు అన్నారు.

### బీసీల పార్టీ టీడీపీ

అందువల్ల భవిష్యత్తులో కూడా మన కూటమి ప్రభుత్వానికి మీ అందరూ మద్దతు పలకాల్సిన అవసరం, ఆశీస్సులు అందజేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.. మంత్రాల నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి కి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. బీసీ అంటేనే తెలుగుదేశం.. తెలుగుదేశం అంటేనే బీసీ అని అనేకసార్లు రుజువు చేసిన ఘనత మన పార్టీదే అన్నారు. మొన్ననే.. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పెంచి వారి పట్ల గౌరవాన్ని ప్రభుత్వం చాటుకుందన్నారు. కాగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 34 శాతం రిజర్వేషన్లు బీసీలకు అనవసరం అంటూ 24 శాతానికి కుదించారని, అలాంటి నాయకుడు బీసీలకు అవసరమా అని ప్రశ్నించారు. బీసీలకు మోసం చేసి చరిత్రహీనుడిగా జగన్మోహన్ రెడ్డి మిగిలి పోయాడని రామానాయుడు విమర్శించారు. స్థానిక సంస్థల్లో 16 వేల పదవులను జగన్మోహన్ రెడ్డి వల్ల బీసీలు నష్టపోయినట్లు ఆయన వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఈ నియోజకవర్గానికి సంబంధించి రాఘవేంద్ర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

కర్నూలు పశ్చిమ ప్రాంతానికి సంబంధించి గురు రాఘవేంద్ర ప్రాజెక్టుని పూర్తి చేసే బాధ్యత తాను, ఈ నియోజవర్గ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి తీసుకుంటామని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. 1600 కోట్లు రూపాయల ఖర్చు కాగల వేదావతిని 2029కి పూర్తి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. అలాగే గుండ్రేవుల, ఆర్డీఎస్, రాజోలు బండ డైవర్షన్ ఈ రెండు కూడా ఈ ప్రాంతానికి చాలా చాలా అవసరం అని మంత్రి చెప్పారు. అంతర్రాష్ట్ర వివాదం ఉన్న నేపథ్యంలో వీటిని పరిష్కరించే బాధ్యత, ప్రభుత్వం తీసుకుందని మంత్రి రామానాయుడు చెప్పారు. కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం, భావితరాల భవిష్యత్తు కోసం కృత నిశ్చయంతో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని మీరంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నాలెడ్జ్ హబ్‌గా అమరావతి

- డిసెంబర్ చివరికి క్వాంటం కంప్యూటింగ్ భవనం పూర్తి
- జనవరిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభిస్తాం
- క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిని నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసిన తరహాలో అమరావతిని క్వాంటం కంప్యూటింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అమరావతిలో నిర్మిస్తున్న క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణ పనులను మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్వాంటం వ్యాలీ మిషన్‌లో భాగంగా సుమారు 45,216 చదరపు అడుగుల విస్తీర్ణంలో క్వాంటం కంప్యూటింగ్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవన నిర్మాణంలో ప్రధాన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. క్వాంటం ల్యాబ్ కోసం ప్రత్యేకమైన నిర్మాణ సాంకేతికతను వినియోగిస్తున్నామని మంత్రి తెలిపారు. 'రూమ్ వితిన్ రూమ్' కాన్సెప్ట్‌తో ల్యాబ్‌ను రూపొందిస్తున్నామని చెప్పారు. భూమి నుంచి వచ్చే సీస్మిక్ వైబ్రేషన్స్, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్, తదితర శబ్దాలు క్వాంటం కంప్యూటింగ్ పరికరాల పనితీరుపై ప్రభావం చూపకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం జర్మన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.

క్వాంటం చిప్‌లను అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలకు చల్లబరచేందుకు హీలియం కంప్రెసర్లు, క్రయోజెనిక్ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్ వంటి అధునాతన వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా డ్యూయల్ యాక్టివ్ ఫీడర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినా మరో ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రిడ్ నుంచి వచ్చే హార్మోనిక్ డిస్టర్బెన్స్‌లను నియంత్రించేందుకు కే 13 రేటెడ్ ఐసోలేషన్ ట్రాన్స్‌ఫార్మర్లు వినియోగిస్తున్నామని చెప్పారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌ను కూడా అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు.

### డిసెంబర్ చివరి నాటికి పూర్తి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన దిశానిర్దేశం మేరకు డిసెంబర్ చివరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రస్తుతం ప్రధాన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ఎంఈపీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్) పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 15 నాటికి ఎల్అండ్‌టీ సంస్థ ఎంఈపీ పనుల కోసం భవనాన్ని అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిసెంబర్ చివరి నాటికి భవనాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసే ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం జనవరిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలను ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

### క్వాంటం వ్యాలీలో రెండు భారీ టవర్లు

క్వాంటం కంప్యూటింగ్ భవనం పక్కనే రెండు భారీ టవర్లను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. ఒక్కో టవర్ 48 అంతస్తులతో, 202 మీటర్ల ఎత్తు ఉండేలా డిజైన్ చేసినట్లు చెప్పారు. రెండు టవర్లకు కలిపి సుమారు 37 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచామని, ఎల్-1 కూడా ఖరారైనట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో సైబర్ టవర్స్ ద్వారా వివిధ కంపెనీలు, సంస్థలకు స్థలాన్ని అందించిన విధంగానే అమరావతిలోని క్వాంటం వ్యాలీ టవర్లలోనూ స్టార్టప్‌లు, టెక్నాలజీ సంస్థలు, వివిధ కంపెనీలను ఆకర్షించి వారికి అవసరమైన స్పేస్ అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ సైబర్ టవర్స్ తరహాలోనే కాకుండా, అంతకంటే మెరుగైన స్థాయిలో క్వాంటం వ్యాలీ టవర్లను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి నారాయణ తెలిపారు.

క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ సంస్థలను అమరావతికి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. అమరావతిని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, క్వాంటం కంప్యూటింగ్ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో నిలపడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జనవరిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

### పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో..

# ఏపీ,యూకే ప్రభుత్వాల కీలక ఒప్పందం

- **ప్రపంచ స్థాయి నివాస యోగ్య నగరంగా అమరావతి**
- **అభివృద్ధిలో యూకే నైపుణ్యం, సాంకేతిక సహకారం**
- **మునిసిపాలిటీల్లో రూ.40 వేల కోట్ల మౌలిక వసతుల పనులకు ప్రపంచస్థాయి సాంకేతికత వినియోగం**
- **మీడియాకు వెల్లడించిన మంత్రి నారాయణ**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధిని అంతర్జాతీయ నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర మౌలిక వసతులతో మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాల్లో దీర్ఘకాలిక సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం మంగళవారం అమరావతిలో కుదిరింది. వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, యూకే ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ గవర్నమెంట్ పార్ట్‌నర్‌షిప్స్ డిప్యూటీ డైరెక్టర్ చాజ్ వాలియా ఒప్పందంపై సంతకాలు చేశారు. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ నాయకత్వంలో ఏపీ ప్రతినిధి బృందం, యూకే ప్రతినిధి బృందం కార్యక్రమంలో పాల్గొన్నాయి.

**అమరావతితో పాటు రాష్ట్ర పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం**

ఈ భాగస్వామ్యంలో అమరావతి కీలక సహకార రంగంగా నిలవనుంది. ఆధునిక, సుస్థిర, పర్యావరణహిత, మెరుగైన కనెక్టివిటీతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి యూకే నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం మరింత బలం చేకూర్చనుంది. అమరావతితో పాటు రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఈ సహకారం ఉపయోగపడనుంది. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, తదితర ప్రాథమిక మౌలిక వసతులను మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు టెండర్లు పిలిచి అమలు చేస్తున్నామని మంత్రి పి. నారాయణ తెలిపారు. ఈ పనుల్లో యూకేకు చెందిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ విధానాలను వినియోగించడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు.

**నాలుగు ప్రధాన రంగాల్లో సహకారం**

ఆంధ్రప్రదేశ్-యూకే భాగస్వామ్యం ప్రధానంగా మౌలిక వసతుల ప్రణాళిక, సుస్థిర పట్టణాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ-ఆవిష్కరణలు, సమగ్ర పట్టణ రవాణా వ్యవస్థలపై కొనసాగనుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాజెక్టుల ప్రణాళిక, ప్రాధాన్యత క్రమం, ఆర్థిక సాధ్యాసాధ్యాల అంచనా, పెట్టుబడులకు అనుకూలమైన బిజినెస్ కేసుల రూపకల్పన, ప్రాజెక్ట్ డిజైన్, ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్, అమలు వంటి అంశాల్లో ఇరు ప్రభుత్వాలు కలిసి పనిచేయనున్నాయి. రాష్ట్రంలోని నగరాలను మెరుగైన అర్బన్ స్ట్రక్చర్‌తో స్మార్ట్, లివబుల్ సిటీలుగా తీర్చిదిద్దేందుకు యూకే నైపుణ్యాన్ని వినియోగించుకోనున్నారు. సుస్థిర పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆధునిక పట్టణ ప్రణాళిక, సమర్థవంతమైన మౌలిక వసతుల రూపకల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

**అమరావతి అభివృద్ధిలో యూకే నైపుణ్యం**

అమరావతి అభివృద్ధిలో యూకే సంస్థలతో ఇప్పటికే ఏర్పడిన అనుసంధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. లండన్‌కు చెందిన ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ సంస్థ అమరావతి ప్రభుత్వ సముదాయంలోని అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాల రూపకల్పనలో భాగస్వామ్యం కావడం ఇరు పక్షాల మధ్య ఉన్న సహకారానికి ఉదాహరణగా నిలుస్తోంది. అమరావతి తదుపరి దశ అభివృద్ధిలో పట్టణ ప్రణాళిక, సుస్థిర మౌలిక వసతులు, పట్టణ రవాణా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రాజెక్టుల రూపకల్పన, అమలు తదితర రంగాల్లో యూకే నైపుణ్యాన్ని మరింతగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. అమరావతి రివర్‌ఫ్రంట్, పట్టణ పునరుద్ధరణ, మిశ్రమ వినియోగ అభివృద్ధి వంటి రంగాల్లోనూ అంతర్జాతీయ అనుభవాన్ని వినియోగించుకునే అవకాశాలు ఉన్నాయి.

**ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం**

సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, ఆవిష్కరణలకు ఈ ఒప్పందంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ (ఐటీఎస్), బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీఐఎం), డిజిటల్ ట్విన్స్, ఆధునిక నిర్మాణ సాంకేతికతలు, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ) వంటి రంగాల్లో సహకారం అందించనున్నారు.

యూకేలోని వివిధ సంస్థల అత్యుత్తమ నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, బెస్ట్ ప్రాక్టీసెస్‌ను రాష్ట్రానికి తీసుకురావడం ద్వారా ప్రభుత్వ సంస్థల సామర్థ్యాన్ని పెంచడం, నిపుణుల మధ్య జ్ఞాన మార్పిడిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణ రవాణా వ్యవస్థలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఏపీ-యూకే కలిసి పనిచేయనున్నాయి. మెట్రో రైలు, బస్సు వ్యవస్థలు, విమానాశ్రయాల అనుసంధానం, పాదచారుల మౌలిక వసతులు, డేటా ఆధారిత రవాణా ప్రణాళిక వంటి అంశాలపై సహకారం కొనసాగనుంది. దీని ద్వారా పట్టణాల్లో కనెక్టివిటీ మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

**పెట్టుబడుల సమీకరణకు అవకాశాలు**

మౌలిక వసతుల ప్రాజెక్టులకు కొత్త ఆర్థిక నమూనాలు, పెట్టుబడుల సమీకరణ అవకాశాలను కూడా ఈ ఒప్పందం కల్పిస్తుంది. అర్హత కలిగిన ప్రాజెక్టులకు నిర్దేశిత ఆర్థిక అర్హతలు, డ్యూ డిలిజెన్స్, యూకే కంటెంట్, తదితర నిబంధనలకు లోబడి యూకే ఎక్స్‌పోర్ట్ ఫైనాన్స్ (యూకేఈఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం పొందే అవకాశాలను పరిశీలించవచ్చు.

ఈ సందర్భంగా పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, యూకే డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ అండ్ ట్రేడ్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మరింత మెరుగ్గా అభివృద్ధి చేయడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నగరాలను లివబుల్ సిటీలుగా, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయడానికి యూకే సహకారం అందించనుందని తెలిపారు. బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్, సస్టైనబుల్ సిటీస్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇంటిగ్రేటెడ్ అర్బన్ మొబిలిటీ వంటి రంగాల్లో ప్రత్యేకంగా సహకారం అందనుందని చెప్పారు. యూకేలోని వివిధ కంపెనీల అత్యుత్తమ విధానాలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం, ప్రపంచస్థాయి టెక్నాలజీ, బెస్ట్ ప్రాక్టీసెస్‌ను రాష్ట్రంలో అమలు చేయడం ఈ భాగస్వామ్యం ద్వారా సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. లండన్‌కు చెందిన నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ అమరావతి ఐకానిక్ టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు డిజైన్‌లో భాగస్వామ్యం కావడం ఇప్పటికే ఉన్న సహకారానికి నిదర్శనమన్నారు. యూకేలో ఉన్న అత్యుత్తమ నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునేందుకు ఈ ఒప్పందం మరింత అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు యూకే ప్రతినిధులు ముందుకు వచ్చారని, యూకే డిప్యూటీ హై కమిషనర్, బిజినెస్ విభాగం డైరెక్టర్ జనరల్ సహా ప్రతినిధులు అమరావతికి వచ్చి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకే యూకే ప్రభుత్వంతో చర్చలు జరిపి ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోని టాప్ ఫైవ్ సిటీల్లో ఒకటిగా అమరావతిని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి లక్ష్యంలో భాగంగా ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానం, బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అమరావతి అభివృద్ధిలో వినియోగించుకోవడమే లక్ష్యమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, వాటర్ సప్లై, సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, తదితర రంగాల్లో పెద్ద ఎత్తున పనులు చేపట్టామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన పనులను చేపట్టామని, యూకే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే ఈ పనులను మరింత మెరుగైన ప్రమాణాలతో పూర్తి చేసే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీఆర్డీఏ కమిషనర్ విజయ రామరాజు, ఏపీసీఆర్డీఏ అదనపు కమిషనర్ రాహుల్, ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యూకే ప్రతినిధి బృందంలో దక్షిణాసియా ట్రేడ్ కౌన్సిలర్ మార్క్ బిర్రెల్, డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, నేషనల్ లీడ్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రిషికేష్ చందా, సౌత్ ఇండియా రీజినల్ హెడ్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రోహిత్ చంద్రగిరి, గవర్నమెంట్ పార్ట్‌నర్‌షిప్స్ డిప్యూటీ డైరెక్టర్ చాజ్ వాలియా పాల్గొన్నారు.

# మంత్రాలయంలో మంత్రులకు ఘన స్వాగతం

మంత్రాలయం (చైతన్యరథం): కర్నూలు జిల్లా మంత్రాలయంలో నిర్వహించిన మినిస్టర్స్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జోనల్ ఇంచార్జి శ్రీనివాస రెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, అబ్జర్వర్ కె. హరి, తదితరులకు మంగళవారం మంత్రాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

అనంతరం మంత్రులు మంత్రాలయ రాఘవేంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబుధేంద్ర తీర్థ స్వామీజీ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.

**పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్ ఆవిష్కరణ**

అనంతరం రచ్చుమర్రి గ్రామంలోని విజయ్ గృహంలో 100 శాతం సబ్సిడీతో ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్‌ను మంత్రులు ఆవిష్కరించారు. సౌర విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ పొదుపుతో పాటు ప్రజలకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు.

**స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం**

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. ఈసారి అత్యధిక గ్రామాల్లో టీడీపీ జెండా ఎగరాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

**లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.11 కోట్ల నిధులు**

మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.11 కోట్ల నిధులు మంజూరు చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



హామీ ఇవ్వడం పట్ల ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి లక్ష్మన్న, బీజేపీ ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కూటమి నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ ఇంచార్జులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు ముమ్మరం

- 15 కోస్ట్‌గార్డ్ నౌకలు, నాలుగు హెలికాప్టర్లతో విస్తృత సెర్చ్ ఆపరేషన్
- మయన్మార్, బంగ్లాదేశ్ సముద్ర అధికారులకు సమాచారం.. ఎలక్ట్రానిక్ నిఘా కొనసాగింపు
- డైమండ్ హార్బర్, సుందర్‌బన్స్ పరిసరాల్లోనూ గాలింపు విస్తరణ
- మత్స్యకారులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు అన్ని అవకాశాలను వినియోగిస్తున్నాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





అమరావతి (చైతన్యరథం): అమలాపురం ప్రాంతానికి చెందిన గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం చేపట్టిన గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో భారత తీర రక్షక దళం(ఐసీజీ), నౌకాదళం, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో విస్తృత సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ బాలయోగి మంగళవారం కేంద్ర రక్షణ మంత్రిని కలిసి గల్లంతైన మత్స్యకారుల కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలపై చర్చించిన అనంతరం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భారత తీర రక్షక దళాన్ని మరింత అప్రమత్తం చేసిందని మంత్రి తెలిపారు. ఐసీజీ ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఆపరేషన్స్) ఆదేశాల మేరకు కోల్‌కతాలోని తూర్పు, ఈశాన్య కమాండ్లను కూడా కార్యాచరణలోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. గాలింపు పరిధిని విస్తరించి, ఆపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సమీప సముద్ర జలాల్లో ఉన్న 15 ఐసీజీ నౌకలు, నాలుగు హెలికాప్టర్లను మంగళవారం రంగంలోకి దించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. మెరైన్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ (ఎంఆర్‌సీసీ) ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ నిఘా ఏకకాలంలో కొనసాగుతోందన్నారు. గల్లంతైన పడవకు సంబంధించిన సమాచారం లేదా ఆచూకీ లభించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని మయన్మార్, బంగ్లాదేశ్ సముద్ర అధికారులను కూడా అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

పడవ విదేశీ జలాల్లోకి కొట్టుకుపోయి ఉండవచ్చనే అవకాశంతో పాటు, ఇంజిన్‌లో సాంకేతిక లోపం కారణంగా సముద్రంలో ఎక్కడైనా నిలిచిపోయి ఉండవచ్చన్న కోణంలోనూ భారత తీర రక్షక దళం పరిశీలన జరుపుతోందని మంత్రి వివరించారు. ఎంఆర్‌సీసీ చేపడుతున్న ఎలక్ట్రానిక్ నిఘాతో పాటు వివిధ సముద్ర అధికారుల నుంచి అందుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. సముద్ర ప్రవాహాలు, గాలుల దిశ, వేగం, వాతావరణ పరిస్థితులతో పాటు మత్స్యకారులు సాధారణంగా చేపల వేటకు వెళ్లే మార్గాలను పరిగణనలోకి తీసుకుని గాలింపు కొనసాగిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. డైమండ్ హార్బర్, సుందర్‌బన్స్‌తో పాటు పరిసర సముద్ర ప్రాంతాల్లోనూ సెర్చ్ ఆపరేషన్‌ను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటోందని అచ్చెన్నాయుడు చెప్పారు. గల్లంతైన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మంత్రి కోరారు.

# ఎన్నిక ఏదైనా అరాచకాలే జగన్ రెడ్డి విధానం

- వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికల్లో దౌర్జన్యాలు మరిచి నేడు సుద్దులు
- కూటమి హయాంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తాం
- సీఎం చంద్రబాబు సుపరిపాలనకు ఎన్నికల్లో బ్రహ్మరథం ఖాయం
- విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



అమరావతి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన రాగానే వైకాపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. తాడేపల్లిలో నిర్వహించిన సమావేశంలో జగన్ మాట్లాడిన మాటలు ఆయన నిరాశ, నిస్పృహలను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉండగా ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తామంటూ స్వయంగా జీవో జారీ చేసిన జగన్, అప్పట్లో పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చింపేసి, భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యాలతో ఏకగ్రీవాలు చేయించుకున్నారని గుర్తుచేశారు. ఏకగ్రీవమైన పంచాయతీలకు నిధులు ఇస్తామని చెప్పి నయాపైసా ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర వైకాపా ప్రభుత్వానిదని, ఈ విషయాన్ని స్వయంగా ఆ పార్టీ సర్పంచులే చెబుతున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు 'ఏకగ్రీవాలు చేయకపోతే టికెట్లు ఇవ్వను' అని బెదిరించిన జగన్, నేడు 'పోటీ చేయకపోతే భవిష్యత్తులో సీట్లు ఇవ్వను' అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ మండిపడ్డారు. ప్రజాస్వామ్యం తన చేతుల్లోనే ఉందన్నట్లు వ్యవహరించడం సరికాదని, ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతోనైనా జగన్‌కు జ్ఞానోదయం కావాలన్నారు. వైకాపా మాదిరిగా దౌర్జన్యాలకు తావులేకుండా ఎన్డీయే కూటమి పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలోనే పనిచేస్తుందని తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ పెద్దల నాయకత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి, ప్రజలు మెచ్చిన అభ్యర్థులకే టికెట్లు కేటాయిస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పన శరవేగంగా సాగుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాలను చూసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులకు ప్రజలు భారీ మెజారిటీతో పట్టం కట్టడం ఖాయమని కలిశెట్టి ధీమా వ్యక్తం చేశారు.

**గ్రామ వికాసానికి బాటలు**

గత 2014-19 టీడీపీ హయాంలో సుమారు 25 వేల కిలోమీటర్ల మేర రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం జరిగితే, 2019-24 వైకాపా ఐదేళ్ల పాలనలో కేవలం 1,800 కిలోమీటర్లు మాత్రమే నిర్మించారని కలిశెట్టి విమర్శించారు. కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని వదిలేసిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రుల సమష్టి నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమించి, ఈ రెండేళ్లలోనే దాదాపు 4 వేల కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్మాణం పూర్తి చేసి గ్రామ వికాసానికి బాటలు వేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తన హయాంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తే, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛను మొత్తాన్ని రూ.1,000 పెంచి రూ.4 వేలు అందిస్తోందని గుర్తుచేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల చేతికి పెన్షన్ అందిస్తుండటంతో గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విజయనగరం పర్యటనకు ప్రజలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ఈ స్పందనే నిదర్శనమని, రానున్న రోజుల్లో విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికల్లోనూ కూటమి భారీ విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. పులివెందుల ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ప్రెస్ మీట్ల ద్వారా తప్పుడు ఆరోపణలు చేయడం జగన్‌కే చెల్లిందని ఎద్దేవా చేశారు. దేశంలోనే అత్యంత సీనియర్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడిపై అన్‌పార్లమెంటరీ భాషలో విమర్శలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ పూర్తి సమయం బెంగళూరులో గడుపుతూ, అప్పుడప్పుడు తాడేపల్లికి వచ్చి ప్రజలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దౌర్జన్యాలు, బెదిరింపులకు తావులేకుండా నిబద్ధతతో కూడిన ప్రజాస్వామ్య పాలన అందించడమే తెలుగుదేశం, ఎన్డీయే కూటమి విధానమని స్పష్టం చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నట్లుగా రాబోయే 15 ఏళ్ల పాటు ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, వార్డు మెంబర్ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు ప్రజలు ఎన్డీయే పక్షానే నిలబడటానికి సిద్ధంగా ఉన్నారని ఎంపీ కలిశెట్టి తెలిపారు.

**జగన్ శాశ్వతంగా బెంగళూరుకే..**

ఐదేళ్ల వైకాపా పాలనలో స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను దారి మళ్లించి పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. గ్రామాల్లో కనీసం వీధి దీపాలు వేయలేని, కాలువలు శుభ్రం చేయలేని దుస్థితికి కారణమైన జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటూ నాయకులకు దిశానిర్దేశం చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారం కోల్పోయాక మరోలా మాట్లాడటం జగన్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని చేసే ప్రెస్ మీట్లు, తీసుకునే నిర్ణయాలు ప్రజలను ఏమాత్రం మెప్పించలేకపోతున్నాయని, సొంత పార్టీ నాయకులే భవిష్యత్తుపై అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జగన్ శాశ్వతంగా బెంగళూరుకే పరిమితం కాక తప్పదని స్పష్టం చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంపై వారు ప్రశంసలు కురిపిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పూర్తిగా అట్టడుగుకు చేరిన రాష్ట్రాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ అనుభవం, దార్శనికతతో కేవలం రెండేళ్లలోనే తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చారని కేంద్ర పెద్దలే కొనియాడుతున్నారని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమష్టి నాయకత్వంలో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందన్నారు.

**బీసీలపై మొసలి కన్నీరు**

బీసీలపై జగన్ మొసలికన్నీరు కారుస్తున్నారని, వారిని అణచివేసేందుకు గత ప్రభుత్వంలో ప్రయత్నించిన చరిత్ర ప్రజలకు గుర్తుందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే ప్రాణమని, వారికి ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం, ప్రాధాన్యత కల్పించింది చంద్రబాబు నాయుడేనని స్పష్టం చేశారు. బీసీలకు, టీడీపీకి మధ్య ఉన్న భావోద్వేగ బంధాన్ని ఎవరూ వేరు చేయలేరన్నారు. గ్రామ స్థాయి నుంచి కార్పొరేషన్ల వరకు ఏ ఎన్నికలు జరిగినా పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని, వాటన్నింటిలోనూ ప్రజల ఆశీస్సులతో ఎన్డీయే కూటమి అభ్యర్థులే భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని ఎంపీ కలిశెట్టి స్పష్టం చేశారు.

# బతుకుదెరువు కోసం వెళితే సొంతూళ్లో భూమి కబ్జా

- అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారులు
- తాతల నాటి మిలటరీ పట్టా భూమి నిషేధిత జాబితాలోకి..
- రూ.6 లక్షలు తీసుకుని, అడిగితే చంపుతామని బెదిరింపులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీయూఎఫ్ అండ్ ఐడీ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



అమరావతి (చైతన్యరథం): తమ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా దుర్గి మండలం ఓబులేశునిపల్లె గ్రామానికి చెందిన బోల్నేడి రామకృష్ణ టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు విన్నవించుకున్నారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ (ఏపీయూఎఫ్ అండ్ ఐడీ) కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

ఈ సందర్భంగా రామకృష్ణ అర్జీ ఇచ్చి.. తా ను బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానన్నారు. తమ స్వగ్రామంలో తనకు, తమ అన్నయ్యకు కలిపి 3 ఎకరాల 30 సెంట్ల (3.30 ఎకరాలు) వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి తమ వద్ద అన్ని అసలైన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ తమ భూమిలోకి తమను అడుగుపెట్టనివ్వకుండా, పంట వేసుకోకుండా తీవ్రంగా అడ్డుపడుతోంది. అంతేకాకుండ తమ పొలంలో దౌర్జన్యంగా తానే పంట వేసుకుంటూ బెదిరింపులకు దిగుతోంది. దీనిపై ప్రశ్నిస్తే... తన వద్ద పాస్ పుస్తకం ఉందని చెబుతూ బెదిరిస్తోంది. తమ వద్ద చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండగా, ఆమె వద్దకు పాస్ పుస్తకం ఎలా వచ్చిందో, రెవెన్యూ రికార్డుల్లో ఏం జరిగిందో సమగ్రంగా విచారించాలని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం జంగిటివారిపల్లె గ్రామానికి చెందిన కొండేటి క్రిష్ణయ్య విజ్ఞప్తి చేస్తూ..చియ్యవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 49 లో 3.74 ఎకరాలు, సర్వే నెం. 50 లో 4.56 ఎకరాలు, సర్వే నెం. 48/3 లో 4.82 ఎకరాలు, సర్వే నెం. 48/6 లో 5.37 ఎకరాలు మొత్తం 22 ఎకరాల భూమిలో తమ తాత కొండేటి నరసయ్య కాలం నుండి తాము మామిడి మొక్కలు నాటుకుని, తోటను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఈ భూములను 2010వ సంవత్సరంలోనే అప్పటి రాజంపేట ఆర్డీవో ప్రభుత్వ భూములుగా ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అయితే తమ గ్రామానికి చెందిన జంగిటి సుబ్బయ్య, గుగ్గిళ్ళ వెంకటయ్య అనే వ్యక్తులు ఆ భూమిని తాము కొనుగోలు చేశామంటూ తమపై తప్పుడు కేసులు పెడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా రెవిన్యూ అధికారులు కూడా వారికే కొమ్ముకాస్తున్నారు. ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న తమ తోటలోని మామిడి కాయల కాపును అక్రమంగా జంగిటి సుబ్బయ్య, గుగ్గిళ్ళ వెంకటయ్యలకు అప్పగించి కోయించారు. సదరు భూములు ప్రభుత్వ భూములని ఫారం-1, ఫారం-2, ఫారం-7 నోటీసులు ఇచ్చి బోర్డు కూడా పెట్టారు. ఒకవేళ అవి ప్రభుత్వ భూములే అయితే, నిబంధనల ప్రకారం మామిడి పంటకు వేలం ఎందుకు నిర్వహించలేదు? ప్రభుత్వ ఖజానాకు ఎందుకు జమ చేయలేదు? అని ప్రశ్నిస్తే అధికారులు సమాధానం దాటవేస్తున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం నడిమికెల్ల గ్రామానికి బత్తుల గోపాలకృష్ణ అర్జీ ఇచ్చి..తమ కుటుంబం సుమారు 70 ఏళ్లుగా తమ గ్రామంలోనే నివసిస్తోందన్నారు. ఆ కాలంలోనే ప్రభుత్వం ద్వారా మిలటరీ కోటాలో తమ తాతలకు పట్టా నెం. 137, సర్వే నెం. 53-1బీ లో సుమారు 2.50 ఎకరాల భూమి చట్టబద్ధంగా రిజిస్టర్ అయ్యింది. అప్పటినుండి తమ తాతలు, తండ్రులు, తాము నిరంతరం సాగు చేసుకుంటూ ప్రభుత్వానికి క్రమం తప్పకుండా శిస్తులు కూడా చెల్లిస్తున్నాము. దీనికి సంబంధించిన అన్ని అసలైన దస్తావేజులు తమ వద్ద భద్రంగా ఉన్నాయి. అయితే, గత ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే సమయంలో అకారణంగా సెక్షన్ 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారు. ఆన్‌లైన్ రికార్డుల్లో 1-బీ తొలగించి 22ఏ అని చూపిస్తుండటంతో రెవెన్యూ అధికారులను, వీరఘట్టం తహశీల్దార్‌ను సంప్రదిస్తే.. 22 ఏలో ఉండటం వల్ల తామేమీ చేయలేమంటున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు

ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన సీతమహాలక్ష్మీ విజ్ఞప్తి చేస్తూ.. తాము వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమ కాలనీకే చెందిన ఒక మహిళ తనను నమ్మించి, తన ఇంటి నిర్మాణ పనుల కోసం మోసపూరిత మాటలతో విడతలవారీగా రూ.6 లక్షలు తీసుకుంది. ఇందులో నేరుగా తీసుకున్న రూ.3 లక్షలకు ప్రామిసరీ నోటు ఇవ్వగా, తన వద్ద ఉన్న చిట్టీలో 5 పాటలు పాడుకుని మరో రూ.3 లక్షలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన సంతకాలు, ప్రామిసరీ నోట్లు తన వద్ద భద్రంగా ఉన్నాయి. ఆమె దాదాపు రూ.50 లక్షల వ్యయంతో భారీ భవనాన్ని నిర్మిస్తూ, తమ కాలనీలో తనలాగే పలువురి వద్ద నుంచి ఇంటి నిర్మాణం పేరుతో లక్షలాది రూపాయలు అప్పుగా తీసుకుంది. ఇటీవల డబ్బులు తిరిగి ఇవ్వాలని వారి ఇంటికి వెళ్లి అడగగా... డబ్బులు ఇచ్చేది లేదని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ ఆమె, ఆమె భర్త తీవ్ర దుర్భాషలాడారు. అంతేకాకుండా, తనపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

గుంటూరుకు చెందిన పాతూరి నీరజ విజ్ఞప్తి చేస్తూ..ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామం పరిధిలోని సర్వే నంబర్లలో తమకు మొత్తం 25 ఎకరాల 33 సెంట్ల రిజిస్టర్డ్ భూమి ఉందని తెలిపారు. ఈ భూమిని తన భర్త దివంగత కాకి విజయభాస్కర్ 08.03.2011న చట్టబద్ధంగా విక్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేశారు. తన భర్త మరణానంతరం, తమకు సంతానం లేకపోవడంతో ఆ ఆస్తికి తానే ఏకైక చట్టబద్ధమైన వారసురాలిని. ఆ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు కోసం బల్లికురవ తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలుమార్లు అర్జీలు సమర్పించాను. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం కింద కూడా దరఖాస్తు చేసుకున్నాను. అయినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా, పాస్ పుస్తకాలు మంజూరు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం గండవరం గ్రామానికి చెందిన ఉంకసాల సుందరయ్య విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమకు 1.06 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. అయితే ఇటీవల భూమిని సర్వే చేసిన సమయంలో భూమిలో ఏకపక్షంగా రెండు సెంట్ల తగ్గించి తీవ్ర అన్యాయం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన బోయ గోవిందమ్మ అర్జీ ఇచ్చి..తమ గ్రామ పరిధిలోని సర్వే నెం. 170 లోని 1.13 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం తమ నాన్నమ్మకు డి-పట్టా కింద మంజూరు చేసిందన్నారు. తన భర్త (లేట్ బోయ గిడ్డయ్య) మరణానంతరం తమ కుటుంబానికి ఆ 1.13 ఎకరాల వ్యవసాయ పొలమే ఏకైక జీవనాధారంగా మారింది. తమకు ఇతర ఎలాంటి ఆస్తులు లేవు. అయితే, ఇటీవల రికార్డులను పరిశీలించగా తమ సాగు భూమిని నిషేధిత జాబితా అయిన సెక్షన్ 22 ఏ (1)లో చేర్చినట్లు చూపిస్తోంది. ఈ సమస్య పరిష్కారం కోసం గత కొన్ని నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరుకు చెందిన ఆలపాటి సావిత్రి విజ్ఞప్తి చేస్తూ.. తమ అత్తమామల ఆస్తిని తమ చినమామ, అత్తయ్యలు గతంలో అక్రమంగా కాజేయాలని చూశారని తెలిపారు. ఆ ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తమ పేరు మీదే ఉన్నాయి. ఆ సమయంలో తమ అత్తమామలకు రూ.6 లక్షలు చెల్లించి, ఇవ్వాల్సిన మిగతా రూ.9 లక్షలు ఇస్తామని, అది అద్దెకు సంబంధించిన వ్యవహారమని తమ చినమామ, అత్త కాగితం కూడా రాసిచ్చారు. కానీ ఇప్పుడు తాము తమ స్వంత ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు వెళ్లగా... రౌడీలను పెట్టి తమపై దాడి చేసి కొట్టించేందుకు ప్రయత్నించారు. న్యాయం చేయాలని కోరుతూ ఎస్పీ, కలెక్టర్ వద్దకు వెళ్లినా ఫలితం లేకపోయింది. అంతేకాకుండా, న్యాయస్థానంలో సివిల్ కేసు వేసినప్పటికీ గత మూడేళ్లుగా తమ లాయర్లను సైతం ప్రలోభపెట్టి వారివైపు తిప్పుకున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనంతపురం జిల్లా కంబదూరు మండలం పి. వెంకటంపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 666-2లో 5 ఎకరాల 6 సెంట్ల భూమిని ప్రభుత్వం 1971వ సంవత్సరంలోనే తమ కుటుంబానికి మంజూరు చేసిందన్నారు. అప్పటి నుండి ఈ భూమి నిరంతరం తమ సాగు అనుభవంలోనే ఉంది. అయితే తమ సాగులో ఉన్న ఈ భూమిని తమ గ్రామానికి చెందిన వడ్డే వెంకటేశులు, వడ్డే లక్ష్మీదేవి అనే వ్యక్తులు అక్రమ మార్గాల్లో వారి పేర్ల మీద పట్టా చేయించుకున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం అడపాలబైలు గ్రామానికి చెందిన వి. దొరస్వామి శెట్టి విజ్ఞప్తి చేస్తూ..తమ నలుగురు సోదరులకు కురివికుప్పం రెవెన్యూ లెక్క దాఖలాలోని వివిధ సర్వే నంబర్లలో 6. 81 ఎకరాల భూమి ఉందన్నారు. అయితే, ఈ పొలాలకు వెళ్లేందుకు తమకు ఎలాంటి సరైన దారి సౌకర్యం లేదు. పంటలు పండించుకోవాలన్నా, ఎరువులు, విత్తనాలు పండిన దిగుబడులను తరలించాలన్నా దారి లేక ఏళ్ల తరబడి తీవ్ర అవస్థలు పడుతున్నాము. సమీపంలోని ప్రభుత్వ పోరంబోకు భూమి గుండా మా వ్యవసాయ పొలాలకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ గతంలో అధికారులకు, స్పందన కార్యక్రమంలో పలుమార్లు అర్జీలు సమర్పించాము. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం జంగిటివారిపల్లె గ్రామానికి చెందిన కొండేటి క్రిష్ణయ్య అర్జీ ఇచ్చి ..గత నాలుగేళ్లుగా తమ గ్రామానికి చెందిన బంకాపురి శివతేజ, బంకాపురి శివశంకర్, కొండేటి శ్రీధర్‌లతో తమకు భూ వివాదం నడుస్తోందన్నారు. దీనిపై గతంలోనే రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై, కోర్టు వాయిదాలకు కూడా తిరుగుతున్నాము. అయితే తమకు అడ్డు తగులుతున్నాననే కక్షతో నన్ను చంపేస్తామని వారు పలుమార్లు బెదిరించారు. కొన్ని నెలల క్రితం నాపై తీవ్రంగా దాడి చేశారు. ఆ సమయంలో తన బంధువు గమనించి రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. దాడిలో తనకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ప్రధాన నిందితులైన ముగ్గురిపై సరైన చర్యలు తీసుకోకుండా బెయిల్ ఇచ్చారు. దాడిలో పాల్గొన్న మిగతా ఐదుగురి వివరాలను ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదు, వారిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. న్యాయం కోసం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పీజీఆర్‌లో కూడా ఫిర్యాదు చేశాను. అయినా న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# 30వ రోజూ విజయవంతంగా 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 2,29,354 ఇళ్లను సందర్శించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- మొత్తంగా 83.93 లక్షల ఇళ్లకు చేరుకున్న వైనం
- ప్రజా భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా కొనసాగుతున్న కార్యక్రమం

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు... ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 30వ రోజు మంగళవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. 30 రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,29,354 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 83.93 లక్షల ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించాయి. ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి... వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా కుటుంబాలకు తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పెద్ద ఎత్తున భాగస్వామ్యమవుతున్నారు.



# సీమ ద్రోహి జగన్ బాంధవుడు చంద్రన్న

- ఐదేళ్ల గొడ్డలిపార్టీ పాలనలో సీమకు అన్ని విధాలా మొండిచేయి
- రాజకీయ ఉనికి కోసమే వైసీపీ గ్రామ సింహాల నిరసనలు
- రాయలసీమకి పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్
- దేశంలోనే అగ్రభాగాన నిలుపుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- సీమకు ఎవరేం చేశారో బహిరంగ చర్చకు సిద్ధం
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమకు ఏం చేశామో కూడా చెప్పుకోలేని స్థితిలో గొడ్డలి పార్టీ నాయకులు ఉన్నారని... రాయలసీమ ద్రోహి జగన్ అయితే... సీమ బాంధవుడు సీఎం చంద్రబాబు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2023లో యువగళం పాదయాత్రను చిత్తూరు జిల్లా కుప్పం నుంచి ప్రారంభించిన యువనేత నారా లోకేష్ పాదయాత్రలో రాయలసీమ జిల్లాల ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూశారన్నారు. వాళ్ల కష్టాలు తీర్చేందుకు తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇవన్నీ చూసిన లోకేష్ కడప నడిబొడ్డున "మిషన్ రాయలసీమ" పేరుతో రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించారు. మేము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో ఆ రోజు చెప్పారు. అందువల్లే రాయలసీమ ప్రజానీకం 2024 సార్వత్రిక ఎన్నికల్లో 52 సీట్లలో 45 సీట్లు కూటమి పార్టీలకు కట్టబెట్టి లోకేష్ మీద నమ్మకాన్ని ఉంచింది. రెండు సంవత్సరాల కూటమి పాలనలో రాయలసీమకు రూ.4.68 లక్షల కోట్ల పెట్టుబడులను, 3.2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. అనంతపూర్ జిల్లాలోని అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గంలో రూ.10 వేల కోట్ల భారీ



పెట్టుబడితో సుజ్లాన్ సంస్థకు ప్రారంభించారు. ఈ కంపెనీ ద్వారా 4 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. ఇప్పటికే కడప జిల్లాలో రూ.17 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్, రూ.3,500 కోట్లతో దాల్మియా సిమెంట్ సెకండ్ ఫేజ్ ప్రారంభమయ్యాయి. నేడు చంద్రబాబు, లోకేష్ సహకారంతో దేశంలోనే రాయలసీమ తయారీ రంగంలో అగ్రగామిగా నిలిచిందని సూర్యప్రకాష్ అన్నారు.

### సీమ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత

ఇన్ని రోజులు రాయలసీమ అంటే కరువు సీమ, తాగడానికి గుక్కెడు నీళ్లు ఉండవు, నాలుగు మెతుకులు కడుపులోకి పోవాలంటే పొట్ట చేత్తో పట్టుకొని వలస వెళ్లే పరిస్థితి. ఆ పరిస్థితి నుంచి రాయలసీమను మార్చడానికి ఈ రెండు సంవత్సరాలుగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది. రాయల్ ఎన్‌ఫీల్డ్, క్రియర్, ఎల్‌జి, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు రాయలసీమలో పెట్టుబడులు పెట్టే పరిస్థితి సృష్టించింది. పుట్టపర్తిలో యుద్ధ విమానాలు తయారీ యూనిట్, అప్పుడు కియా, ఇప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇవన్నీ రాయలసీమకే తీసుకొచ్చాం. ఆ రోజు లోకేష్ ఇచ్చిన వాగ్దానం, దాన్ని నమ్మి ప్రజలు ఇచ్చిన మ్యాండేట్ తర్వాత మేము రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. కేవలం పరిశ్రమలే కాదు. రాయలసీమలో తాగు, సాగునీటి ప్రాజెక్ట్‌లకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. 2014 నుంచి 2019 వరకు, 2024 నుంచి ఇప్పటి వరకు రూ.26 వేల కోట్లు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మీద తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఈ బడ్జెట్‌లో మళ్లీ రూ.10 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ఇరిగేషన్ కోసం కేటాయించాం. హంద్రీ-నీవా చివరి వరకు పూర్తి చేసి నీళ్లు తీసుకెళ్తామని లోకేష్ మాట ఇచ్చారు. ఆ మాటను వచ్చిన రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి 55 టీఎంసీల నీటిని రాయలసీమ చివరి భూములకు తరలించాం. కర్నూల్ లో 90 రోజుల్లో హైకోర్టు బెంచ్ రాబోతోందని సూర్యప్రకాష్ చెప్పారు.

### చర్చకు సిద్ధమా?

వైసీపీ గ్రామ సింహాలు రాయలసీమలో ప్రతిరోజూ ఏదో ఒక చోటికి వెళ్లి రాయలసీమకు తెలుగుదేశం ప్రభుత్వం అన్యాయం చేస్తోంది.. రాయలసీమ ఛాంపియన్లు మేమే అని మాట్లాడుతున్నారు. దీనిపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. డీఎస్సీకి ఏపీపీఎస్సీకి తేడా తెలియని గొడ్డలిపార్టీ అధినేత జగన్ చర్చకు రావాల్సిన అవసరం లేదు. రికార్డెడ్ ప్రెస్ మీట్‌లోనే ఆయన బండారం బయటపడుతోంది. ఇక బహిరంగ చర్చకు ఏం వస్తారు. వైసీపీలో విద్యావంతులు, రాయలసీమలో ఏ స్థాయి నాయకులైనా సరే అయినా చర్చకు రండి. తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము వస్తాం.

మీ ఐదు సంవత్సరాల పాలనలో మీరేం చేశారో, 2014 నుంచి ఇప్పటివరకు చంద్రబాబు ప్రభుత్వంలో ఏం చేశామో చర్చించేందుకు మేం సిద్ధం. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సోలార్-విండ్ హబ్, ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక వాడలు, గత హయాంలో నిలిచిపోయిన అమరావతి-అనంతపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, శ్రీసిటీలో సెకండ్ ఫేజ్‌కు మరో 2,500 ఎకరాలు భూమి ఇచ్చి శ్రీసిటీని మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం వంటివి మా ప్రభుత్వంలో చేశాం. మీ హయాంలో ఉన్న పరిశ్రమలను తరిమేయడం తప్ప అదనంగా రాయలసీమకు ఏం చేశారు. రాళ్ల సీమైన అనంతపూర్‌లో కియా ఫ్యాక్టరీ తీసుకొచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేశాం. వైసీపీ నాయకులు కియా కంపెనీని బెదిరించి అనుబంధంగా వచ్చే 19 పరిశ్రమలను తరిమేశారు. అమరరాజా కంపెనీని వేధించి, వెంటాడి, వేటాడి తెలంగాణకు తరిమేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ రంగానికి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టారు. రాయలసీమలో ఇరిగేషన్ రంగానికి పెట్టింది కేవలం రూ.2000 కోట్లు. ఆ రూ.2000 కోట్లలో కూడా రూ.1000 కోట్లు పీఎల్ఆర్ సంస్థకు కేటాయించి దోచుకోవడానికి ఖర్చు పెట్టారు. రాయలసీమ బిడ్డ అని ప్రతిరోజూ చెప్పుకుంటావు కదా.. మరి ఇదేమిటి? రాయలసీమ ఆయకట్టుకు ఒక్క ఎకరాకు అయినా అదనంగా నీళ్లు ఇవ్వలేదని సూర్యప్రకాష్ ధ్వజమెత్తారు.

### పదేపదే అవే అబద్ధాలు

2019లో రాయలసీమలోని 49 స్థానాల్లో వైసీపీని గెలిపిస్తే... టీడీపీకి మూడు స్థానాలే వచ్చాయి. ఆ రోజు 49 స్థానాలు ఇస్తే ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క ఎకరాకైనా అదనంగా ఆయకట్టుకు నీరు ఇచ్చారా? సమాధానం చెప్పాలి. రాయలసీమలో తిరిగే వైసీపీ చిల్లర నాయకులు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేయకండి. అబద్ధాల పునాదుల మీద వాదనలు నిర్మించి, అబద్ధాలను నిజాలుగా నమ్మించి అధికారంలోకి రావాలని కలలు కనకండి. మీ అబద్ధాలు ఒకసారి నమ్మి ప్రజలు మోసపోయారు. పదే పదే అవే అబద్ధాలు చెబితే నమ్మడానికి రాయలసీమ ప్రజలు సిద్ధంగా లేరు. జగన్ రెడ్డి రాయలసీమకు శనిలా దాపురించారు. మేము రాయలసీమకు సరికొత్త చరిత్ర సృష్టిద్దాం అని ప్రయత్నిస్తుంటే, నువ్వు రక్తచరిత్ర సృష్టిద్దాం అని అనుకుంటున్నావు. రక్తచరిత్ర సృష్టిస్తేనే రాయలసీమలో పార్టీ నాలుగు కాలాల పాటు బాగుంటుందేమో అని ఆశ పడుతున్నావు. మేము రాయలసీమలో వర్షపాతం గురించి, కరువుని ఏ విధంగా లేకుండా చేయాలని ఆలోచిస్తుంటే, నువ్వు రక్తపాతం గురించి కుతంత్రాలు చేసి బతుకుదామని అనుకుంటున్నావు. మేము సీమ రైతులకు నాగలి ఇస్తున్నాం. నువ్వు అదే రైతులకు నీళ్లు లేకుండా వలసలు పోయే పరిస్థితి కల్పిస్తున్నావు. కూటమి ప్రభుత్వంలో రాయలసీమకు వచ్చిన సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు ఇవే మేము చేసిన పనికి సాక్ష్యం. వైసీపీ ఇకనైనా దుష్ప్రచారాన్ని మానుకోవాలని సూర్యప్రకాష్ స్పష్టం చేశారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- మంత్రి సవిత స్పష్టీకరణ
- శ్రేణులకు అన్ని విధాలా అండగా పార్టీ
- పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా
- మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి బీమా మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి

రొద్దం/ సత్యసాయి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండలం కొగిర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ ఆంజనేయులు సుమారు ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందారు. పార్టీ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా ప్రయోజనం కింద ఆయన



కుటుంబానికి రూ.5 లక్షల బీమా మొత్తం మంజూరైంది. ఈ సందర్భంగా మంత్రి సవిత కొగిర గ్రామంలోని ఆంజనేయులు కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి, పార్టీ తరఫున మంజూరైన రూ.5 లక్షల ప్రమాద బీమాకు సంబంధించిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షల ప్రమాద బీమా అందించేలా యువనేత నారా లోకేష్ కృషితో ఈ సౌకర్యం అమలులోకి వచ్చిందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను, వారి కుటుంబాలను కష్టకాలంలో ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ. కార్యకర్తను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ప్రతి సందర్భంలో కుటుంబ సభ్యుడిగా భావించి ఆదుకుంటాం. కార్యకర్తల కుటుంబాలకు భరోసా కల్పించడమే మా బాధ్యత అని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఆంజనేయులు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. పార్టీ సభ్యత్వం ద్వారా లభిస్తున్న ఈ ప్రమాద బీమా ప్రయోజనాన్ని ప్రతి కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యలో సమూల సంస్కరణలు..

# యువతకు ఉద్యోగాలే లక్ష్యం

- వైసీపీ హయాంలో ఉన్నత విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు
- విద్యతో పాటు ఉపాధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
- ఇప్పటికే 22 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- మరో 10 వేల పోస్టుల నియామకానికి సన్నాహాలు
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను వ్యవస్థాపరంగా నిర్వీర్యం చేయడంతో పాటు ఉన్నత విద్యను వ్యాపారంగా మార్చారని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. అర్ధంపర్ధం లేని కమిషన్లు ఏర్పాటు చేసి ఉన్నత విద్యా రంగాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉన్నత విద్యలో సమూల సంస్కరణలు చేపడుతోందని తెలిపారు. విద్య అంటే కేవలం డిగ్రీలు ఇవ్వడం కాకుండా.. ఉద్యోగాలకు ఉపయోగపడే విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత

ఉన్నత విద్యలో స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ అండ్ స్పోక్ మోడల్ ద్వారా సంస్కరణలు తీసుకొస్తున్నామని విజయ్‌కుమార్ తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలో ఉన్న విస్తృత ఉద్యోగ అవకాశాలను కూడా యువత



అందిపుచ్చుకునేలా శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

### ప్రైవేట్ వర్సిటీలకు నిబంధనల సరళీకరణ

ఏపీ ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు-2026 ద్వారా ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ఉన్న భూ నిబంధనలను సరళీకరించామని తెలిపారు. గతంలో ప్రైవేట్ యూనివర్సిటీకి కనీసం 50 ఎకరాల భూమి అవసరముండేదని, ప్రధాన నగరాల్లో అంత పెద్ద భూమిని సమీకరించడం ప్రైవేట్ సంస్థలకు ఆచరణలో కష్టంగా మారిందన్నారు. అందుకే విశాఖపట్నం, అమరావతి, విజయవాడ, తిరుపతి, సీఆర్‌డీఏ పరిధిలో 10 ఎకరాలకు, ఇతర ప్రాంతాల్లో 15 ఎకరాలకు భూమి పరిమితిని తగ్గించామని చెప్పారు. వర్టికల్ క్యాంపస్ విధానాన్ని ప్రోత్సహిస్తూ సింగిల్ విండో, ఆన్‌లైన్ విధానంలో 60 రోజుల్లో ఫాస్ట్‌ట్రాక్ క్లియరెన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీంతో రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో రాష్ట్రానికి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. మానవ వనరులు, నైపుణ్యం, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో ఉన్నప్పటికీ భూమి ఖరీదు కారణంగా అనేక సంస్థలు వెనక్కి తగ్గుతున్నాయని, భూ నిబంధనల సరళీకరణతో ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

### 14 ఏళ్ల తర్వాత యూనివర్సిటీ ఫ్యాకల్టీ నియామకాలు

గత 14 సంవత్సరాలుగా రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ స్థాయిలో నియామకాలు జరగలేదని విజయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో పూర్తిస్థాయి అధ్యాపకుల కొరత కారణంగా గెస్ట్ లెక్చరర్లతోనే నెట్టుకొచ్చారని విమర్శించారు. ఈ పరిస్థితిని మార్చేందుకు 1,523 యూనివర్సిటీ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, ఇందుకు సంబంధించిన ఆర్థిక శాఖ అనుమతులు కూడా వచ్చాయని తెలిపారు. ఉన్నత విద్యలో నాణ్యత పెంచేందుకు అధ్యాపకుల నియామకాలు కీలకమన్నారు.

### యువతకు ఉద్యోగాల భరోసా.. వేలాది పోస్టుల భర్తీ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 22 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని విజయ్‌కుమార్ తెలిపారు. ఈ ఏడాది మరో 10 వేల ఉద్యోగాలకు నియామక ప్రక్రియ చేపట్టనున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

ఫేజ్-1లో 1,523 యూనివర్సిటీ పోస్టులు, ఫేజ్-2లో గ్రూప్-1 పరిధిలోని 149 పోస్టులతో పాటు పోలీస్ శాఖలో 2,185 పోస్టులు, ఫేజ్-3లో గ్రూప్-2 తదితర పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు వివరించారు.

### గ్రూప్-1, గ్రూప్-2లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు

గ్రూప్-1 పరిధిలో డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు వంటి ఉన్నత స్థాయి పోస్టులు ఉంటాయని తెలిపారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎస్ఐలు, కానిస్టేబుళ్లతో పాటు వెటర్నరీ, ఫారెస్ట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలలో వివిధ పోస్టులను భర్తీ చేయనున్నామని చెప్పారు.

గ్రూప్-2 పరిధిలో డిప్యూటీ తహసీల్దార్లు, ఏసీటీఓలు, సబ్ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, వివిధ ఇంజనీరింగ్ విభాగాలు, దేవాదాయ, పంచాయతీరాజ్, నీటిపారుదల, ఏపీ ట్రాన్స్‌కో, డిస్కంలకు సంబంధించిన పోస్టులు ఉంటాయని వివరించారు.

### 2,995 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్

పాఠశాల విద్యాశాఖ పరిధిలో 2,995 డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని విజయ్‌కుమార్ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీ, తదితర పోస్టులు ఇందులో ఉంటాయని చెప్పారు. ఇప్పటికే ఒకసారి డీఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వం.. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా మరోసారి డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధమవుతోందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### వైసీపీ ఐదేళ్ల పాలన

ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించలేకపోయిందని విజయ్‌కుమార్ ఆక్షేపించారు. ఉపాధ్యాయులు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డీఎస్పీలు, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు వంటి పోస్టులను ఎందుకు భర్తీ చేయలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే వేలాది ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే.. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు భర్తీ చేయలేకపోయిందని ప్రశ్నించారు.

గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయని విజయ్‌కుమార్ ఆరోపించారు. డిజిటల్ ఎవాల్యుయేషన్ విధానంపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానాలపై న్యాయస్థానాలు, సిట్ నివేదికలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీపీఎస్సీ వ్యవస్థను రాజకీయ జోక్యానికి దూరంగా ఉంచి పారదర్శకంగా నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### ఉన్నత విద్యను వ్యాపారంగా మార్చిన వైసీపీ


వైసీపీ హయాంలో ఉన్నత విద్యా నియంత్రణ, ఫీజుల నియంత్రణ పేరుతో ఏర్పాటు చేసిన వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ప్రైవేట్ కాలేజీలను ఇబ్బందులకు గురిచేశారని విజయ్‌కుమార్ విమర్శించారు. నిబంధనల పేరుతో అనుమతులు నిలిపివేయడం, తనిఖీల పేరుతో భయపెట్టడం వంటి చర్యలతో విద్యను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం గత వ్యవస్థలను పరిశీలించి, నిష్పాక్షికంగా పనిచేసే విధంగా ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ వ్యవస్థను పునర్వ్యవస్థీకరిస్తోందన్నారు. విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి, విద్యారంగ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి ఫీజుల నియంత్రణకు, విద్యా వ్యాపారీకరణను అడ్డుకునే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

### ప్రైవేట్ రంగంలోనూ లక్షలాది ఉద్యోగాలే లక్ష్యం

రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు ఉన్నందున అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని విజయ్‌కుమార్ తెలిపారు. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజనీరింగ్ కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను రాష్ట్రంలోనే తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అత్యాధునిక స్కిల్ యూనివర్సిటీలను హబ్‌లుగా మార్చి,వాటికి ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, కాలేజీలను అనుసంధానం చేసే విధంగా హబ్ అండ్ స్పోక్ మోడల్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్ సంస్థలతో కలిసి కరిక్యులమ్‌ను రూపొందించి, విద్యార్థులకు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించనున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న కాలేజీలను కూడా అవసరాలకు అనుగుణంగా బ్రౌన్‌ఫీల్డ్ కన్వర్షన్ ద్వారా అభివృద్ధి చేయనున్నామని తెలిపారు.

### సీడ్‌ఏపీ ద్వారా ప్రైవేట్ ఉద్యోగాలకు శిక్షణ

ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు పొందేలా యువతకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు Society for Employment Generation and Enterprise Development in Andhra Pradesh –సీడ్‌ఏపీ వంటి సంస్థల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విజయ్‌కుమార్ తెలిపారు. విజయవాడ ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని సీడ్‌ఏపీ ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సుమారు 2 లక్షల నుంచి 3 లక్షల మందికి శిక్షణ అందించామని, అర్హతలకు అనుగుణంగా వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మూడు సంవత్సరాల్లో ఉద్యోగం లేని యువత అనే పరిస్థితి ఉండకూడదు.. ఉన్నత విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు యువతకు ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని సంస్కరణలు చేపట్టి రాష్ట్రంలో ఎవ్వరికీ 'నాకు ఉద్యోగం లేదు' అనే పరిస్థితి లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్యం, ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.



చైతన్యరథం

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం




# పల్లె వెలుగు

'గ్రామం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది...
గ్రామం బలపడితేనే దేశం బలపడుతుంది.'
ఈ ఆలోచనతోనే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు నారా చంద్రబాబునాయుడు. అదే దారిలో ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి కొత్త ఊపిరి పోసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ రెండేళ్లలో సాధించిన ప్రగతి గ్రామీణ పాలనకు కొత్త దిశను చూపుతోంది. గతంలో గ్రామ పంచాయతీలు నిధుల కొరత, అధికారాల లేమి, పరిపాలనా గందరగోళంతో ఇబ్బందులుపడితే... నేడు అదే గ్రామ పంచాయతీలు అభివృద్ధికి కేంద్ర బిందువులుగా మారుతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల భవిష్యత్తును గ్రామసభల ద్వారానే నిర్ణయించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చింది.

- సీఎం చంద్రబాబు దూరదృష్టి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నాయకత్వంలో గ్రామ స్వరాజ్యానికి కొత్త నిర్వచనం
- పంచాయతీరాజ్‌లో సుపరిపాలనకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్
- పంచాయతీలకు పూర్వ వైభవం... వేలాది కిలో మీటర్ల రోడ్లతో మారిన గ్రామీణ రూపురేఖలు




## గ్రామసభలతో గ్రామ స్వరాజ్యం

రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టం. ఇది కేవలం పరిపాలనా కార్యక్రమం కాదు... ప్రజాస్వామ్యాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేసిన మహత్తర సంస్కరణ. ప్రతి గ్రామంలో ప్రజల అభిప్రాయాలు సేకరించి, అవసరాలను గుర్తించి, స్థానిక ప్రాధాన్యతల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచారు. ఈ గ్రామసభల ద్వారానే సుమారు రూ.4,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం లభించడం గ్రామ స్వపరిపాలనకు నిదర్శనం. గ్రామ అభివృద్ధి ఇకపై పై నుంచి కిందకు వచ్చే వ్యవస్థ కాదు... గ్రామం నుంచే ప్రారంభమయ్యే ప్రజా ఉద్యమంగా మారింది.

## పల్లె పండుగ...

గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రారంభించిన 'పల్లె పండుగ నిజంగానే గ్రామాల్లో అభివృద్ధి సంబరాలను తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా 30 వేలకు పైగా గ్రామాభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం లభించింది. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు, కమ్యూనిటీ మౌలిక సదుపాయాలు, ప్రజా అవసరాల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యాయి.

## రహదారుల విప్లవం...

గ్రామీణ అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం రెండేళ్లలో పంచాయతీరాజ్ శాఖ



ద్వారా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టింది.
- సుమారు 6వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు
- 4వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లు
-1,331 కిలోమీటర్ల బీటీ రోడ్లు

ఈ పనులతో వేలాది గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి. వర్షాకాలంలో బురదలో నడిచే పరిస్థితి నుంచి శాశ్వత రహదారులపై ప్రయాణించే స్థాయికి గ్రామాలు చేరుకున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమైంది. అత్యవసర సేవలు గ్రామాలకు వేగంగా చేరుతున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు లభించింది.

## పంచాయతీలకు నిజమైన స్వయం ప్రతిపత్తి

గత ప్రభుత్వ కాలంలో అమలు చేసిన క్లస్టర్ విధానం కారణంగా అనేక గ్రామ పంచాయతీలు స్వతంత్ర పరిపాలనా హోదా కోల్పోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానాన్ని రద్దు చేసి 13,350 గ్రామ పంచాయతీలను మళ్లీ స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా మార్చింది. అంతేకాదు... పంచాయతీల పనితీరును మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ఏర్పాటు చేసింది. దీంతో స్థానిక సమస్యలకు వేగంగా పరిష్కారాలు లభిస్తున్నాయి. అధికార వికేంద్రీకరణ నిజమైన అర్థంలో అమలవుతోంది.

## ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

సంవత్సరాలుగా పెండింగులో ఉన్న 10 వేలకు పైగా ఉద్యోగుల ఉద్యోగోన్నతుల సమస్యలను పరిష్కరించడం పంచాయతీరాజ్ శాఖలో మరో కీలక సంస్కరణ. ఉద్యోగోన్నతులు నిలిచిపోవడంతో నిరుత్సాహానికి గురైన ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. సిబ్బంది పనితీరు మెరుగుపడింది. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందుతున్నాయి.

## 24వ స్థానం నుంచి దేశంలోనే మొదటి స్థానం

రాష్ట్ర అభివృద్ధిని కేవలం ప్రకటనలతో కాదు... ఫలితాలతో కొలవాలి. అందుకే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ అమలులో ఒకప్పుడు 24వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానానికి తీసుకురావడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. ఇది యాదృచ్ఛికంగా వచ్చిన విజయం కాదు. సమగ్ర ప్రణాళిక, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం, పారదర్శక పరిపాలన, సమర్థవంతమైన అమలు... ఈ నాలుగు సూత్రాల ఫలితమే ఈ విజయం.

## జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ఘన గుర్తింపు




పంచాయతీరాజ్ రంగంలో రాష్ట్రం సాధించిన విజయాలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. 2025 జాతీయ పంచాయతీ అవార్డుల్లో ఐదు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు రాష్ట్రానికి దక్కాయి.
- పేదరిక నిర్మూలన-మెరుగైన జీవనోపాధి
- స్వయం సమృద్ధి మౌలిక వసతులు
- సుపరిపాలన
- మహిళా స్నేహపూర్వక పంచాయతీ
- ఉత్తమ బ్లాక్ పంచాయతీ

అంతేకాదు...
- కుప్పం ఉత్తమ బ్లాక్ పంచాయతీగా, బొమ్మసముద్రం ఆరోగ్యకర పంచాయతీగా, నయంపూడి నీటి సమృద్ధి పంచాయతీగా, తగరంపూడి పరిశుభ్ర-హరిత పంచాయతీగా, ముప్పాళ్ల, గొల్లపూడి సామాజిక భద్రత, స్వయం సమృద్ధి కార్యక్రమాల్లో జాతీయ గుర్తింపు పొందాయి. ఇవి ఒక్కో గ్రామ విజయం మాత్రమే కాదు... మొత్తం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పరిపాలన సాధించిన విజయానికి ప్రతీకలు.

## చంద్రబాబు దూరదృష్టి... పవన్‌కల్యాణ్ అమలు సామర్థ్యం

నాడు గ్రామ స్వరాజ్యానికి బలమైన పునాది వేసిన చంద్రబాబు నాయుడు నేడు అదే ఆలోచనను మరింత ఆధునిక పరిపాలనతో ముందుకు తీసుకెళ్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖకు నాయకత్వం వహిస్తూ గ్రామాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చే దిశగా వేగంగా పనిచేస్తున్నారు.

ఈ రెండేళ్లలో పంచాయతీరాజ్ శాఖ సాధించిన ఫలితాలు చూస్తే ఒక విషయం స్పష్టమవుతోంది. అభివృద్ధి అనేది కేవలం నగరాలకే పరిమితం కాదని... గ్రామాల నుంచే రాష్ట్ర ప్రగతి ప్రారంభమవుతుందని ఈ ప్రభుత్వం ఆచరణలో నిరూపించింది. గ్రామ స్వరాజ్యం నుంచి స్వర్ణాంధ్ర వరకు... ఇదే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పంచాయతీరాజ్ విజయగాథ.

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



## కరువు నేలకు కృష్ణమ్మ పరుగు... వెలిగొండతో 4.47 లక్షల ఎకరాలకు నీరు

వెలిగొండ (చైతన్యరథం): ఏళ్ల తరబడి కరువు, తాగునీటి కొరత, ఫ్లోరైడ్ సమస్యలు, పంటల అనిశ్చితి, వలసలతో ఇబ్బందులు ఎదుర్కొన్న పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు కొత్త ఆశగా మారుతోంది. వర్షం కోసం ఆకాశం వైపు చూసే రైతు ఇక కాలువలో నీటి కోసం ఎదురుచూడనున్నాడు. సాగునీరు అందుబాటులోకి వస్తే పంటల వైవిధ్యం పెరగడం, దిగుబడులు మెరుగుపడటం, రైతు ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తొలి దశ పనులు పూర్తి చేసి ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

**53.85 టీఎంసీల సామర్థ్యం.. 4.47 లక్షల ఎకరాలకు ప్రయోజనం**

శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్‌లోని కొల్లం వాగు ఎగువ ప్రాంతం నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలించేలా వెలిగొండను రూపొందించారు. ప్రాజెక్టు మొత్తం నిల్వ సామర్థ్యం 53.85 టీఎంసీలు కాగా, శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 43.50 టీఎంసీల కృష్ణా జలాలను జంట సొరంగాల ద్వారా తీసుకురావాలన్నది ప్రధాన లక్ష్యం. నల్లమలసాగర్‌లో నీటిని నిల్వ చేసి తీగలేరు, గొట్టిపడియ, తూర్పు ప్రధాన కాలువల ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 4,47,300 ఎకరాల ఆయకట్టు లబ్ధి పొందనుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3,36,100, నెల్లూరులో 84,000, కడపలో 27,200 ఎకరాలకు సాగునీరు అందనుంది. కాలువల వారీగా తీగలేరు కింద 62 వేల, గొట్టిపడియ కింద 9,500, తూర్పు ప్రధాన కాలువ కింద 3,70,800 ఎకరాల ఆయకట్టు ఉంది. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 23 లక్షల మందికి తాగునీరు అందేలా ప్రాజెక్టును రూపొందించారు. తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు రెండో దశలో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షల మందికి తాగునీరు అందించాలన్నది లక్ష్యం. ఈ ప్రారంభంతో 10.70 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



విశాఖపట్నం తూర్పు (చైతన్యరథం) : నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని 35 మంది పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. 17వ వార్డులో పనిచేస్తున్న 35 మంది పారిశుధ్య సిబ్బందికి ఒక్కొక్కరికి 4 లీటర్ల పారాచూట్ కొబ్బరి నూనె మరియు 12 సబ్బులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ తూర్పు జోనల్ కమిషనర్ శివప్రసాద్, ప్రసాద్, కాళ్ల శంకర్, నెక్కంటి సత్తిబాబు, గోందెసి అప్పన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, శానిటేషన్ సూపర్వైజర్లు మరియు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం ఖాయం : ఎమ్మెల్యే బేబీ నాయన



బొబ్బిలి (చైతన్యరథం): రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలకు అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయ దుందుభి మోగించడం ఖాయమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిరడ అప్పలస్వామి సొంత నిధులతో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం 18 వారాలు పూర్తయిన సందర్భంగా  ఆమె స్థానిక ఎమ్మెల్యే బేబీనాయనతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పనితీరుపై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు శభాష్ అని మెచ్చుకుంటుంటే వైసీపీ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. వైసీపీ గ్రాఫ్ పడిపోయిందన్నారు. ఉనికిని చాటుకోవడానికి నిరాధార ఆరోపణలతో కాలక్షేపం చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించబోయే వ్యూహానికి సంబంధించి జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారన్నారు. జనసేన నాయకులు, శ్రేణులకు ఆత్మగౌరవం కల్పిస్తూనే కూటమి ధర్మాన్ని పాటిస్తామని చెప్పారన్నారు. ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ జనసేన నేత గిరడను అభినందించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెకర్ లంక రమేశ్, బీజేపీ నాయకుడు వేమకోటి గిరిబాబు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం):  మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం కురుపాం మండలం మొండెంఖల్లు గ్రామంలో మంగళవారం నాడు 'రెండేళ్ల నమ్మకం-సంక్షేమం, అభివృద్ధి' కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కె.వి.కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమపై మరింత బాధ్యతను పెంచుతోందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. మొండెంఖల్లు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్, రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, మాజీ సర్పంచ్ లక్ష్మి, నాయకులు రామకృష్ణ, వెంకట్రావు, సీతారాం, తిరుపతి, జివిరావు, దినేష్, చంటి, భగవాన్, చిరంజీవి, సాయి, బలరాం, శ్రీను, భూషణ్, శివ, మాధవరావు, బుద్దేష్, ఈశ్వర్, నాగేశ్వరావు, శ్రీను, వెంకటరావు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయం : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ స్థాయి నుంచి మున్సిపాలిటీల వరకు కూటమి అభ్యర్థులదే విజయమని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలంటే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలంటూ బెదిరించి.. ఇప్పుడు మాట మార్చి మాట్లాడుతున్నారంటూ జగన్‌పై మండిపడ్డారు. మంగళవారం రాజధాని అమరావతిలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, నిధులను పక్కదారి పట్టించారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేకుండా సొంత నిర్ణయాలతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే కూటమి ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారమే అభ్యర్థులకు టికెట్లు ఇస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో కనీస అభివృద్ధి పనులు, రోడ్ల మరమ్మతులు కూడా చేయలేకపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలోనే గ్రామాల్లో రోడ్లు, కాలువల నిర్మాణం శరవేగంగా జరిగిందని ఎంపీ కలిశెట్టి వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీనే పెంచిన పెన్షన్లు అందిస్తూ పేదలకు అండగా నిలిచామని అన్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన ప్రెస్ మీట్లు పెడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నారా లోకేష్ విజయనగరం పర్యటనకు ప్రజల నుంచి అపూర్వ ప్రజాదరణ లభించిందని తెలిపారు. టీడీపీకి బీసీలే వెన్నెముక.. వారిపై జగన్ కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదంగా ఉందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**●సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ**




బాపట్ల (చైతన్యరథం): ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 112 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 71,92,793/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, ఆసుపత్రి ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే మా సంకల్పమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కష్టాలను ఆలకించి, తక్షణమే స్పందిస్తున్నారని, అందుకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే నిదర్శనమని పేర్కొన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానూ, ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పేదలకు అండగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం... పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధా వెంకన్న




విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని 37వ డివిజన్ మెయిన్ రోడ్డు నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్ధా వెంకన్న పాల్గొన్నారు. పేర్ల దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో బుద్ధా వెంకన్న తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేదలకు చీరలు, స్టీల్ బాక్సలు పంచిపెట్టారు, కొంజేటి రమేష్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన వారికి పార్టీ శ్రేణులు తమ వంతు సహాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బుద్ధా వెంకన్న  స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు అమర మురళి, కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, నూకల నాగేశ్వరావు ఉమ్మడి చంటి, బుద్ధా వారి గుడి చైర్మన్ పిల్ల సుదర్శన్, సోలాంకి రాజు, బోస్ బాబు, నరసింహారావు, వీ జ్యోతి, లక్ష్మి, మల్లేశ్వరరావు, మల్లిఖార్జునరావు, మల్లేశ్వరి, సుబ్బారావు, ఈగల సాంబ, గంగాధర్ రెడ్డి, అజీజ్, కుంచం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## తాళ్లపూడిలో ఇంటింటికి తెలుగుదేశం...

### పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



తాళ్లపూడి (చైతన్యరథం): మండలం తాళ్లపూడి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ సభ్యులు నామన పరమేష్, మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గాప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా "రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా మంగళవారం 14వ, 18వ మరియు 19వ డివిజన్‌లకు సంబంధించి లంకాపట్నంలో అంబేద్కర్ జంక్షన్ నుండి ఇంటింటి ప్రచారం నిర్వహించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అనంతరం మటికాన వీధి జంక్షన్‌లో నిర్వహించిన బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. రాష్ట్రానికి వస్తున్న అనేక పెట్టుబడుల వలన రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులుపెట్టిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రానికి జరిగిన అన్యాయం, విధ్వంసకర పాలనను ప్రజలు మర్చిపోకూడదని గుర్తు చేశారు.

## కష్టపడిన కార్యకర్తలకే ప్రాధాన్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడి, పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే ఎప్పటికీ మొదటి ప్రాధాన్యం ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కొత్తగా పార్టీలో చేరుతున్న వారిని సాదరంగా ఆహ్వానించి, గౌరవిస్తూనే పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను విస్మరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ విధి విధానాలు, అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 38, 40 డివిజన్లకు చెందిన సుమారు 300 మంది వైకాపా నుంచి టీడీపీలో చేరిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సీతంపేట వద్ద ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, బుడ్డిగ రవి, సింహా వెంకటేష్ సారథ్యంలో 38, 40 డివిజన్లకు చెందిన సుమారు 300 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి వారందరినీ టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రతిపక్షాన్ని చూసి వెనకడుగు వేయలేదని, అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం పోరాడటం టీడీపీ నైజమని అన్నారు. వైకాపా పార్టీ ప్రజలను, కార్యకర్తలను డబ్బులతో ఆకర్షించి సమావేశాలకు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. 38, 40వ వార్డు నుంచి వచ్చిన కార్యకర్తలు ఓటమి ఎరగని టీడీపీ సైనికులని కొనియాడారు. పార్టీలో చేరికల విషయంలో టీడీపీకి స్పష్టమైన విధానం ఉందని, ఆయా వార్డుల్లో ఏళ్ల తరబడి పార్టీ జెండా మోసిన కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే చేరికలు చేపట్టాలని పార్టీ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. "పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యం... కొత్తగా వచ్చిన వారిని సైతం గౌరవిస్తాం... అందరితో సఖ్యతగా పార్టీని మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గతంలో కూడా అనేక డివిజన్ల నుంచి వైకాపా నాయకులు, యువత, విద్యావేత్తలు టీడీపీలో చేరారని గుర్తు చేశారు. 40వ వార్డులో డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా పనులు చేపట్టామని, దశాబ్దాల నాటి డ్రైనేజీలను పునర్నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ నిధులతో పాటు భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూడా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

## కార్పొరేట్ వైద్యానికి పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: యార్లగడ్డ

●గన్నవరంలో 28 మందికి రూ.13.87 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గన్నవరం (చైతన్యరథం): పేదల వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన 28 మంది లబ్దిదారులకు మొత్తం రూ.13,87,454 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపులపాడు మండలానికి చెందిన 8 మందికి రూ.3,75,849, గన్నవరం మండలానికి చెందిన 9 మందికి రూ.4,24,721, ఉంగుటూరు మండలానికి చెందిన 4 మందికి రూ.2,86,776, విజయవాడ రూరల్ మండలానికి చెందిన 7 మందికి రూ.3,00,108 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నిరుపేదలు అత్యవసర పరిస్థితుల్లో కార్పొరేట్ వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వినిపించిన సమస్యలను ఓపికగా ఆలకించిన ఆయన, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేయాలి

● మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిని కోరిన మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బి రాజేంద్రప్రసాద్, టీడీపీ నేతలు



ఉయ్యూరు (చైతన్యరథం): పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకు కృషి చేయాలని పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరీకి మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉయ్యూరు పట్టణంలో 98కోట్ల రూపాయలతో కృష్ణా నది నుండి ఉయ్యూరుకు త్రాగునీరు సరఫరా చేసే పథకానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ బాలసౌరీ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... కృష్ణా నది నుండి ఉయ్యూరుకు పైప్ లైన్ ద్వారా మంచినీటి సరఫరా పథకం చేపట్టడం ఉయ్యూరు ప్రజలకు ఎంతో సంతోషకరమైన శుభవార్త అని ఈ పథకం మంజూరుకు కృషి చేసిన ఎంపీ బాలసౌరీకి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కి, చంద్రబాబునాయుడికి, పవన్ కళ్యాణ్‌కి, నారా లోకేష్‌కి ఉయ్యూరు ప్రజల తరఫున వై.వి.బి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉయ్యూరులో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు ఎంపీ బాలసౌరి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ...** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిట్కో ఇళ్లను వైయస్ఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని గత ఐదేళ్లు నిర్మించిన గృహాలు పాడు పడేలా చేసిందని ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని మరమ్మత్తులు చేసి త్వరలోనే లబ్ధిదారులకు, అందజేస్తామని అన్నారు. ఆదివారం 30వ తేదీన లబ్దిదారులందరినీ టిడ్కో గృహాల వద్దకు తీసుకుని వెళ్లి వారికి కేటాయించిన ఇళ్లను వారికి చూపిస్తామని తద్వారా లబ్ధిదారులకు భరోసా కల్పిస్తామని అన్నారు.

**ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ...** నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాపట్టడానికి తాను ముందు వరసలో ఉండేందుకు కృషి చేస్తానని అదేవిధంగా ప్రజల సహకారం కూడా ఉండాలని, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని బాలసౌరి హామీ ఇచ్చారు. వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ కోరినట్లు పుల్లేరు కాలువ నీళ్ల కాకుండా, కేవలం కృష్ణానది నుంచే నీరు సరఫరా చేస్తామని, ఆ విధంగానే పథకంలో మార్పులు చేస్తామని, ఏకమూరులో పుల్లేరు నుంచి నీరు తీసుకునే భాగాన్ని రద్దు చేస్తామని బాలశౌరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినుకొండ పల్లె రహదారులకు మహర్దశ... రూ.8.65 కోట్లతో ఐదు కీలక రోడ్లకు జీవం

●వైసీపీ పాలనలో ఐదేళ్ల నిర్లక్ష్యానికి ముగింపు... వినుకొండలో గ్రామీణ రహదారులకు కొత్త ఊపిరి : ప్రభుత్వ చీఫ్ విప్



వినుకొండ (చైతన్యరథం): గతంలో ఎన్నడూ లేని విధంగా రహదారుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, వినుకొండ నియోజకవర్గంలో ఐదు కీలక రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.8.65 కోట్ల నిధులు రావడం ఎంతో సంతోషకరమని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండలంలో రూ.3.40 కోట్లతో చేపట్టనున్న విఠంరాజుపల్లి - చినకంచెర్ల వయా పిచికలపాలెం నూతన తారురోడ్డు పనులకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... వినుకొండ నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల రూపురేఖలు మార్చే దిశగా మరో ముందడుగు పడిందన్నారు. ఐదు రోడ్లకు రూ.8.65 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విఠంరాజుపల్లి - చినకంచెర్ల వయా పిచికలపాలెం రోడ్డుకు రూ.3.40 కోట్లు, గంటవారిపాలెం-- వెలవారిపాలెం రోడ్డుకు రూ.84 లక్షలు, ఈపూరు-ఉడిజర్ల రోడ్డుకు రూ.1.40 కోట్లు, వినుకొండ-కొప్పరపాడు రోడ్డు - జంగాలపల్లి రోడ్డుకు రూ.2.24 కోట్లు, బొల్లాపల్లి- షోలై పాలెం రోడ్డుకు రూ.73 లక్షలు చినకంచెర్ల, పిచికలపాలెం పరిసర గ్రామాల ప్రజలు ఏళ్ల తరబడి ఈ రహదారి అభివృద్ధి కోసం ఎదురుచూశారని జీవీ పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో రహదారి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ప్రజల రవాణా ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.3.40 కోట్లు మంజూరు చేసి నూతన తారురోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. మారుమూల గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతానికీ మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. రోడ్డు పనులను త్వరగా ప్రారంభించి, నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామాల్లో రోడ్లతో పాటు బ్రిడ్జిలు, ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు కోరిన బ్రిడ్జి ప్రతిపాదనను సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లామని, అవసరమైన నిధుల కోసం కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేస్తాం... వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి రూపాయి తీసుకొచ్చేందుకు పట్టుదలతో పనిచేస్తాం అని జీవీ స్పష్టం చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ అండ



వినుకొండ (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి వారికి అవసరమైన సమయంలో మానవతా దృక్పథంతో సహాయం అందించడమే శివశక్తి ఫౌండేషన్ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ చీఫ్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన వంకర బోయిన సాంబయ్య కుటుంబానికి ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై, ఇంట్లోని సామగ్రి, నిత్యావసర వస్తువులు కాలిపోయాయి. దీంతో ఆ కుటుంబం ఒక్కసారిగా నిరాశ్రయ స్థితికి చేరుకుంది. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని శివశక్తి ప్రతినిధులను ఆదేశించారు. చీఫ్ విప్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ మేనేజర్ ఫణి రేమిడిచర్ల గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి వంట సామాన్లు, బియ్యం బస్తా, బట్టలు, దుప్పట్లు తదితర నిత్యావసర వస్తువులను అందించారు. అగ్ని ప్రమాదంతో సర్వం కోల్పోయిన కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయం, పునరావాస చర్యలు త్వరగా అందేలా సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల అభివృద్ధి నా బాధ్యత : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదేళ్ల కాలంలో గుంటూరు ప్రభుత్వ మహిళా కాలేజీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, కాలేజీకి మహర్దశ తీసుకొచ్చే బాధ్యత తనదేనని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక మహిళా ఇంటర్ కళాశాలలో గ్రౌండ్ లెవలింగ్, ఇంటర్నల్ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.31 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... గుంటూరు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన మహిళా కళాశాలను అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాలకు మహర్దశ తీసుకొచ్చేందుకు సహకారం అందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కలెక్టర్ సాయికాంత్ వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడమే కాకుండా విద్యారంగంలో ఉన్నతంగా ఎదిగేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణంలో అన్ని విభాగాలను బలోపేతం చేస్తామన్నారు. ప్రపంచ దేశాలు మన వైపు చూడాలంటే విద్య ద్వారానే సాధ్యమని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో అధ్యాపకులు నిబద్ధతతో పని చేస్తారని, ఇలాంటి గురువుల మార్గంలో విద్యార్థులు నడిచి కెరీర్ ను మలుచుకోవాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పెంచేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గుంటూరు మహిళా కాలేజీలో విద్యనభ్యసించిన విద్యార్థినులు ఎన్నో విజయాలు సాధించారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో చేరే టర్మీడియట్‌లో చేరే విద్యార్థినులకు 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, కూటమి నాయకులు పోతురాజు సమత, కొనకళ్ల సత్యం, చంద్ర, మండవ శ్రీనివాస్, శనక్కాయల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేలా పీఏసీఎస్ సభ్యులు పనిచేయాలి : ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): గ్రామీణ అభివృద్ధిలో కోపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకమని, కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని ఫణిదం పీఏసీఎస్ ఛైర్మన్ కోర్నె శ్రీనివాసరావు, మెంబర్లుగా దేవరపల్లి సునీత, యర్రగుంట్ల వెంకటేశ్వరరావులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ... రైతు ప్రయోజనాలు, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ పీఏసీఎస్ ద్వారా రైతులకు మరింత లబ్ధి కలిగేలా చర్యలు తీసుకోవాలని, బకాయిలు రైతులు తిరిగి చెల్లించేలా చూసి సొసైటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. రైతులకు అండగా ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు వైఎస్ జగన్ రెడ్డి : ఎం.ఎస్ బేగ్




విజయవాడ (చైతన్యరథం): మద్యపాన నిషేధం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి గతంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, ఆ తర్వాత మద్యం విధానాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎం.ఎస్. బేగ్ ఆరోపించారు. మద్యం తయారీ, సరఫరా, డీలర్ల నియామకం, రవాణా, హోలోగ్రామ్‌ల నిర్వహణ తదితర ప్రతి దశలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంలో వేల కోట్ల రూపాయల అవకతవకలు జరిగినట్లు దర్యాప్తు సంస్థలు వెలుగులోకి తెచ్చిన అంశాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రూ.3500 కోట్ల మద్యం కుంభకోణం ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయడం లేదని బేగ్ మండిపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్నప్పుడు సీబీఐ విచారణ కోరడం, అదే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆధారాలతో దర్యాప్తు చేపడితే రాజకీయ కక్ష సాధింపు అంటూ విమర్శించడం వైసీపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మద్యం విధానంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలు వెలుగులోకి తీసుకొస్తున్న అంశాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బేగ్ డిమాండ్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని, మద్యం కుంభకోణం వ్యవహారంలో బాధ్యులెవరైనా విచారణను ఎదుర్కోవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, త్వరలో వైఎస్ జగన్ రెడ్డి కూడా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోక తప్పదని ఎం.ఎస్. బేగ్ వ్యాఖ్యానిస్తూ ఈ సంధర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## మైలవరంలో ఘనంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా-2026

**●పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**●ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన**



మైలవరం (చైతన్యరథం): రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా–2026 మంగళవారం మైలవరంలో ఘనంగా జరిగింది. మైలవరంలోని యస్.యస్. కన్వెన్షన్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని రైతులతో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

### రైతులకు ఉపయోగకరంగా విజ్ఞాన ప్రదర్శన

కిసాన్ మేళాలో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన శాఖ, పశు సంవర్ధక శాఖ, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి, వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పంటల శాస్త్రీయ సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, నూతన సాంకేతిక పద్ధతులు, విత్తనాల ఎంపిక, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. వ్యవసాయంతో పాటు పాడి, పశుపోషణ, ఉద్యానవన రంగాల్లో ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలను కూడా అధికారులు వివరించారు.

### సేంద్రియ సాగుపై ప్రత్యేక అవగాహన

కిసాన్ మేళాలో సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడే సేంద్రియ పద్ధతులను రైతులు ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగుచేసి మంచి ఫలితాలు సాధించిన రైతులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

### ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

వాతావరణ మార్పుల నేపథ్యంలో పంటలపై ఎల్నినో ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు సమయాల్లో మార్పులు, నీటి వినియోగంలో పొదుపు, పంటల సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించుకోవచ్చని నిపుణులు వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, అనుబంధ శాఖల ప్రతినిధులతో రైతులు ముఖాముఖిగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మచిలీపట్నం అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ న్యాయస్థానానికి హాజరైన మాజీ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): మచిలీపట్నంలోని 10వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టులో జరిగిన విచారణకు మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం నాడు పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు. 2021లో కొండపల్లిలో చేస్తున్న అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించినందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వం పలు సెక్షన్ల కింద అక్రమంగా కేసు నమోదు చేసింది. సోమవారం నాడు కూడా ఈ కేసు విచారణ నిమిత్తం దేవినేని ఉమా న్యాయస్థానంలో హాజరయ్యారు.

## రైతులకు సాగునీరు అందించడంలో "ఆళ్ళ" కృషి అభినందనీయం

గన్నవరం (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణాజిల్లాలో చివరి ప్రాంతాల్లో రైతులకు సాగునీరు అందించటంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కృషి అభినందనీయమని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం, రేమల్లె గ్రామంలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు జన్మదినం సందర్భంగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆయనతో కేక్ కట్ చేయించి కూటమి నాయకుల సమక్షంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తీసుకురావటానికి "ఆళ్ళ" తీవ్రంగా కృషి చేశారని, రాష్ట్రంలోని రైతుల నీటి హక్కులను కాపాడటానికి ఆయన నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

## కావలిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

●కావలి మున్సిపాలిటీలో మెప్మా మహిళలకు 2 లక్షల విలువైన నాలుగు ఎగ్-కార్టును అందజేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

●రూ. 235 కోట్లతో త్వరలో కావలి పట్టణాభివృద్ధి పనులకు శ్రీకారం



కావలి (చైతన్యరథం): మహిళలు ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని కావలి నియోజకవర్గ శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, మెప్మా సహకారంతో నిర్వహించిన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-కమ్-స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కావలి మున్సిపల్ కమిషనర్, మెప్మా అధికారులు మరియు పార్టీ నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, సుమారు రూ.2 లక్షల విలువైన ఎగ్-కార్టును నలుగురు లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆశీస్సులతో కావలి నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. కావలి పట్టణంలో త్వరలోనే రూ.235 కోట్ల భారీ వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మరియు శిక్షణ పొందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ వేళ
## మార్కాపురంలో రైతుల భారీ ట్రాక్టర్ ర్యాలీ



మార్కాపురం (చైతన్యరథం): ఈనెల 31వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న నేపథ్యంలో మార్కాపురం రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్ట్ నుంచి అల్లూరు పోలేరమ్మ దేవస్థానం వరకు భారీ టాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నలుమూలల నుంచి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో తరలివచ్చారు. మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమైన ట్రాక్టర్ల ర్యాలీ కాలేజీ రోడ్, దోర్నాల బస్టాండ్, అమ్మవారి శాల, గడియార స్తంభం సెంటర్, కంభం బస్టాండ్, కోర్టు సెంటర్, పుల సుబ్బయ్య కాలనీ మీదుగా అల్లూరు పోలేరమ్మ దేవస్థానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూటమినేతలు దేవస్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబునాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కూటమినేతలు మాట్లాడుతూ... నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ ట్రాక్టర్లు ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎన్నో ఏళ్ళు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసిన వెలుగొండ ప్రాజెక్టు చంద్రబాబునాయుడు దయతో తొలిదశ పూర్తయి నీటి విడుదల చేస్తున్న సందర్భంగా కృతజ్ఞతగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు.

**నేడు భారీ బైక్ ర్యాలీ**

వెలిగొండ ప్రాజెక్టును స్వాగతిస్తూ... బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు అల్లూరు పోలేరమ్మ దేవస్థానం నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం వరకు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు.

## అంగన్‌వాడీలకు ఎమ్మెల్యే అభినందనలు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో ఇటీవల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలుగా నియమితులైన 36 మంది నెల్లూరు వేదాయపాళెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన సిబ్బందికి ఎమ్మెల్యే సోమిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరేలా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నూతన ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## జెన్-జీ యువత ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తా : ఎమ్మెల్యే కోటంరెడ్డి

●51 రోజులపాటు 51చోట్ల జెన్-జీ యువతతో ఆత్మీయ భేటీ

●4 గంటల పాటు జెనెక్స్ కాలేజీలో 1000 మందితో సమావేశం



నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పార్థసారధి నగర్‌లో జెనెక్స్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులతో ఆత్మీయ భేటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. జెనెక్స్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులతో నాలుగు గంటల పాటు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆత్మీయ భేటీ నిర్వహించారు. వ్యవస్థలను విధ్వంసం చేసే ముఖ్యమంత్రి మాకు వద్దు... విజన్ ఉన్న నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లాంటి నాయకత్వం మాకు కావాలని యువత కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. జెన్ -జీ యువత ప్రశ్నించడం ఉద్యమించడం సమాజానికి ఎంతో అవసరమని, ప్రశ్నించేటప్పుడు సంప్రదాయ భాషలో నలుగురు మెచ్చేలా మన భాష ఉండాలన్నారు. జెన్ -జీ యువత ఆకాంక్షలు, మనోభావాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జెన్-జీ యువత ఆకాంక్షలకు అనుగుణంగా నెల్లూరు రూరల్‌లో స్థానిక శాసనసభ్యుడుగా పనిచేస్తామని అన్నారు.

## విద్యతోనే సమాజ అభివృద్ధి... క్రమశిక్షణ పట్టుదలతో అసాధ్యాలు సుసాధ్యం : ఎమ్మెల్యే కాకర్ల



వింజమూరు (చైతన్యరథం): పట్టణంలో వైఆర్ జూనియర్ కాలేజ్ 50 సంవత్సరాల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకలలో మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్లసురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ... ఆనాటి కాలంలోనే విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి వింజమూరు, పరిసర ప్రాంతాల ప్రజలకు విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో వైఆర్ జూనియర్ కాలేజ్‌ను స్థాపించిన రాజా సత్యనారాయణకి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యాసంస్థ ద్వారా వేలాది మంది విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో విద్యను అభ్యసిస్తే అసాధ్యాలను సైతం సుసాధ్యం చేసుకోవచ్చని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వైఆర్ జూనియర్ కాలేజ్ మరింత అభివృద్ధి చెందేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడు మాట్లాడుతూ..** యువత, విద్యార్థులు విలువలతో కూడిన విద్యతో పాటు క్రమశిక్షణను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. తాము ఇష్టపడిన లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడే తత్వాన్ని, పట్టుదలను, నిరంతర శ్రమను అలవర్చుకుంటే జీవితంలో వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. తన జీవిత ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, ఉదయగిరి ప్రాంత ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు, ప్రోత్సాహమే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయికి, పల్లె నుంచి పద్మ విభూషణ్ స్థాయికి తీసుకెళ్లాయనివెంకయ్య నాయుడు పేర్కొన్నారు. 50 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన వైఆర్ జూనియర్ కాలేజ్‌ను అభినందిస్తూ, రానున్న రోజుల్లో ఈ విద్యాసంస్థ మరింత అభివృద్ధి చెంది మరెందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షిస్తూ వారి రెండు నెలల పెన్షన్ నుండి 5 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు.

## వెలిగొండ ప్రాజెక్టు జాతిక అంకితం చేయడం హర్షణీయం : గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దోర్నాల మండలం గంటవాని పల్లి గ్రామం వద్ద మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఆర్డీవో శివరామిరెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు మరియు దోర్నాల మండల నాయకులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు.

## నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి



ఒంగోలు (చైతన్యరథం): ఆగష్టు 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకాశం జిల్లాకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ముందుగా పరిశీలించేందుకు జోనల్ కో-ఆర్డినేటర్ గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఒంగోలు పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో చర్చించారు. ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుని సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్‌ని కలసి నియోజకవర్గాలలో చేస్తున్న ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై నాయకులతో వారు చర్చించారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యాలయ నూతన భవన నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో మరియు జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీతో కలసి జోనల్ కో-ఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు షేక్ ఆరిఫా, కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి అంకరాజు, కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, మండపల్లి శ్రీనివాసరావు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# రాప్తాడు మండలానికి మరో విద్యుత్ సబ్ స్టేషన్ : ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తీర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 5విద్యుత్ సబ్ స్టేషన్లను తీసుకురాగా... తాజాగా రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో బండమీదపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేశారు. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని... సబ్ స్టేషన్ రావడం వలన చాలావరకు అ సమస్యలు తీరుతాయని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే గ్రామాల్లో కూడా మెరుగైన విద్యుత్ సరఫరా కోసం కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు పెద్ద ఎత్తున నియోజకవర్గానికి తీసుకొస్తున్నట్లు ఆమె చెప్పారు. త్వరలోనే 3కోట్ల రూపాయలతో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాలు.. పథకాలపై ప్రజల్లో చైతన్యం

- **కూటమి ప్రభుత్వ తిరుగులేని విజయాలు.. సంక్షేమ పథకాల్ని ప్రజలు గుర్తించాలి**
- **ఇంటింటికీ తెలుగుదేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజా ప్రతినిధులు ప్రజల్ని నేరుగా కలిసి, వారి ఆలోచనలు, అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకునేలా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, మంత్రి నారాలోకేశ్‌లు ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమమే ఇంటింటికీ తెలుగుదేశమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో ప్రభుత్వ విజయాలు.. పథకాలపై ప్రజల్లో మంచి అవగాహన, చైతన్యం ఏర్పడ్డాయన్నారు. ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని 12, 17, 18, 25 వార్డుల్లో పర్యటించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలు.. సాధించిన అభివృద్ధిని ప్రత్తిపాటి స్వయంగా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ప్రచార కరపత్రాలను ప్రజలకు అందించిన ప్రత్తిపాటి.. ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. పట్టణాభివృద్ధిలో రాజీలేదని, మౌలిక వసతుల కల్పన. సమస్యల పరిష్కారంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి మరోసారి స్పష్టం చేశారు.

**ఇంటింటికీ తెలుగుదేశంతో చంద్రబాబు మరో ఘనత సాధించారు**

ఇంటింటికీ తెలుగుదేశం ద్వారా ప్రజా నాయకుడు చంద్రబాబు మరో ఘనత సాధించారని, ప్రజలతో తనకున్న సత్సంబంధాలు, తనపై వారికున్న నమ్మకాన్ని మరింత మెరుగుపరుచుకొని గొప్ప విజయం సాధించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా పాలనా వ్యవస్థల్ని సామాన్యులకు దగ్గర చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ విభిన్నంగానే వ్యవహరిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

# నిబంధనల మేరకు ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి

- **నిర్మాణ రంగానికి, కార్మికులకు ప్రయోజనం కలిగేలా ఉచిత ఇసుక విధానం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



కోవూరు (చైతన్యరథం): నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు, రోజువారీ కూలీలకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాళెంలో మీడియాతో మాట్లాడుతూ... ఇసుక సమస్యను భవన నిర్మాణ కార్మికులు, రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారు రోజువారీ కూలీలు ఇప్పటికే తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఈ సమస్యపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి, నిబంధనలకు లోబడి ఉచితంగా ఇసుక తీసుకెళ్లే అవకాశం కల్పించారని చెప్పారు. ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

**నిబంధనలు పాటిస్తే అందరికీ ప్రయోజనం**

నియోజకవర్గంలో ఉచిత ఇసుక విధానం సజావుగా అమలయ్యేలా ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను పాటించాలని ఎమ్మెల్యే కోరారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు. అవసరమైతే సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం వల్ల కార్మికులకు, నిర్మాణ రంగానికి మేలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**27 నుంచి బుచ్చిరెడ్డిపాళెంలో 'వీపీఆర్ నేత్ర'**

పేదల కంటి చూపును రక్షించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'వీపీఆర్ నేత్ర' సేవలు ఈ నెల 27వ తేదీ నుంచి బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌లో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకుని ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య




చీరాల (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ బి. వినోద్‌కుమార్ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలతో పాటు అత్యవసర విభాగం, చిన్నపిల్లల వార్డులను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, కలెక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కలెక్టర్ వినోద్ కుమార్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



నందికొట్కూరు (చైతన్యరథం): నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలోని పాలమర్రి గ్రామంలో "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం ఇంటింటి ప్రచారంలో పాల్గొని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, నాయకులు రాజన్న, యూనిట్ ఇన్‌చార్జ్ దామోదర్‌రెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, శ్రీను, పాండు, రమేష్, మండల పరిధిలోని కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ మండలం వెంకటగిరిపాళ్యం గ్రామానికి చెందిన దివ్యాంగులు వడ్డే శ్రీరాములు, చాకలి ముత్యాలప్ప తమ కష్టాలను తెలియజేస్తూ ట్రైసైకిళ్లు కావాలని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మని కోరారు. వారి అభ్యర్థనపై మంత్రి సవితమ్మ వెంటనే స్పందించి, వారు కోరిన గంట వ్యవధిలోనే ఉచితంగా ట్రైసైకిళ్లను అందజేశారు. ట్రైసైకిళ్లు అందుకున్న సందర్భంగా వారి ముఖాల్లో కనిపించిన ఆనందం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని మంత్రి సవితమ్మ తెలిపారు. పేదలు, దివ్యాంగుల సంక్షేమం, వారి ఆత్మగౌరవం, సాధికారత కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దివ్యాంగులు స్వావలంబనతో జీవించేలా వారికి అవసరమైన సహాయాన్ని అందించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.

# ప్రజల ముంగిటకే కూటమి ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి

- **హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు**
- **నంద్యాల టౌన్ 1వ వార్డులలో వైభవంగా 'ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని 1 వ వార్డ్ లలో అరుంధతి నగర్ పరిసర ప్రాంతాలలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, ఉపాధి, మరియు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. నంద్యాలలో చంద్రన్న సంక్షేమ పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరాల మధ్య వారధి
# మన మాతృ భాష తెలుగు

**పిల్లలకు సరళమైన పద్ధతిలో భాషను అందుబాటులోకి తెస్తున్నాం**

**'తానా పాఠశాల' అధ్యక్షుడు మాగులూరి భానుప్రకాష్**

**అమెరికా రాజధాని ప్రాంతంలో ఘనంగా 'రీ కనెక్టింగ్ ది జనరేషన్స్'**



**వాషింగ్టన్:** భాషలన్నింట్లోనూ ప్రాచీనమైనది, శతాబ్దాలుగా ఘన చరిత్ర కలిగినది మన మాతృ భాష తెలుగు. 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్న శ్రీకృష్ణదేవరాయలు వారి వాక్కును అజరామరం చేస్తూ ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్‌గా పేరొందిన మన మృదు మధుర తెలుగు భాషను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ తరం చిన్నారులకు చేరువ చేసేందుకు 'తానా పాఠశాల' నిరంతరం కృషి చేస్తోందని తానా పాఠశాల అధ్యక్షుడు మాగులూరి భానుప్రకాష్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా తరాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గిస్తూ.. పిల్లలను పెద్దలతో అనుసంధానించడమే లక్ష్యంగా 'రీ కనెక్టింగ్ ది జనరేషన్స్' అనే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. అమెరికా రాజధాని ప్రాంతంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్దల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధస్సు రంగాల్లో ఎంతో పురోగతి సాధిస్తున్నప్పటికీ మన పిల్లలకు మాతృభాషను నేర్పించడంలో వెనుకబడిపోతున్నామని భానుప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. తాతయ్య, నాయనమ్మ, అమ్మమ్మల ప్రేమను, వారి అనుభవాలను నేటి తరం పిల్లలు పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలంటే తెలుగు భాష ఒక్కటే శ్రేష్ఠమైన వారధి అని స్పష్టం చేశారు. తానా పాఠశాల ద్వారా వేలాది మంది తెలుగు పిల్లలకు అత్యంత సరళమైన పద్ధతిలో భాషను అందుబాటులోకి తెస్తున్నట్టు వివరించారు. 'పలుకు', 'అడుగు', 'పరుగు', 'వెలుగు' అనే వార్షిక విభాగాల ద్వారా పిల్లలు సులువుగా తెలుగు మాట్లాడటం, చదవడం, రాయడం నేర్చుకునేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఏ దేశంలో ఉన్నా మన సంస్కృతి, ఘనమైన చరిత్రను కాపాడుకోవడం అందరి ధర్మమని, రాబోయే తరాలకు మన మూలాలను అందించి భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగి మాతృభాష విశిష్టతను చాటిచెప్పడంతో పాటు హాజరైన ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.







## న్యూజెర్సీలో భారత్-అమెరికా
# జెండాల ప్రదర్శన

**గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో నమోదు**



**న్యూజెర్సీ:** ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్, న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ జనరల్, జోహో కార్పొరేషన్ భాగస్వామ్యంతో న్యూజెర్సీలోని పార్సిపనీ వెటరన్స్ మెమోరియల్ పార్కులో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం, అమెరికా 250వ వార్షికోత్సవం సందర్భంగా చారిత్రాత్మక ప్రదర్శన నిర్వహించారు. 1,383 అమెరికన్ జెండాలను జెండా స్తంభాలపై ఏర్పాటు చేసి '250' అనే భారీ సంఖ్యగా అమర్చారు. దీనిచుట్టూ భారత త్రివర్ణ పతాకాలను అలంకరించారు. పరిశీలన అనంతరం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారులు ఈ ఘనతకు సంబంధించిన అధికారిక పత్రాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఐఏ చైర్మన్ అంకుర్ వైద్య మాట్లాడుతూ... మనమందరం ఒకే లక్ష్యంతో కలిస్తే ఎంతటి గొప్ప ఫలితాన్ని సాధించవచ్చో ఈ రికార్డు నిరూపించిందన్నారు. న్యూయార్క్‌లో భారత కాన్సుల్ జనరల్ బినయ శ్రీకాంత ప్రధాన్ మాట్లాడుతూ... ఈ ఘనత భారత్-అమెరికాల మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి, ఇరు దేశాల ప్రజాస్వామ్యాలను అనుసంధానించే భారతీయ-అమెరికన్ల ప్రాముఖ్యతకు నిదర్శనమని చెప్పారు. పార్సిపనీ మేయర్ పుల్కిత్ దేశాయ్ మాట్లాడుతూ... భారత్, అమెరికా రెండూ తమ సొంత భవిష్యత్తును తామే నిర్మించుకోవాలనే ఒకే రకమైన ప్రాథమిక సూత్రాన్ని నమ్ముతాయన్నారు. న్యూజెర్సీ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ డేల్ జి.కాల్డ్‌వెల్ మాట్లాడుతూ ఈ విజయం వెనుక ఉన్న వాలంటీర్ల కృషిని అభినందించారు. ఎఫ్ఐఏ ప్రెసిడెంట్ శ్రీకాంత్ అక్కపల్లి మాట్లాడుతూ... ఇది మన సమైక్యతకు, దేశభక్తికి చిహ్నం అని చెప్పారు. జోహో కార్పొరేషన్ యూఎస్ఏ హెడ్ రాజు వేగేశ్న, యూఎస్ కాంగ్రెస్ ఉమెన్ అనలిలియా మెజియా, ఎఫ్ఐఏ మాజీ ప్రెసిడెంట్ సౌరిన్ పటేల్ తన ప్రసంగాల్లో సాంకేతిక, ప్రజా సేవ, వ్యాపార రంగాల్లో భారతీయ-అమెరికన్ల పాత్రను కొనియాడారు.

# ఉత్సాహంగా 'మహిళల జ్ఞాపకాల వేడుక'




**వర్జీనియా:** వాషింగ్టన్ డీసీ పరిధిలోని వర్జీనియాలో 'మహిళల జ్ఞాపకాల వేడుక' ఘనంగా జరిగింది. ఇది కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాదని... మన సంస్కృతి, సంప్రదాయాలు, మధుర స్మృతుల కలయిక అని, మహనీయుల ఆదర్శాలను గుర్తు చేసుకునే ఒక సుందర ప్రయాణమని 'తానా' ప్రతినిధి సాయిసుధ పాలడుగు పేర్కొన్నారు. తమ ప్రతిభ, కృషి, పట్టుదలతో కళా రంగంలో విశిష్ట స్థానం సంపాదించి తర్వాతి తరాలపై చెరగని ముద్ర వేసిన పాత తరం మహానటులు, గాయకులు, కళాకారుల సేవలను స్మరిస్తూ ఈ వేదిక ద్వారా హృదయపూర్వక నివాళులర్పించారు. వారిని మనం ఎప్పటికీ మరువలేమని, వారి కళను గౌరవించడం, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. మన సంప్రదాయ వస్త్రధారణ, సంగీతం, కుటుంబ విలువలు, కళలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ మూలాలే తెలుగువారి ఉనికికి ప్రతి రూపాలని పునరుద్ఘాటించారు. వచ్చే ఏడాది జరగబోయే 'తానా' మహాసభల్లో నాటకం, నృత్యం, గానం, నృత్య రూపకల్పన వంటి అనేక విభాగాల్లో వర్ధమాన కళాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు పెద్దపీట వేస్తామని వెల్లడించారు. 'తానా అనేది ఒక సంస్థ మాత్రమే కాదు, మన మూలాలు బలంగా ఉంటేనే భావితరాల భవిష్యత్తు శోభాయమానంగా ఉంటుందనే నమ్మకంతో పనిచేసే ఒక సజీవమైన కుటుంబం' అని సాయిసుధ స్పష్టం చేశారు. సమ్మేళనంలో తానా సాంస్కృతిక బృంద సభ్యులు సుష్మ అమృతలూరి, శ్రీవిద్య సోమ, హరిత వెలగా, నివేదిత, శైలజ, గీత, శ్రీదేవి, తనూజ, శాంతి, శ్వేత, అపర్ణ పాల్గొన్నారు.








# డీఆర్‌డీఓ మిసైల్ టెక్నాలజీ బదిలీకి ఆమోదం



ఢిల్లీ: డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అభివృద్ధి చేసిన అన్ని కన్వెన్షనల్ మిసైల్ సిస్టమ్స్‌ను.. ఇండియన్ ఇండస్ట్రీస్ ఫర్ ఇండీజినస్ ప్రొడక్షన్‌కు బదిలీ చేయడానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. భారత రక్షణ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, స్థానిక తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు రక్షణ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. అర్హత కలిగిన భారతీయ రక్షణ కంపెనీలు ఈ అధునాతన క్షిపణులను దేశీయంగా తయారు చేసే అవకాశం లభిస్తుందని రక్షణ శాఖ తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా పెద్ద రక్షణ సంస్థలకే కాకుండా.. డిఫెన్స్ సప్లై చైన్‌లో భాగస్వామ్యులయ్యే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (MSMEs), ఇతర సాంకేతిక భాగస్వాములకు భారీగా అవకాశాలు లభిస్తాయని వెల్లడించింది.

# తరుణ్ తేజ్‌పాల్ రెండు వారాల్లో లొంగిపోవాలి

## లైంగిక దాడి కేసులో తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: సహోద్యోగినిపై లైంగికదాడి కేసులో తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తరుణ్ తేజ్‌పాల్ రెండు వారాల్లో లొంగిపోవాలని దేశ అత్యున్నత న్యాయ స్థానం తేల్చి చెప్పింది. శిక్షపై అప్పీల్‌ను తర్వాత విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 22వ తేదీలోగా సరెండర్ సర్టిఫికెట్ కోర్టులో సబ్‌మిట్ చేయాలని ఆదేశించింది.

మెరిట్ ఆధారంగా తదుపరి విచారణ చేపడతామని కోర్టు పేర్కొంది. 2013 నవంబర్ నెలలో గోవాలోని ఓ విలాసవంతమైన హోటల్‌లో జరిగిన 'థింక్ ఫెస్ట్' ఈవెంట్ సందర్భంగా లిఫ్ట్‌లో జూనియర్ సహోద్యోగినిపై లైంగికదాడికి పాల్పడిన కేసులో తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టు దోషిగా తేల్చింది. ఐదేళ్ల క్రితం తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ గోవా సెషన్స్ కోర్టు వెలువరించిన తీర్పును బాంబే హైకోర్టు కొట్టివేసింది. ఆయనకు పదేళ్ల కఠిన జైలు శిక్ష, రూ.10.21 లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై తేజ్‌పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. మంగళవారం తేజ్‌పాల్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ అలోక్ అరాధే విచారణ జరిపారు. శిక్షపై అప్పీల్‌ను తర్వాత విచారిస్తా మని, రెండువారాల్లో లొంగిపోవాలని తరుణ్ తేజ్‌పాల్‌ను ఆదేశించారు.

# ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసులతో లేబుల్స్ తొలగింపు




ఢిల్లీ: భారత ఆహార నియంత్రణ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసు ల నేపథ్యంలో పలు ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు తమ ఉత్పత్తుల లేబుల్స్‌కు సంబంధించి దిద్దుబాటు చర్యలకు దిగారు. కస్టమర్స్‌ను తప్పుదారి పట్టించే లేబుల్స్, ప్యాకేజింగ్‌ను పలు కంపెనీలు సవరించుకున్నాయని ఆహార నియంత్రణ సంస్థ మంగళవారం ఎక్స్ వేదికగా పేర్కొంది. ఆమ్వే ఇండియా, జుజా ఫుడ్స్, మోండెలె జ్ ఇండియా ఫుడ్స్, సేపియన్స్ ల్యాబ్స్ వంటి సంస్థలు దిద్దుబాటు చర్యలు తీసుకున్నాయని ఆహార నియంత్రణ సంస్థ తెలిపింది. ఓ ప్రొడక్ట్‌పై ఎనర్జీ డ్రింక్ అన్న పదాన్ని ఆమ్వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్ తొలగించిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రొడక్ట్ కెఫీనేటెడ్ ఉత్పత్తి అయినప్పటికీ గతంలో ఎనర్జీ డ్రింగ్ అన్న లేబుల్ ఉందని పేర్కొంది. ఎనర్జీ పదాన్ని తొలగించినట్టు ఆమ్వే కూడా ధ్రువీకరించింది. తదుపరి ప్రొడక్షన్ సైకిల్ నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయని తెలిపింది. అంతేకాకుండా తమ కొబ్బరి నూనె ప్రొడక్ట్‌పై నుంచి '100 శాతం' అని రాసున్న లేబుల్‌ను కూడా ఆమ్వే తొలగించింది. మరో ఆహార సంస్థ జుజా ఫుడ్స్ కూడా తమ ఉత్పత్తులకు సంబంధించి ప్యూర్, నేచురల్, ట్రెడిషనల్, 100 శాతం రాగి, సులువుగా జీర్ణమయ్యే ఉత్పత్తి వంటి పదాలను లేబుల్స్ నుంచి తొలగిస్తున్నట్టు పేర్కొంది. తప్పుదోవ పట్టించే యాడ్స్, లేబుల్స్, ప్యాకేజింగ్‌పై అభ్యంతరాలు వ్యక్తం ఎఫ్ఎస్ఎస్ఏఐ శనివారం దాదాపు 150 సంస్థలకు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పలు సంస్థలు స్పందించి లేబుల్స్‌లో మార్పులు చేసేందుకు సిద్ధమయ్యాయి.

## ఢిల్లీలో 2,300 దాటిన స్వైన్‌ఫ్లూ కేసులు




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో స్వైన్ ఫ్లూ(హెచ్1ఎన్1) కేసులు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య 2,300 దాటింది. ఈ ఏడాది ఢిల్లీలో ఇప్పటివరకు దాదాపు మూడు వేల ఇన్‌ఫ్లుయెంజా కేసులు నమోదయ్యాయని.. వాటిలో 2,308 హెచ్1ఎన్1 కేసులు ఉన్నాయని ఢిల్లీ వైద్యశాఖ మంత్రి పంకజ్‌కుమార్ సింగ్ వెల్లడిం చారు. ఇన్‌ఫ్లుయెంజా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్య మంత్రి రేఖా గుప్తా అత్యవసర సమీక్షా సమావేశానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "పరిస్థితి అదుపులో ఉంది. తగినంత మంది వైద్యులు, సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవస రం లేదు. ప్రతి ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశాం. తమకు బెడ్ కేటాయించడం లేదని ఏ రోగి అయినా ఫిర్యాదు చేస్తే.. ఆ ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటాం" అని మంత్రి పంకజ్ కుమార్ సింగ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతానికి కొత్తరకం స్వైన్ ఫ్లూ వైరస్ నేమీ గుర్తించలేదని, ఆ విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఇప్పటికే ప్రకటించింది.

## జనగణన పద్ధతిపై ప్రధాని మోదీకి లేఖ



ఢిల్లీ: జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణనలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించా రు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని కోరారు.

# కొత్త తరానికి బాధ్యతలు.. సమయం ఆసన్నమైంది

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు



ఢిల్లీ: కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఇకపై గతంలో మాదిరిగా తాను ఎక్కువగా పని చేయలేనని, కొత్త తరానికి అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసు కున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించా ల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరం గా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట



ఢిల్లీ: జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. అభిషేక్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం.. అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయోధ్యలో విరాళాల చోరీకి సంబం ధించిన వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చినందుకే తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అభిషేక్ ఉపాధ్యాయ్ ఆరోపించారు.

ఈ మేరకు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై తప్పుడు ఆరోపణలతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేసేందుకు ప్రయత్ని స్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. అభిషేక్ ఉపాధ్యాయ్ అరెస్ట్‌ను నిలువరిస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# ఏడేళ్ల తర్వాత భారత్‌కు జిన్‌పింగ్



❑ సెప్టెంబరు 12,13 తేదీల్లో

బ్రిక్స్ సదస్సుకు భారీగా చైనా బృందం

చైనా: వచ్చే నెల న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే దాదాపు ఏడేళ్ల తర్వాత భారత్‌లో జిన్‌పింగ్ పర్యటించినట్లు అవుతుంది. 2020లో గల్వాన్ ఘర్షణల తర్వాత భారత్-చైనా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఇరుదేశాల మధ్య సంబంధాలు క్రమంగా మెరుగు పడుతున్న నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. భారత్ ఈ ఏడాది బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇస్తోంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో సదస్సు జరగనుంది. జిన్‌పింగ్ హాజరు ఖరారైతే.. బ్రిక్స్ అంశాల కంటే భారత్-చైనా సంబంధాల్లో వచ్చిన మార్పుపైనే అంతర్జాతీయ దృష్టి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే జిన్‌పింగ్ పర్యటనను చైనా అధికారికంగా ఇంకా ధ్రువీకరించలేదు. బ్రిక్స్ సహకారానికి తాము ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని, ఈ ఏడాది సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు భారత్‌కు మద్దతు ఇస్తామని మాత్రమే చైనా విదేశాంగ శాఖ తెలిపింది. జిన్‌పింగ్ పర్యటనపై ప్రస్తుతం తమ వద్ద సమాచారం లేదని పేర్కొంది.

# ఖమేనీ అరుదైన వీడియో విడుదల!



ఇరాన్: ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా అలీ ఖమేని తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. ఆ వీడియోలో మతపరమైన విద్యా అధ్యయన సెషన్‌కు ఖమేనీ అధ్యక్షత వహిస్తు న్నట్లు కనిపిస్తారు. ఒక విద్యార్థి సమర్పించిన థీసిస్‌ను శ్రద్ధగా వింటూ దానిపై తన పరిశీలనను, అభిప్రాయాలను తెలియజేయడం కనిపిస్తుంది. ఆ విద్యార్థి ప్రెజెంటేషన్‌ను మెచ్చిన మొజ్తబా అలీ ఖమేని 20కి గాను 19.5 మార్కులు ఇస్తారు. అంతేకాక ఆ ప్రజెంటేషన్‌ను 'పరిపూర్ణమైనది'గా ఆయన అభివర్ణించారు. తెరవెనుక రాజకీయ, సైనిక వ్యవహారాలలో ఆయన పాత్రపై ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న తరుణంలో ఈ అరుదైన వీడియో బయటికి రావడం గమనార్హం. మరోవైపు ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన మెరుపు దాడిలో ఆయన తండ్రి, మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. అదే దాడుల్లో మొజ్తబా తీవ్రంగా గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని సుప్రీం లీడర్ సమ్మోండ్‌పై జరిగిన ఈ దాడిలో ఆయన ముఖం, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయని పలు అంతర్జాతీయ మీడియా నివేదికలు పేర్కొన్నాయి.

ఆ గాయాల కారణంగా ఆయన బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉంటున్నారని తెలిపాయి. అయినప్పటికీ తీవ్రగాయాల నుంచి ఆయన క్రమంగా కోలుకుంటున్నారని, మానసికంగా ఎంతో చురుగ్గా ఉన్నారని సమాచారం. ప్రస్తుతం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ.. యుద్ధం, వాషింగ్టన్‌తో సాగుతున్న చర్చల వంటి కీలక నిర్ణయాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇరాన్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో మొజ్తబా వీడియో వెలుగులోకి రావడం ఆయా దేశాల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది.

# విద్యార్థులపై పాక్ ఆర్మీ అధికారి దౌర్జన్యం

## ఏకంగా తుపాకీతో కాల్పులు

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో విద్యార్థులపై ఓ ఆర్మీ అధికారి కాల్పులు జరపడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఫీజులు, తరగతుల షెడ్యూల్‌పై విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టగా.. వారిపై పాక్ ఆర్మీ అధికారి దౌర్జన్యానికి దిగారు. విద్యార్థులపై దాడి చేసి అనంతరం గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటన ఇస్లామాబాద్‌లోని సర్హద్ యూనివర్సిటీ రవత్ క్యాంపస్‌లో సోమవారం జరిగింది. ఫీజులు, తరగతుల షెడ్యూల్ విషయంలో విద్యార్థులు తమ హెచ్‌ఓడీకి వ్యతిరేకంగా క్యాంపస్‌లో నిరసన చేపట్టారు. వారిని శాంతింపజేసేందుకు యూనివర్సిటీ హెడ్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఐనా అక్కడికి వచ్చారు. కొంతమంది విద్యార్థులు ఆందోళన విరమించేందుకు నిరాకరించడంతో ఆమె తన భర్త అయిన ఆర్మీ అధికారికి ఫోన్ చేశారు. యూనిఫాంలో క్యాంపస్‌కు చేరుకున్న అధికారి.. తొలుత విద్యార్థులపై కర్రతో దాడికి దిగారు. దీనిని పలువురు విద్యార్థులు గట్టిగా ప్రశ్నించారు. ప్రశ్నించిన విద్యార్థులపైనా ఆ అధికారి చేయి చేసుకున్నారు. దీంతో యువకులంతా అతనిపై దాడి చేశారు. ఇక తన సర్వీస్ తుపాకీని బయటకు తీసిన అధికారి తొలుత విద్యార్థులపై గురి పెట్టాడు. అనంతరం పలు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపాడు. దీంతో అక్కడి నుంచి విద్యార్థులు కొంత దూరం పరిగెత్తారు. కాగా, కాల్పులు జరిపిన అధికారికి కల్నల్ లేదా బ్రిగేడియర్ స్థాయి ఉంటుందని తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మరోవైపు ఆర్మీ అధికారి గాల్లోకి కాల్పులు జరిపిన వీడియో వైరల్ కావడంతో పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది.

సదరు అధికారిపై క్రమ శిక్షణ చర్యలు ప్రారంభించడంతో పాటు అంతర్గత విచారణకు ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, ఇప్పటికే పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రాంతాల్లో ఆర్మీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలపై దౌర్జన్యాలకు పాక్ సైన్యమే కారణమని ఆ దేశానికి చెందిన పలువురు ఆరోపిస్తున్నారు.

# రష్యాలో దిగిన అమెరికా 'మిస్టరీ' విమానం!

రష్యా: ఉక్రెయిన్-రష్యా మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణలు కొనసాగుతోన్న వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన ఓ సైనిక విమానం మంగళవారం రష్యా విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. దీంతో ఆ విమానం రాకకు గల కారణమేంటనే దానిపై నెట్టింట చర్చ మొదలైంది. ఫ్లైట్ డార్ 24 డేటా ప్రకారం.. బోయింగ్ సీ-17 గ్లోబ్ మాస్టర్ 3 విమానం లాత్వియా దేశ రాజధాని రిగా నుంచి ఉదయం 8.50 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) బయలుదేరింది. ఉదయం 10 గంటల తర్వాత ఈ విమానం మాస్కోలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. ఆగస్టు 23న ఈ విమానం వాషింగ్టన్ లోని యూఎస్ ఆండ్రూస్ ఎయిర్ ఫోర్స్ బేస్ నుంచి రిగాకు చేరుకున్నట్లు తెలిసింది. ఇది సైనిక రవాణా విమానం. సాధారణంగా దీన్ని అమెరికా వాయుసేన సుదీర్ఘ ప్రయాణాలకు ఉపయోగిస్తుంది. ఇందులో సైనిక పరికరాలు, సిబ్బంది, ఇతరత్రా కార్గోను తరలిస్తుంటారు. అయితే ప్రస్తుత యుద్ధ పరిణామాల నేపథ్యంలో ఈ విమానం మాస్కోకు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది.



# ఇరాన్‌తో వాణిజ్యం..టాప్‌లో ఉన్న దేశం



ఇరాన్: ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసే ఆర్థిక ఆంక్షలకు సిద్ధం అవుతున్నట్టు అమెరికా ప్రకటించింది. వాణిజ్య పరంగా ఇరాన్‌ను ఏకాకిని చేసి దారికి తెచ్చుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు ఇరాన్‌తో వాణిజ్యం నెరపే దేశాలు ఏవో ఈ కథనంలో తెలుసుకుందాం. ఇరాన్‌తో వాణిజ్యం జరిపే దేశాల్లో చైనా టాప్‌లో ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే అత్యధికంగా ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో 90 శాతం చైనాకు చేరుతున్నాయి. ఇరాన్ మౌలికవసతుల ప్రాజెక్టుల్లో కూడా భారీగా పెట్టుబడి పెట్టింది. 2025లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం 9.96 బిలియన్ డాలర్లుగా నిలిచింది. అయితే వాస్తవ వాణిజ్యం దీనికి మూడు రెట్లకు పైగా ఉంటుందని అమెరికా చెబుతోంది.

భారత్ కూడా గతంలో ఇరాన్ నుంచి చెప్పుకోదగ్గ స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకునేది. అయితే అమెరికా ఆంక్షలు విధించడంతో కొంతకాలంగా దిగుమ తులు తగ్గిపోయాయి. తుర్కియేకి కూడా ఇరాన్‌తో బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ముడిచమురును దిగుమతి చేసుకోవడంతో పాటు పలురకాల వస్తువులను ఇరాన్‌కు ఎగుమతి చేస్తోంది. 2024లో ఇరు దేశాల మధ్య 5.7 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. యూఏఈ కూడా ఇరాన్‌కు కీలక భాగస్వామిగా ఉంది. ఇరాన్ ఉత్పత్తి చేసిన వస్తువులు అనేకం యూఏఈ మీదుగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతుంటాయి. అయితే ఇటీవల దాడుల నేపథ్యంలో యూఏఈ ఇరాన్‌పై గుర్రుగా ఉంది. మునుపటి వాణిజ్యానికి చాలా వరకూ బ్రేకులు పడ్డాయి. తన విద్యుత్, ఇంధన అవసరాల కోసం ఇరాక్ ఇరాన్‌పైనే అధికంగా ఆధారపడుతోంది. ఐదేళ్ల పాటు సహజ వాయువు సరఫరా కోసం ఇరాక్ 2024లో ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఒకప్పుడు ఐరోపా సమాఖ్య, ఇరాన్‌కు మధ్య చెప్పుకోదగ్గ స్థాయిలో వాణిజ్య సంబంధాలు ఉండేవి. ఆంక్షలు అమల్లోకి వచ్చాక వాణిజ్యం చాలా వరకూ తగ్గిపోయింది.

### ఆంక్షల ప్రభావం ఇలా..

అమెరికా మరిన్ని ఆంక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇరాన్‌కు ముడిచమురును ఎగుమతి చేయడం మరింత కష్టంగా మారనుంది. బ్యాంకింగ్ రంగంతో పాటు షిప్పింగ్ రంగంలో కూడా తీవ్ర అడ్డంకులు ఎదురుకానున్నాయి. ఇంధన అవసరాల కోసం ఇరాన్‌పై అధికంగా ఆధారపడే దేశాలకు మరిన్ని చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది. చివరకు పలు దేశాలు ఇరాన్‌తో వాణిజ్యానికి చెక్ పెట్టే అవకాశం ఉందని కూడా నిపుణులు చెబుతున్నారు.



# మూడోరోజు ముగిసిన ఆట: శ్రీలంక 265/8




కొలంబో: భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసింది. 84వ ఓవర్లో జడేజా బౌలింగ్ చేస్తుండగా వర్షం పడింది. దీంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్కి వెళ్లిపోయారు. స్టేడియం సిబ్బంది మైదానాన్ని కవర్లతో కప్పేశారు. ఆటను కొనసాగించే వీలు లేకపోవడంతో కొంత సమయం ఉండగానే 83.4 ఓవర్ల వద్ద ఈ రోజుకు మ్యాచు ముగించారు. ఆట ముగిసే సమయానికి శ్రీలంక స్కోర్ 265/8. క్రీజులో లాహిరు (8), సోనల్(85) ఉన్నారు. ఇప్పటివరకు భారత బౌలర్లలో ప్రసిద్ధి, మానవ్ మూడేసి వికెట్లు తీశారు. సిరాజ్, జడేజా చెరో వికెట్ పడగొట్టారు. శ్రీలంక 238 పరుగులు వెనుకంజలో ఉంది. అంతకుముందు రెండో రోజు 503/9 వద్ద భారత్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.

# హాకీ ప్రపంచ కప్‌లో భారత్‌కు షాక్

**సెమీస్ రేసు నుంచి ఔట్**




ఆమ్‌స్టెల్వీన్: పురుషుల హాకీ వరల్డ్ కప్‌లో భారత్‌కు షాక్ తగిలింది. సోమవారం పూల్-ఈ చివరి మ్యాచ్‌లో అర్జెంటీనా చేతిలో భారత్ 3-5 తేడాతో ఓటమి పాలైంది. దీంతో టీమిం డియా సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. పూల్-ఈలో భారత్ చివరి స్థానంతో సరిపెట్టుకుంది. మ్యాచ్ ఆరంభమైన 39 సెకన్లకే అర్జెంటీనాకు జోక్విన్ టొస్కానీ గోల్ అందించాడు. కొద్దిసేపటికే నికోలస్ డి లా టొర్రే మరో గోల్ చేసి అర్జెంటీనా ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. అయితే భారత్ వెంటనే పుంజుకుంది.

సుఖ్‌జీత్ సింగ్ గోల్ చేయడంతో ఆధిక్యం 2-1కి తగ్గింది. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. మూడో క్వార్టర్‌లో అర్జెంటీనా మరోసారి భారత్‌పై ఒత్తిడి పెంచింది. టొమాస్ డొమెనే వరుసగా రెండు గోల్స్ చేసి అర్జెంటీనా ఆధిక్యాన్ని 4-1కి చేర్చాడు. నాలుగో క్వార్టర్‌లో లూకాస్ టొస్కానీ మరో గోల్ చేయడంతో అర్జెంటీనా 5-1తో నిలిచింది. మ్యాచ్ చివరి రెండు నిమిషాల్లో భారత్ అద్భుతంగా పోరాడింది. సుఖ్‌జీత్ సింగ్ మరో గోల్ చేయగా, హార్దిక్ సింగ్ కూడా గోల్ సాధించాడు. దీంతో స్కోరు 5-3కి చేరింది. అయితే అప్పటికే సమయం పూర్తవడంతో భారత్ ఓటమి తప్పలేదు. చివరి క్షణాల్లో చేసిన ఈ రెండు గోల్స్ కేవలం ఓదార్పుగానే మిగిలాయి.

**సెమీస్ ఆశలు గల్లంతు..**

పూల్-ఈలో అర్జెంటీనాతో ఓటమితో భారత్ సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. టోర్నీలో కొత్త ఫార్మాట్ ప్రకారం పూల్-జులో అగ్రస్థానంలో నిలిచే రెండు జట్లు మాత్రమే సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఇక భారత్ ఏడో స్థానం కోసం జరిగే మ్యాచ్‌లో సహ ఆతిథ్య దేశం బెల్జియంతో తలపడనుంది. శుక్రవారం ఈ మ్యాచ్ జరగనుంది. సెమీఫైనల్ లక్ష్యంతో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు అర్జెంటీనా ఇచ్చిన షాక్‌తో ప్రపంచకప్ పతక ఆశలు దూరమయ్యాయి.

# సీఎస్కే కొత్త హెడ్ కోచ్‌గా కార్తీక్ సరైనోడు

చెన్నై: ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ఈ జట్టు ప్రధాన కోచ్ పదవికి సంబంధించి క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. దాదాపు 18 ఏళ్ల పాటు సీఎస్‌కే హెడ్ కోచ్‌గా సేవలు అందించి, జట్టును ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. దీంతో ఆయన వారసుడిగా ఎవరు బాధ్యతలు చేపడతారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సీఎస్కే హెడ్ కోచ్‌గా ఇయాన్ మోర్గాన్, మైఖేల్ హస్సీ తదితరుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ తరుణంలో ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం, సీఎస్కే మాజీ ఓపెనర్ మాథ్యూ హేడెన్ ఒక ఆసక్తికర పేరును తెరపైకి తెచ్చాడు. ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు మెంటర్‌గా వ్యవహరి స్తున్న టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ పేరును హేడెన్ ప్రస్తావించాడు. అతడైతేనే చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్ పదవికి సరిగ్గా సరిపోతాడని హేడెన్ అభిప్రాయపడ్డాడు. దినేశ్ కార్తీక్‌కు చెన్నైతో ఉన్న స్థానిక అనుబంధమే ఇందుకు ప్రధాన కారణమని హేడెన్ పేర్కొన్నాడు. చెన్నైలో జన్మించిన దినేశ్ కార్తీక్.. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున ఆడాడు. దీంతో అతడికి ఇక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని ఈ ఆసీస్ మాజీ స్టార్ తెలిపాడు. చాలా ఫ్రాంచైజీలు ఇతర దేశాలకు చెందిన కోచ్‌ల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, చెన్నై లాంటి పెద్ద జట్టుకు 'స్థానిక టచ్' ఉన్న వ్యక్తే కోచ్ ఉండటం ఎంతో ముఖ్యమని హేడెన్ అభిప్రాయపడ్డాడు. మరి రాబోయే ఐపీఎల్ సీజన్ల కోసం సీఎస్కే యాజమాన్యం మాథ్యూ హేడెన్ సూచనను పరిగణలోకి తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి.



# అఫ్గానిస్థాన్ కెప్టెన్‌గా ఇబ్రహీం జద్రాన్




ఆఫ్గానిస్థాన్: భారత్‌తో జరగనున్న మూడు టీ20ల సిరీస్‌కు అఫ్గానిస్థాన్ జట్టును ప్రకటించింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్‌కు టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. పూర్తి స్థాయి టీ20 కెప్టెన్‌గా ఇబ్రహీంకు ఇదే తొలి సిరీస్ కావడం విశేషం. సెప్టెం బర్ 13 నుంచి 17 వరకు మూడు మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. మూడు మ్యాచ్‌లకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియమే వేదిక కానుంది. ఈ సిరీస్‌ను అఫ్గానిస్థాన్ హోమ్ సిరీస్‌గా పరిగణి స్తున్నారు.

**నవీన్ ఉల్ హక్ రీఎంట్రీ..**

గాయం కారణంగా కొంతకాలంగా జట్టుకు దూరమైన పేసర్ నవీన్ ఉల్ హక్ తిరిగి జాతీయ జట్టులోకి వచ్చాడు. నవీన్ రాకతో అఫ్గానిస్థాన్ పేస్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం కానుంది. ఫజల్ హక్ ఫరూఖీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ కూడా పేస్ దళంలో ఉన్నారు. సీనియర్ ఆల్‌రౌండర్ గుల్బదిన్ నైబ్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. స్పిన్ విభాగానికి స్టార్ ఆల్‌రౌండర్ రషీద్ ఖాన్ నాయకత్వం వహించనున్నాడు. నూర్ అహ్మద్, నంగ్యాల్ ఖరోటీ, ముజీబ్ ఉర్ రెహ్మాన్‌తో కలిసి అఫ్గాన్ స్పిన్ దళం భారత్ బ్యాటర్లకు సవాల్ విసరనుంది. సీనియర్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ కూడా జట్టులో ఉండటం అదనపు బలం.

**అఫ్గానిస్థాన్ జట్టు ఇదే:**

ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), నూర్ రెహ్మాన్ (వికెట్ కీపర్), సదిఖుల్లా అటల్, దర్వీష్ రసూలీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, గుల్బదిన్ నైబ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నంగ్యాల్ ఖరోటీ, నూర్ అహ్మద్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫరూఖీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, నవీన్ ఉల్ హక్.

**రిజర్వులు:** ఇజాజ్ అహ్మద్‌జాయ్, షాహిదుల్లా కమాల్, ఫరీద్ అహ్మద్ మాలిక్.

# ప్రభాత్ జయసూర్యపై ఐసీసీ చర్యలు



కొలంబో: శ్రీలంక బౌలర్ ప్రభాత్ జయసూర్యపై ఐసీసీ చర్యలు తీసుకుంది. లెవల్ 1 కోడ్ ఉల్లంఘనకు పాల్పడినందుకు మందలించడం సహా ఒక డీమెరిట్ పాయింట్‌ను విధించింది. భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ప్రభాత్ జయసూర్య తీవ్ర అసహనానికి గురయ్యాడు. మ్యాచ్ రెండో రోజు చివరి బంతికి ఔటైన అనంతరం అతడి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అంపైర్ల వైపు బిగ్గరగా చూస్తూ.. బ్యాట్‌తో బౌండరీ లైన్లను బాదాడు. డగౌట్‌లోనూ కోపంగా కనిపించాడు. దీనిపై ఐసీసీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. మ్యాచ్ రెండో రోజు వెలుతురు సరిగ్గా లేదంటూ జయసూర్య అంపైర్లతో గొడవకు దిగాడు. ఆ తర్వాత మ్యాచ్ చివరి బంతికి ఔటైన అనంతరం పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో పదే పదే వెనక్కి తిరిగి అంపైర్ల వైపు కోపంగా చూస్తూ వెళ్లాడు. డ్రెస్సింగ్ రూమ్‌కు చేరుకున్న తర్వాత తన గ్లౌజులను విసిరేశాడు. పెవిలియన్‌కు తిరిగి వెళ్తున్న సమయంలో బౌండరీ వద్ద ఉన్న వెడ్జ్‌లను తన బ్యాట్‌తో కొట్టాడు. అంతర్జాతీ య మ్యాచ్‌లో క్రికెట్ పరికరాలు, దుస్తులు, గ్రౌండ్ పరికరాలు లేదా ఇతర సామగ్రిని దుర్వినియోగం చేయడాన్ని నిబంధనల ప్రకారం తప్పిదంగా పరిగణిస్తారు. ఈ కారణంగా కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.2 కింద జయసూర్యపై ఐసీసీ చర్యలు తీసుకుంది.

**తొలి తప్పిదం కావడంతో..**

జయసూర్య చేసిన తప్పును అంగీకరించాడు. ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ప్రతిపాదించిన శిక్షను కూడా అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే వ్యవహారం ముగిసింది. గత 24 నెలల్లో జయసూర్య చేసిన తొలి తప్పిదం కావడంతో అధికారిక మందలింపుతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఇదిలా ఉంటే, భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక బౌలర్ అసిత ఫెర్నాండో మధ్య కూడా వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. ఇద్దరిపై ఐసీసీ 25 శాతం మ్యాచ్ ఫీజులో కోతతో పాటు తలో డీమెరిట్ పాయింట్ విధించింది.

# వీరేంద్ర సెహ్వాగ్‌ను గుర్తు చేస్తున్న తనయుడు ఆర్యవీర్



ఢిల్లీ: భారత క్రికెట్ దిగ్గజం, మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన మార్క్‌ను చూపించాడు. విభిన్నమైన షాట్లతో క్రికెట్ ప్రియులను ఆకట్టుకున్నాడు. సెహ్వాగ్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినప్పటికీ ఆయన ఆటతీరుకు సంబంధించిన జ్ఞాపకాలు అభిమానుల మనసుల్లో నిలిచిపోతూనే ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆలోటును ఆయన తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ భర్తీ చేసేలా ఉన్నాడు. ప్రస్తుతం ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (DPL) లో ఆర్యవీర్ ఆడుతున్న బ్యాటింగ్ శైలినే అందుకు నిదర్శనం. వెస్ట్ ఢిల్లీ లయన్స్ జట్టు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆర్యవీర్.. మైదానంలో తన తండ్రిని తలపించేలా బ్యాటింగ్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరు స్తున్నాడు. ఇటీవల జరిగిన ఓ మ్యాచ్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ తండ్రి వీరేంద్ర సెహ్వాగ్ శైలిలోనే అచ్చం అలాగే కవర్ డ్రైవ్, స్వేర్ డ్రైవ్ వంటి ఐకానిక్ షాట్లను అద్భుతంగా ప్రదర్శించాడు. ఈ యువ బ్యాటర్ ఆడిన కొన్ని షాట్లకు సంబంధించిన వీడియోను డీపీఎల్ నిర్వాహకులు తమ అధికారిక సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. తండ్రీకొడుకుల బ్యాటింగ్ టెక్నిక్స్‌లో ఉన్న అద్భుతమైన పోలికలను ఈ వీడియోలో స్పష్టంగా హైలైట్ చేశారు. ఇది ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

చైతన్య రథం
# సినిమా
బుధవారం 26 ఆగస్టు 2026 X

## 'స్పిరిట్' క్లైమాక్స్‌లో
# భారీ ట్విస్ట్



టాలీవుడ్‌లో మోస్ట్ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌లలో స్పిరిట్ టాప్ ప్లేస్‌లో ఉంటుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. టైటిల్ ఎనౌన్స్‌మెంట్ నుంచే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో హీరోయిన్ ఎంపిక చుట్టూ జరిగిన పరిణామాలు కూడా బాగా చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దాదాపు 60 శాతానికి పైగా పూర్తయినట్లు సమాచారం. అయితే, ఈ మధ్యకాలంలో సినిమాపై కొన్ని రకాల నెగెటివ్ ప్రచారాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా వెంటనే దిద్దుబాటు చర్యలను మొదలుపెట్టాడు మొదట్లో ఈ సినిమా ఇంటర్నేషనల్ లెవల్‌లో మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతుందని, ఇందులో కొరియన్ గ్యాంగ్‌స్టర్ డాన్ లీ నటిస్తున్నారంటూ పెద్దఎత్తున వార్తలు వచ్చాయి. కానీ, ఇది పూర్తిగా హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ అనే ప్రచారం జరగడంతో కొంతమంది అభిమానుల్లో నిరుత్సాహం కనిపించిం ది. సాధారణంగా సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో వేస్టేజ్ చాలా తక్కువగా ఉంటుంది, కథను చాలా గ్రిప్పింగ్‌గా నడిపిస్తారనే పేరుంది. అయితే సినిమాను బలాబలాల పరంగా వేగంగా పూర్తి చేస్తున్నారనే ఫీలింగ్ అభిమానుల్లో రాకుండా ఉండేలా దర్శకుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

ప్రభాస్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హైలైట్‌గా ప్రీ–క్లైమాక్స్, క్లైమాక్స్

తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా ప్రీ–క్లైమాక్స్, క్లైమాక్స్ ఎపిసోడ్స్ ప్రభాస్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హైలైట్‌గా నిలవనున్నాయి. అంతేకాకుండా ఈ సన్నివేశాల్లో వచ్చే భారీ ట్విస్ట్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా మారుతుందని, ఇది ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని వార్తలు వస్తున్నాయి. రీసెంట్‌గా స్పిరిట్ సినిమా గురించి నిర్మాత ప్రణయ్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రేక్షకులలో బిన్నాభిప్రాయాలు తేవడంతో, ఇదంతా తగ్గిన హైప్‌ను మళ్లీ పెంచడానికి చేస్తున్న ప్రయత్నమేనని కొందరు భావిస్తున్నారు. త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ వైల్డ్ మాస్ అవతార్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తనదైన మార్క్ టేకింగ్, మేకింగ్ శైలితో సందీప్ రెడ్డి వంగా ఈ లోకల్ కాప్ స్టోరీని ఏ స్థాయిలో నిలబెడతారనే దానిపైనే సినిమా భారీ విజయం ఆధారపడి ఉంది. మొత్తానికి, 'స్పిరిట్' సినిమా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరో సరికొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# మహేష్‌తో అనిల్ రావిపూడి రిపీట్!

స్టార్స్ మాస్ ఇమేజ్‌ని, ఫ్యామిలీ ఆడియన్స్‌లో ఉన్న క్రేజ్‌ని సరిగ్గా వాడుకోవడంలో దర్శకుడు అనిల్ రావిపూడి తన ప్రత్యేక తను చాటుకున్న విషయం తెలిసిందే. ఎంత పెద్ద హీరో అయినా సరే అనిల్ చేతిలో పడ్డాడు అంటే.. అతని వైబ్‌లోకి రావాల్సిందే. ఇప్పటివరకు పరాజయమే లేని డైరెక్టర్‌గా ఒక మంచి గుర్తింపు తెచ్చుకున్న అనిల్ ప్రస్తుతం జనవరి 12 విడుదల సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా తరువాత అనిల్.. మరోసారి మహేష్‌బాబుతో సినిమా చేయడానికి సిద్ధమయ్యాడని టాక్ నడుస్తోంది. 2020 సంక్రాంతికి వచ్చిన వీరి కాంబినేషన్ చిత్రం సరిలేరు నీకెవ్వరు రికార్డు వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ హిట్ కాంబో మళ్లీ పునరావృతం కాబోతోందని టాలీవుడ్ వర్గాల్లో ఊహాగానాలు జోరందుకున్నాయి. దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళితో మహేష్‌బాబు చేస్తున్న భారీ పౌరాణిక అడ్వెంచర్ చిత్రం వారణాసి పూర్తి కాగానే ఆయన అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఒక ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్ చేయడానికి చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అనిల్ రావిపూ డి ఇప్పటికే ఒక పవర్‌ఫుల్ ఫ్యామిలీ లైన్‌ను మహేష్‌కు వినిపించారని, దానికి మహేష్ కూడా సానుకూలంగా స్పందిం చాడని తెలుస్తోంది. అంతేకాకుండా వారణాసి రిలీజ్‌కు ముందే మహేష్ డేట్స్ ఇవ్వడానికి కూడా సిద్ధం అయ్యాడంటే.. అనిల్ ఏ రేంజ్‌లో కథ చెప్పి ఉంటాడో అర్ధం చేసుకోవచ్చు. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సంక్రాంతి 2028 కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. ఇక ఈ విషయం తెలియడంతో సరిలేరు నీకెవ్వరు లాంటి మాస్ ప్లస్ ఫ్యామిలీ మ్యాజిక్‌ను మళ్లీ చూడవచ్చని మహేష్ అభిమానులు పండుగ చేసుకుంటుం డగా, మరికొందరు మహేష్ నుంచి సరి కొత్త జోనర్లను ఆశిస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధిం చిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. వారణాసి షూటింగ్ పురోగతిని బట్టి ఈ సినిమా షెడ్యూల్స్ ఖరారు కానున్నా యని సమాచారం. మరి అనిల్.. మహేష్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడో చూడాలి.

# చార్మింగ్ స్టార్ సరసన చార్మింగ్ బ్యూటీ!



ఈ యేడాది సంక్రాంతి సీజన్‌లో 'నారీ నారీ నడుమ మురారి' తో చక్కని విజయాన్ని అందుకున్నాడు చార్మింగ్ స్టార్ శర్వానంద్. ఆ తర్వాత వచ్చిన 'బైకర్' ఆశించిన స్థాయిలో ఆడక పోయినా... నటుడిగా అతన్ని మరోసారి ఎలివేట్ చేసింది. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 'భోగి' చిత్రంలో నటిస్తున్నాడు శర్వానంద్. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా అతిత్వరలోనే విడుదల కానుంది. ఇదిలా ఉంటే... ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్ నటిస్తున్న 'జార్జ్ క్రిష్' చిత్రం షూటింగ్ పూజా కార్యక్రమాలతో ఇటీవల మొదలైంది. ఈ సినిమాను ఏటీవీ సమర్పణలో, అనిల్ సుంకర, ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజయ్ సుంకర సహ–నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. పూర్తి స్థాయి కుటుంబ కథా చిత్రంగా ఇది తెరకెక్కబోతోంది. 'జార్జ్ క్రిష్' చిత్రంలో హీరోయిన్‌గా మానస వారణాసిని ఎంపిక చేసున్నట్టు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న మానస ప్రస్తుతం తమిళ చిత్రాలతో బిజీగా ఉంది. తమిళ దర్శకుడు ఎం శశికుమార్ తెరకెక్కిస్తున్న సినిమాలో మానస నటిస్తోంది. అలానే మరో తమిళ చిత్రానికీ కమిట్ అయ్యింది. 'జార్జ్ క్రిష్'లో ఆమె సంప్రదాయ కుటుంబానికి చెందిన మోడ్రన్ అమ్మాయిగా కనిపించబోతోంది. సెప్టెంబర్ మాసం నుంచి మానస 'జార్జ్ క్రిష్' షూటింగ్‌లో పాల్గనబోతోంది. ఈ చిత్రానికి కె.వి.గుహన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తుండగా, అమర్‌రెడ్డి కుడుముల ఎడిటింగ్. నందు సవిరిగాన, గోపీ మోహన్ రచయితలుగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.

# ఎన్టీఆర్ న్యూ అవతార్



మోచేతికి జరిగిన సర్జరీ కారణంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ రెస్ట్ మోడ్‌లో ఉన్నప్పటికీ, ఆయన మాత్రం క్షణం కూడా ఖాళీగా ఉండకుండా కొత్త కథలపై కసరత్తు చేస్తున్నారు. సర్జరీ అయ్యే ముందు వరకు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతు న్న గ్రాండ్ యాక్షన్ ఎంటర్ టైనర్ అయిన డ్రాగన్ సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఆ సినిమా నుంచి వచ్చిన పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకు ల అంచనాలను ఆకాశానికి తాకేలా చేశాయి. అయితే ఇప్పుడు అంతకంటే ఆసక్తికరమైన క్రేజీ విషయం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మైథలాజికల్ కాన్సెప్ట్‌తో రాబోతున్న సినిమా గురిం చే. ఇప్పటివరకు తారక్ చేసిన సినిమాలన్నీ మాస్, యాక్షన్ ఓరియెంటెడ్‌గానే సాగాయి. అయితే సరిగ్గా ఇరైయేళ్ల కిందట వచ్చిన యమ దొంగ చిత్రంలో యంగ్ యముడిగా అదర గొట్టిన ఆయన..ఇప్పుడు త్రివిక్రమ్ గాడ్ ఆఫ్ వార్ సినిమాలో ఏకంగా కుమారస్వామి పాత్రలో కనిపించబోతున్నారనే టాక్ ఇప్పు డు సినీ వర్గాలలో సంచలనంగా మారింది. ఈ పాత్ర కోసం కుమార స్వామి దివ్యమైన ఆహార్యం ఉట్టిపడేలా త్రివిక్రమ్ టీమ్ ప్రత్యేకమైన లుక్స్, స్పెషల్ ఎఫెక్ట్స్‌ను సిద్ధం చేయిస్తోంది. అంతేకా కుండా కథ విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా మరింత మెరుగైన మార్పులు కూడా చేస్తున్నారు. మరోవైపు త్రివిక్రమ్ ప్రస్తుతం వెంకీ, శ్రీనిధి శెట్టి లీడ్ రోల్స్‌లో ఆదర్శ కుటుంబం అనే ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. గతంలో వచ్చిన గుంటూరు కారం సినిమాపై వచ్చిన విమర్శలన్నింటికీ ఈ చిత్రంతో త్రివిక్రమ్ గట్టి సమాధానం ఇవ్వబోతున్నారని సమాచారం. ఈ ఆదర్శకుటుంబం సినిమా పూర్తి కాగానే త్రివిక్రమ్ పూర్తిగా ఎన్టీఆర్ ప్రాజెక్ట్‌పైనే దృష్టి పెట్టనున్నారు. ఈ లోపు ఎన్టీఆర్ కూడా పూర్తిగా కోలుకుని డ్రాగన్ షూటింగ్‌ను పూర్తి చేసే అవకాశాలున్నాయి. మైథలాజికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ భారీ చిత్రానికి సంబంధించి ఇప్పటికే గాడ్ ఆఫ్ వార్, దేవసేనాపతి అనే రెండు పవర్ ఫుల్ టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయి. సెట్స్‌పైకి వెళ్లే సమయానికి వీటిలో ఒకదానిని ఖరారు చేసే ఛాన్స్ ఉంది. ఈ సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ సంగీతం అందించనున్నారు. ఇక ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ను హారిక అండ్ హాసిని క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నాయి. ఈ క్రేజీ కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!

# ఏపీలో టాక్సిక్ స్పెషల్ ప్రీమియర్ షో




తెలంగాణ ప్రభుత్వం 'టాక్సిక్' టిక్కెట్ రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసిన కొద్ది సేపటికే ఏపీ ప్రభుత్వం సైతం జీవోను రిలీజ్ చేసింది. ఇక్కడ మాదిరే ఏపీలోనూ 'టాక్సిక్' సినిమా టిక్కెట్ రేట్లను పదిరోజులకు పెంచుకునే సౌలభ్యాన్ని కల్పించారు. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50, మల్టిప్లెక్స్ థియేటర్లలో రూ.100 పెంచుకోవ చ్చు అని జీవోలో తెలిపారు. అలానే బుధవారం ఉదయం ఆరు గంటలకు స్పెషల్ ప్రీమియర్ షోస్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ షో టిక్కెట్ రేట్‌ను రూ.600కు ఖరారు చేసింది. ఈ పెరిగిన రేట్లన్నీ జి.ఎస్.టి. కలుపుకునే ఉంటాయి. యశ్ నటించిన 'కేజీఎఫ్' ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆ తర్వాత వస్తున్న 'టాక్సిక్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. దాంతో ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాలలో అత్యధిక థియేటర్లలో ప్రదర్శించబోతున్నారు. ఓ రకంగా శుక్రవారం విడుదలై ఓ ప్రభంజనంలా సాగుతున్న రవితేజ 'ఇరుముడి' చిత్రానికి ఇది పెద్ద ఎదురు దెబ్బ. ఒకవేళ 'టాక్సిక్' సినిమా అన్ని వర్గాలను అలరించేలా ఉంటే... 'ఇరుముడి' కోలుకోవడం కష్టం. లేదంటే మాత్రం మొదటి ఆట పూర్తయిన తర్వాత తిరిగి ఎగ్జిబిటర్స్ 'ఇరుముడి' చిత్రాన్నే ప్రదర్శించే ఆస్కారం ఉంటుంది. ఇప్పటికే 'ఇరుముడి' వంద కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను దాటేసింది. ఒకవేళ 'టాక్సిక్' ఫలితం అటూ ఇటూ అయితే... 'ఇరుముడి' తేలికగా రెండు వందల కోట్ల నుంచి మూడు వందల కోట్లను వసూలు చేసే ఆస్కారం ఉంటుంది. పైగా 'ఇరుముడి' ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేసి తీసిన సినిమా కాబట్టి దానికి థియేటర్లు దొరికితే మాత్రం ఖచ్చితంగా మరింత ప్రభావంతమైన వసూళ్ళను ఆ సినిమా రాబట్టే ఆస్కారం ఉంది.